శ్రీరస్తు

శ్రీ వేదాంతపంచదశి

శ్రీ విద్యారణ్యస్వామివర్యప్రణీతము

శ్రీ రామకృష్ణవిరచితవ్యాఖ్యాన
ప్రతిపదఆంధ్రటీకాతాత్పర్యవిశేషార్థ సహితము

చెన్నపురి:
వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్‌సన్స్ వారిచే
ప్రకటితము.
1934
All Rights Reserved.

PRINTED BY
V. VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU & SONS,
AT THE 'VAVILLA' PRESS,
Madras.—1934.

భూమిక.

"వేదాంతపంచదశి" యను పేరుతో సుప్రసిద్ధిని వహించియున్న ఈ గ్రంథరత్నమును మహర్షి కల్పుఁడగు "విద్యారణ్యస్వామి" రచించెను. ఉపనిషత్తులందును, బ్రహ్మసూత్ర, తద్భాష్యాది గ్రంథములందును ప్రౌఢముగాఁ జర్చించి నిర్ణయింపఁబడిన వేదాంతశాస్త్రసిద్ధాంతము లన్నియు నిందు అతి సులభశైలిలో సుకుమారమతులకుకూడ తెలియునటుల విశదీకరింపఁబడియున్నవి. ఈ గ్రంథమునందు తత్త్వవివేకము, పంచభూతవివేకము, పంచకోశవివేకము మున్నగు ౧౫ ప్రకరణములలో ఆయావిషయములను ప్రధానముగా గ్రహించి చర్చించి నిర్ణయించియుండుటచేత "వేదాంతపంచదశి" యను నామ మీగ్రంథమునకు సార్థకనామమయి యొప్పుచున్నది. ఏతద్గ్రంథకర్తయగు విద్యారణ్యస్వామి ౧౪-వ శతాబ్దప్రారంభమునం దవతరించి దాదాపు ఆశతాబ్దము చివరవఱకు జీవించి శ్రీశృంగేరి జగద్గురుపీఠము నధిష్ఠించి బ్రహ్మభూయమునందిన మహనీయపురుషుఁడు. ఇతఁడు పూర్వాశ్రమమునందు మాధవాచార్యుఁడను పేరుతో విఖ్యాతిని గాంచెను. మఱియు సకలశాస్త్ర పారంగతుఁడగుటచేత "సర్వజ్ఞస్సహి మాధవః" యని సర్వజ్ఞబిరుదవిరాజితుఁడయి వేదభాష్యాద్యనేక గ్రంథరాజములను రచించి వన్నెకెక్కెను. దక్షిణహిందూస్థానమునందు పదునాల్గవశతాబ్దియందు ఏర్పడిన "విజయనగరసామ్రాజ్య" మీమహనీయుని మంత్రాలోచనబలమువలననే జగద్విఖ్యాతిని వడించెను. ఈ 'వేదాంతపంచదశి' యను గ్రంథమునకు విద్యారణ్యశిష్యుఁడగు రామకృష్ణపండితునిచేత విరచితమయిన సంస్కృతవ్యాఖ్యానమును చేర్చి ఆంధ్రటీకాతాత్పర్య వివరణసహితముగ మే మిప్పుడు దీనిని ముద్రించియున్నారము. ఈ గ్రంథము విద్యారణ్యవిరచితమని సర్వసాధారణముగ అందఱు తలంచుచున్నను వ్యాఖ్యాతయగు రామకృష్ణుఁడును, మఱికొందఱును భారతీతీర్థుఁడును, విద్యారణ్యుఁడును కలసి యీ గ్రంథమును రచించిరని తలంచుచున్నారు. పరమేశ్వరుని యనుగ్రహము సరిగా నున్నయెడల శ్రీవిద్యారణ్యకృతములగు అనుభూతిప్రకాశము, వివరణప్రమేయసంగ్రహము మున్నగు వేదాంత గ్రంథములను ఆంధ్రటీకాతాత్పర్యవివరణములతో త్వరలో ముద్రించి పాఠకుల కందఁజేయఁగలము.

తండయార్పేట
చెన్నపట్టణము.
1—4—1934

ఇట్లు,
వావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్.

విషయసూచిక.

ప్రకరణము.			పుటసంఖ్య.
౧. తత్త్వవివేకప్రకరణము	...	...	1
౨. మహాభూతవివేకప్రకరణము	...	...	99
౩. పంచకోశవివేకప్రకరణము	...	...	205
౪. ద్వైతవివేకప్రకరణము	...	...	235
౫. మహావాక్యవివేకప్రకరణము	...	...	274
౬. చిత్రదీపప్రకరణము	...	...	282
౭. తృప్తిదీపప్రకరణము	...	...	461
౮. కూటస్థదీపప్రకరణము	...	...	645
౯. ధ్యానదీపప్రకరణము	...	...	689
౧౦. నాటకదీపప్రకరణము	...	...	771
౧౧. యోగానందప్రకరణము	...	...	789
౧౨. ఆత్మానందప్రకరణము	...	...	879
౧౩. అద్వైతానందప్రకరణము	...	...	931
౧౪. విద్యానందప్రకరణము	...	...	992
౧౫. విషయానందప్రకరణము	...	...	1020

ఉపోద్ఘాతము.

యః సాక్షాత్ భువనేశ్వరీం భగవతీ మారాధ్య భక్త్యా పున
స్తస్యా స్తత్కృపయా పరైరసులభం లబ్ధ్వా మహాన్తం నిధిం,
సౌవర్ణీం విరచయ్య వృష్టిమపి యః ప్రాదాత్ ప్రజాభ్యో ముదం
సోఽయం శ్రీశశిఖండమౌళికృపయా జీయాచ్చిరం మాధవః.

శ్రీవిద్యారణ్యమునీంద్రప్రణీతంబగు నీవేదాంతపంచదశి యను గ్రంథరాజము శ్రీమచ్ఛంకరాచార్యకృతమగు నుపదేశసాహస్రి యను గ్రంథరత్నమువలె ముముక్షువులకుఁ బెన్నిధియై విజ్ఞానధనమును అవిచ్ఛిన్నముగ నొసఁగూర్చుచున్నది. ఏతద్గ్రంథవిషయమై ముచ్చటించుటకుముందు గ్రంథకర్తయొక్క జీవితమునుగూర్చి ప్రస్తావించుట వాంఛనీయము కాని, యిమ్మహాత్ముని దివ్యచరిత్రము గ్రంథస్థముగ నున్నటులు కనఁబడదు. ఎందఱుపండితులనడిగినను దెలియదనువారలు, లేక, యేవో రెండుమాటలతో సరిపెట్టువారలేకాని సమగ్రముగఁ దెలిసినవారలీయాంధ్రదేశమునఁ గానరారు. బ్రహ్మశ్రీ మంత్రి లక్ష్మీనారాయణశాస్త్రిగారిచే 1895-వ సంవత్సరమునఁ బ్రకటింపఁబడిన పంచదశీగ్రంథములో దీపికాపంచకమనెడి ద్వితీయభాగారంభమున వ్రాయఁబడిన పీఠికలో మాత్రము శ్రీవిద్యారణ్యస్వామిజీవితము విషయమై కొంతప్రస్తావముగలదుగాని యది సమగ్రముగను విశ్వసనీయముగను లేదు. 1926-వ సంవత్సరములో శ్రీవావిళ్ల రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచే శ్రీరామాప్రెస్సున ముద్రణమైన 'జీవన్ముక్తిప్రకాశిక' యనుగ్రంథములో 'శ్రీవిద్యారణ్యస్వామిజీవితము' అని కొంత వ్రాయఁబడెను గాని, అది యసంపూర్తిగ నున్నది. తుదకు నాకత్యంత ప్రియమిత్త్రులును కర్ణాటబ్రాహ్మణులును ప్రస్తుతము కాశీపురనివాసులునగు బ్రహ్మశ్రీ యం. యన్. శ్రీకంఠశాస్త్రిగారికి వ్రాయఁగా ఆయన నిండుదయతో విశేషపరిశ్రమమొనర్చి యనేకగ్రంథములనుండి కొన్ని విషయములను (Notes) ఇంగ్లీషు కర్ణాటభాషలలో వ్రాసిపంపిరి. దాని ననుసరించి యీ క్రిందివిషయములను వ్రాయగలిగితిని.

శ్రీ విద్యారణ్యస్వామిజీవితము

1. జన్మభూమి:—

ఈమహాత్ముని జన్మభూమి కర్ణాటదేశమున తుంగభద్రానదీతీరమున (రామాయణ కాలమున కిష్కింధానగరమని ప్రసిద్ధిగాంచిన) 'విజయ'పురము లేక విజయనగరము.

2. జననాదికాలము:—

శ్రీ శంకరాచార్యులవారి జననాదికాలమువలె వీరి జననాదికాలముగూడ ఇంత వఱకు నిదమిత్థమ్మని నిశ్చయింపఁబడలేదు. అయినను గొన్ని తామ్రశాసనములనుబట్టి యిట్లు నిర్ణయింపవచ్చును.

	శాలివాహనశకము	క్రీస్తుశకము
జననము.		1267 A. D.
సన్న్యాసాశ్రమ స్వీకారము శ్రీ శారదా పీఠాధిపత్యము.	1253	1331 A. D.
సిద్ధి (బ్రహ్మైక్యము)	1308	1386 A. D.

పూర్ణాయుర్దాయము 120 సంవత్సరములు.

[శ్రీ విద్యాతీర్థులును, శ్రీ శంకరాచార్యుల గురువులునగు శ్రీ గౌడపాదాచార్యులు వారును, 120 సం॥ రములు జీవించిరి. వర్తమానకాలమందుఁగూడ 120, 130 సంవత్సరములు జీవించినవారలుగలరు కనుక శ్రీ విద్యారణ్యులు 120 వత్సరములు జీవించిరాయని శంకింపఁబనిలేదు].

శ్రీ శృంగేరీమఠములో వీరిఆరాధన ప్రతిసంవత్సరము జ్యేష్ఠ శుద్ధ త్రయోదశీ తిథియందు జరుగుచున్నది. ఈపీఠముయొక్క జగద్గురు పరంపరనుబట్టి వీరిగురువగు శ్రీ విద్యాతీర్థులు (లేక శ్రీ విద్యాశంకరులు) 1228 A. D. మొదలు, 1333 A. D. పర్యంతము శృంగేరీ పీఠాధిపత్యమును వహించినట్లు కనఁబడుచున్నది. కావున మాధవాచార్యుల వారు ఈకాలమందు ఉండిరనుట సంగతమే.

3. కుటుంబము:—

"శ్రీమతీ జననీయస్య సుకీర్తిర్మాయణః పితా
సాయణో భోగనాథశ్చ మనోబుద్ధిసహోదరౌ,

యస్య బోధాయనం సూత్రం శాఖా యస్యచ యాజుషీ
భారద్వాజం యస్య గోత్రం సర్వజ్ఞస్సహి మాధవః."

అని పరాశరస్మృతి వ్యాఖ్యానపీఠికయందు శ్రీమాధవాచార్యులవారు వ్రాసినశ్లోకములననుసరించి, ఈయనతల్లి శ్రీమతి, తండ్రి మాయణుఁడు, సోదరులు సాయణసోమనాథులనువారలు, బోధాయనసూత్రము, తైత్తిరీయ యజుశ్శాఖ, భారద్వాజసగోత్రము, అని స్పష్టమగుచున్నది.

ఈయనకుఁ బూర్వాశ్రమమందు మాధవుఁడు, మాధవార్యుఁడు, మాధవామాత్యుఁడు, మాధవాచార్యుఁడు ననెడినామము లొప్పారెను. సన్న్యాసాశ్రమస్వీకారమున "విద్యారణ్యస్వామి" యనఁబడెనని కొందఱిమతము.

4. శైశవావస్థ, ఉపనయనాది సంస్కారములు:—

తండ్రి మాయణుఁ డీయనకు మాధవుఁడని నామకరణంబొనర్చి, 'సర్వజ్ఞవిష్ణు' వనెడి పండితునియొద్ద విద్యాభ్యాసమునకై యొప్పగించెను. మాధవాచార్యులు మేధాసంపన్నుఁడై అత్యల్పకాలములోనె నాలుగువేదములను సకలశాస్త్రములను, ఇతరవిద్యలను సర్వజ్ఞ గురువునొద్ద నభ్యసించెను.

"పారంగతం సకలదర్శనసాగరాణా
మాత్మోపకార చరితార్థిత సర్వలోకం,
శ్రీశార్ఙ్గపాణితనయం నిఖిలాగమజ్ఞం
సర్వజ్ఞవిష్ణు గురుమన్వహ మాశ్రయేహమ్."

అని శ్రీవిద్యారణ్యస్వామి తనచే రచియింపఁబడిన 'సర్వదర్శనసంగ్రహ' మనుగ్రంథమున వక్కాణించెను. కనుక సర్వజ్ఞవిష్ణు వీయనకుఁ బూర్వాశ్రమమందు విద్యాగురువు.

5. వివాహము:—

మాధవాచార్యులు విద్యాభ్యాసకాలమంతయుం బ్రహ్మచర్య వ్రతనిష్ఠతో వేదశాస్త్రాది సకలవిద్యల నభ్యసించినమీఁద గుర్వాజ్ఞంగొని స్వస్థలమునకుం జనెను. తల్లిదండ్రుల కోరికప్రకారము గృహస్థాశ్రమ స్వీకారమున కంగీకరించినవాఁడై, 'బాదాలి' లేక 'బాదామి' యనెడి ప్రస్తుతనామముగల 'వాతాపిపురము'న కధీశుఁడగు చాళుక్యరాజునకు మంత్రియగు వీతిహోత్రుని ప్రియనందనయగు 'వీతిహోత్రి' యను కన్యారత్నమును పరిణయమాయెను. అప్పటికి యీయనవయస్సు 40-50 సంవత్స

రము లైనను బ్రహ్మచర్య నిష్ఠాగరిష్ఠుఁడుగనుక, 25 సంవత్సరముల బాలునివలె నుండెనని వాడుక.

6. తపశ్చర్య:—

మాధవాచార్యులు హంపియందు భువనేశ్వరీ దేవతాలయములో గాయత్రీ మంత్రోపాసనము చేయుచు లక్ష్మీప్రాప్తికై చిరకాలము ఘోరతపస్సు చేసెను. ఎంత కాలము తపస్సానరించినను లక్ష్మి ప్రసన్నురాలు కాకపోవుటచే తీవ్రతపస్సు చేసెదనని దీక్షవహించి మూఁడుమాసములు పరిపక్వ ఫలములనుదినుచు ఆఱుమాసములు జలపానము మాత్రమే చేయుచు ఒకవత్సరము వాయుభక్షణముచేసియు పిమ్మట నాలుగేండ్లు నిరాహారియయ్యును తన దారిద్ర్యమహాంబుధిని లక్ష్మీపదపంకజ నౌకాసహాయమున దాఁటవలెననెడి సంకల్పముతో అత్యంతభక్తితో తీవ్రతపంబు సల్పెను. పంకజాసన సంతుష్టచిత్తయై నిజరూపమున దర్శనమిచ్చెను. అప్పుడు మాధవాచార్యులు శరీరము గగుర్పొడువ ఆనందబాష్పపూరితలోచనుఁడై వినయ భయభక్తులతో నాలక్ష్మీదేవిని అనేకవిధములఁ బ్రస్తుతించెను. పద్మాలయ మందస్మితముఖారవిందయై మృదుమధుర వచనముల "ఓయీ ! విబుధాగ్రగణ్యా ! నీతపస్సునకు మెచ్చితి. కాని నీమనోరథ మీజన్మమున సిద్ధింపదు. పరజన్మమందు సిద్ధించును." అనెను. 'మాధవాచార్యు లాపలుకులను విని బద్ధాంజలియై యిట్లనెను. "తల్లీ ! యత్యాశ్రమస్వీకారము పరజన్మమగునని శ్రుతిస్మృతిపురాణాదులు ఘోషించుచున్నవి. యతికి ఆత్మవిజ్ఞానమే పరమధనము. కావున నేను యత్యాశ్రమమును స్వీకరించి, శృంగగిరిపురమున నివసించుచు, శిష్యవర్గముతో అధ్యాత్మవిద్య నభ్యసించెదను." లక్ష్మీ దర్శనప్రభావమున క్షణభంగురమగు ధనమునందు అభిమానముతొలఁగి, యిట్లు వైరాగ్యముగలిగి అధ్యాత్మ విద్యాసక్తుఁడగు మాధవాచార్యునిఁగూర్చి లక్ష్మి యిట్లానతిచ్చెను. "ఓవిద్వాంసుఁడా ! ముల్లోకములందును ప్రజలు ఐశ్వర్యకాములై అనన్యభక్తితో నన్నుం గొలుచుచుందురు. లక్ష్మీప్రసన్నత గలవారలేకదా ధన్యులు, నాకొఱకై యింత యుగ్రతపంబొనర్చి యిప్పుడు ధనమువలదనెదవేల? నావరమమోఘము. నీవు సన్న్యాసాశ్రమము స్వీకరించినను నీతపఃఫలముగ యత్యాశ్రమమందే నీకు సకలైశ్వర్యముల నొసఁగూర్చెదను." పద్మాలయయొక్క సుధామధుర వచనములనువిని, "జననీ ! పరోపకారార్థమై ప్రయత్నపూర్వకముగ నీపదసరోజముల నెప్పుడుధ్యానింతునో యపుడుమాత్రమే నాకు ధనము నొసంగుము." అనెను. ఈవచనమునువిని లక్ష్మి మోదమొంది "వత్సా ! నీవు ఎపుడు, ఏదేశమందు నన్నుధ్యానింతువో యపుడు ఆదేశమందంతటను సువర్ణవృష్టి గురిపించెదను. ఈనావచనము సత్యము. నీకు శాశ్వతఖ్యాతి కలుగును." అని యాశీర్వదించి అంత

ర్థానమందెను. అంతట మాధవాచార్యులు నిజగృహమునకుఁబోయి, మాతాపితరుల యనుజ్ఞంగొని, శృంగగిరిపురమునకుం జనెను.

7. సన్యాసాశ్రమస్వీకారము—పీఠాధిపత్యము:—

ఆకాలమందు (శా. శ. 1253. క్రీ. శ. 1331 A. D.) శ్రీవిద్యాతీర్థులవారు శ్రీశృంగేరీపీఠాధిపత్యమును వహించియుండిరి. మాధవాచార్యు లాయతిసార్వభౌముని వలన సన్యాసాశ్రమమును స్వీకరించి, "విద్యారణ్యస్వామి"యను ఆశ్రమనామముం బడసి, ప్రజోత్పత్తిసంవత్సర (1331 A. D.) కార్తికశుక్లసప్తమీ శుభదినమున శ్రీ శృంగేరీపీఠాధిపత్యమును వహించెను. అంతనుండి మాధవాచార్యులు "శ్రీజగద్గురువిద్యారణ్యస్వామి"యని జగత్ప్రఖ్యాతింగనెను. (శ్రీవిద్యాతీర్థులవారికి విద్యాశంకరులని నామాంతరముగలదు.)

8. విజయనగర (విద్యానగర) ప్రతిష్ఠ:—

1336 A. D. సంవత్సరమున బళ్లారిజిల్లాలో తుంగభద్రానదీతీరమున శ్రీవిరూపాక్షస్వామివారిక్షేత్రమందు విజయనగరమని ప్రఖ్యాతినొందిన విద్యానగరమును నిర్మించి దానికి శ్రీవిద్యారణ్యస్వామి శంకుస్థాపనమొనరించెను. ఆవిజయనగరసామ్రాజ్యమునకు బుక్కభూపాలుని పట్టాభిషేకమొనర్చెను. ఆబుక్కరాయల కోరికపై శ్రీవిరూపాక్షక్షేత్రమునకును అచటి శ్రీచక్రమునకును శ్రీవిద్యారణ్యస్వామి ఆధిపత్యమునువహించెను. ఈ శ్రీచక్రయంత్రము విద్యారణ్యస్వామిచేతనే ప్రతిష్ఠింపఁబడెను. మహత్తరమైన యీయంత్రమునకు నెనిమిదిదిశలను నెనిమిది ఏనుంగులును, ఎనిమిది సర్పములును చిత్రింపఁబడెను.

శ్రీచక్రమునును విజయనగరమునును ప్రతిష్ఠించు ముహూర్తమందు అపశకునమగుటచేత ఆపట్టణమునకును శ్రీచక్రమునకును భవిష్యత్కాలమున ననర్థము వాటిల్లునని శ్రీవిద్యారణ్యస్వామి తలంచెను. ఆయనచే రచియింపఁబడిన 'కాలజ్ఞాన' మనెడిగ్రంథములో నీభవిష్యదనర్థములు వక్కాణింపఁబడినవి.

ఈవిద్యానగర (విజయనగర) రాజ్యమును బరిపాలించిన భూపతులకును వారల సంతతి రాకొమరులకును శ్రీవిద్యారణ్యులు రమారమి ఏబదిసంవత్సరములు ప్రధానమంత్రిగానుండి రాజ్యమును సమర్థతతోఁ బరిపాలించుచు, విశేషాభివృద్ధికిఁదెచ్చెను. ఆకాలమందు విజయనగరముయొక్క వైభవాతిశయము దిగంతవిఖ్యాతింగాంచియుండుటచేత విదేశీయులనేకు లీపట్టణమును జూడవచ్చి దాని విభవాతిశయములననేకవిధముల గ్రంథరూపమున వర్ణించిరి.

9. సువర్ణవృష్టి గురిపించుట:—

ఒకానొకకాలమందు విజయనగరసంస్థానమున ధనము శూన్యమయ్యెను. ప్రజలును మిగుల దారిద్ర్యముచే బొక్కుచుండిరి. అప్పుడు రాజు శ్రీవిద్యారణ్యామునీశ్వరునితో నీదురవస్థను విన్నవింపఁగా, పూర్వము లక్ష్మీదేవి తనకొసంగిన వరమును జ్ఞప్తియందుంచుకొని, రాజుతో "రాజా! శ్రీగాయత్రీదేవినిఁ బ్రార్థించి సువర్ణవర్షమును గురిపించెదను. నీప్రజల గృహావరణములందును వారల పొలములలోను గురిసిన సువర్ణము ప్రజలదే. నీకోటయావరణములోను బాటలలోను గయాళుభూములలోను వర్షించుసువర్ణము నీయది. ఇందునకంగీకరింతువేని సువర్ణవృష్టికురియును"అనెను. రాజు సంతోషముతో నంగీకరించెను. అంతట విద్యారణ్యులు గాయత్రీదేవిని ఒకముహూర్తకాలము స్వర్ణవృష్టింగురిపింపఁ బ్రార్థింపఁగా నపారమగు సువర్ణము వర్షించెను. దానివలనఁ బృథ్వీశునకును బ్రజలకును నపారమగుధనము లభించెను.

10. శ్రీవిద్యారణ్యస్వామికి బ్రహ్మరక్షస్సు సమావేశమగుట:—

ఒకానొకకాలమందు శ్రీవిద్యారణ్యులు శిష్యులతో నుత్తరదేశమునకుఁ బోవుచుండ దారిలో నొక యశ్వత్థవృక్షముమీఁద నివసించుచుండిన బ్రహ్మరక్షస్సు శ్రీవిద్యారణ్యునిఁజూచి, "నిలువుము, కదలకుము. నీవు నాప్రశ్నములకు తృప్తికరముగ నుత్తరములొసంగుదువేని నీకు నేను స్వాధీనుఁడనయ్యెద. లేదేని నీవీవృక్షమునందు నాతోడ నివసింపవలెను"అని ప్రతిజ్ఞచేసెను. విద్యారణ్యులు బ్రహ్మరక్షస్సు అడిగిన ప్రశ్నములన్నిటికి తృప్తికరముగ నుత్తరములొసంగెను. అపుడు బ్రహ్మరక్షస్సు చెట్టునుండి దిగివచ్చి విద్యారణ్యులపాదములకు సాష్టాంగనమస్కారముచేసెను. అంతట ఆయన రక్షస్సునావాహనముచేసి యొక సంపుటమందుంచి తనతోఁగొనిపోయి శృంగేరీపీఠమునొద్ద నొక శిలావిగ్రహమును స్థాపించి దానియందు బ్రహ్మరక్షస్సును ఆవాహనముచేసి,దానికి నిత్యనైవేద్యాదులు జరగుటకు తగిన స్థిరవసతినేర్పఱచెను. ఆశిలావిగ్రహము ఇప్పటికినిఁ గలదు. శృంగేరీపీఠాధిపతులగు నే జగద్గురువునకైనను వేదశాస్త్రాదులలో నెట్టి సందేహము కలిగినను ఆబ్రహ్మరక్షస్సు స్వప్నమందుఁగనఁబడి సంశయముల నివారణసేయునఁట.

శ్రీవిద్యారణ్యస్వామికి బ్రహ్మరక్షస్సు చెప్పిన పూర్వవృత్తాంతము:—

శ్రీరామచంద్రుఁడు త్రేతాయుగమున రావణాసురుని వధించిన కారణమున వానికి బ్రహ్మహత్యాదోషముఘటించెను. తద్దోషపరిహారార్థము కాలపురుషదానము జేయవలెనని శ్రీరాముని కులగురువగు వసిష్ఠముని యానతిచ్చెను. అట్లొక కాలపురుషవిగ్రహమును స్వర్ణముతోఁ జేయించి దాని ప్రతిగ్రహముచేయుట కనేకవిప్రోత్తముల రప్పించిరి.

దానమును గ్రహించుట కెవ్వరును సాహసింపరైరి. నే పూర్వజన్మమున శృంగి భట్టను బ్రాహ్మణుఁడను. వేదములను సమస్తశాస్త్రములను సంపూర్ణముగ నభ్యసించి నాఁడను. శ్రీరామచంద్రుఁడు నన్నుంజూచి యాకాలపురుషదానమును గ్రహింపుమని ప్రోత్సహించెను. దానమును గ్రహించితిని. దాన ప్రతిగ్రహానంతరము ధారవిడిచిన తత్‌క్షణమే శ్రీరామచంద్రుఁడు గుర్వాజ్ఞాప్రకారము వెనుమొగముచేసి సభనుండివెడలెను. అందువలన నేనిట్లు బ్రహ్మరక్షస్సునైతిని. ప్రతిగ్రహానంతరము నేను శ్రీరాముని మోముం జూచియుంటినేని నాకీరాక్షసత్వము కలుగకుండెడిది. ఇది నాపురాకృతకర్మ ఫలము.

11 శ్రీవిద్యాతీర్థులవారి బ్రహ్మైక్యము:—

శ్రీవిద్యాతీర్థులు (శ్రీవిద్యాశంకరస్వామి) లంబికాయోగసిద్ధుఁడు. 1333 A.D. సంవత్సరములో కార్తీకశుద్ధసప్తమినాఁడు లంబికాయోగనిష్ఠుఁడై తనను సమాధియందు సజీవునిగాఁ గప్పివేయుఁడనియుఁ పదిరెండువత్సరములవఱకు సమాధినిఁ దెఱువరాదనియుఁ శిష్యులకాజ్ఞాపింప వారలట్లొనర్చిరి. కాని, మూఁడేండ్లతరువాత కొందఱుశిష్యులు సమాధిని తెఱచిచూడఁగా తీర్థులవారిశరీరమందు కొంతమార్పుకలుగుటంజూచి వారి ఆజ్ఞోల్లంఘనవలన నేమిప్రమాదము ఘటించునో యను భయముతో సమాధిద్వారము నెప్పటియట్లు గప్పివేసిరి. ఆనాటిరాత్రి తీర్థులవారు శ్రీవిద్యారణ్యస్వామికిని మఱికొందఱుశిష్యులకును స్వప్నమందుఁ గనఁబడి తమయాజ్ఞనుల్లంఘించి సమాధిని తెఱువఁగూడదనియుఁ విజయనగరపురాధీశుని సహాయముంగొని తనసమాధిపైని నొకఆలయమును గట్టింపవలెననియుఁ నాజ్ఞాపించిరి. శ్రీవిద్యారణ్యస్వామి వారియాజ్ఞానుసారముగ తీర్థులవారి సమాధిపై "శ్రీవిద్యాశంకరమందిర"మను పేరిడి యొక దివ్యమందిరమును నిర్మించిరి. ఇప్పటికిని శ్రీతీర్థులవారు సమాధియందు సజీవులై యోగనిష్ఠనున్నారని వాడుక. ఆయాలయము అయిదువందలసంవత్సరముల క్రిందట గట్టఁబడినదయ్యును నూతనముగ నిర్మింపఁబడినదానివలె ఇప్పటికిని గనఁబడును.

ఆ యాలయముయొక్క ముఖమండపముచుట్టును పదిరెండు ఱాతిస్తంభములు గలవు. ఆ స్తంభములు శాస్త్రపద్ధతుల ననుసరించి మేషాది పండ్రెండురాసులలో నొక్కొక స్తంభ మొక్కొకరాశియొక్క నామమును వహించియున్నవి. సూర్యుఁడు పండ్రెండు మాసములలో నొక్కొక్కమాసమం దొక్కొక్కరాశియందు బ్రవేశించుననుట లోకవిదితమే. ఈమండపవిశేషమునగల అద్భుతము ఏమనఁగా, ఆయామాసములలో సూర్యుఁడేయేరాశియందుఁ బ్రవేశించియుండునో యాయారాశియొక్క పేరుగలస్తంభము

మీఁదనే సూర్యకిరణములు ప్రసరించునుగాని యితరస్తంభములమీదఁ బ్రసరింపవు. ఇదియే అత్యద్భుతమును దురవగాహమును. ఈయద్భుతమును గనుటకే యనేకులగు పాశ్చాత్యులును (Europeans) ఇంజనీయర్లును నీమందిరమును నిప్పటికినిఁ జూచి పోవుచుందురు.

12. శృంగేరియందు శారదాప్రతిష్ఠ:—

శ్రీ ఆదిశంకరాచార్యులవారు కాశ్మీరదేశమునుండి శారదామూర్తిని శృంగేరి మఠమునకుఁ గొనితెచ్చినప్పుడు చందనవిగ్రహమునుగాఁ బ్రతిష్ఠించిరి. శ్రీవిద్యారణ్యస్వామి శృంగేరీపీఠాధిపత్యమును వహించినపిమ్మట పంచలోహములతో శారదావిగ్రహమును నిర్మించి ప్రతిష్ఠించి కుంభాభిషేకమొనరించిరి. ఆ శారదాంబావిగ్రహమే యిపు డర్చింపఁబడుచున్నది.

శ్రీవిద్యారణ్యస్వామి తనపీఠాధిపత్యకాలములో శృంగేరీవిరూపాక్షమఠములలో ముఖ్యమగు ప్రతికాగితముమీఁదను మఠములకుఁజెందిన పాత్రలు మున్నగు సామానుల మీఁదను "శ్రీవిద్యాశంకర" అనెడి తమ గురువుగారి పేరుగల ముద్రను వేయుంటకు నేర్పాటుచేసెను. ఆముద్రయే యిపుడును నుపయోగింపఁబడుచున్నది.

శ్రీవిద్యారణ్యస్వామి తమతల్లిగారి శ్రీమతికొఱకు కొన్నిభూములను ఈనాము లుగా నొసంగెను. 'కచర' యను పూర్వనామముగల గ్రామమును 'మాధవపుర' మని తనపేర అగ్రహారముగ బ్రాహ్మణులకొసంగెను. తుంగభద్రానదియొక్క యొకభాగ మునకు "మాధవతీర్థ"మని పేరిడెను. శృంగేరిమఠములోని శ్రీశంకరభగవత్పాదులవారి శిలావిగ్రహము శ్రీవిద్యారణ్యస్వామిచేతనే నిర్మింపఁబడినది. మఱియు శృంగేరీవిరూపాక్షపీఠములలో నిపుడు ఉపయోగములోనున్న బిరుదులు విలువగల భూషణములును శ్రీవిద్యారణ్యస్వామిచేతనే సంపాదింపఁబడినవి. వీరిగురువగు శ్రీవిద్యాతీర్థులవారియొక్కయుఁ శ్రీవిద్యారణ్యస్వామియొక్కయుఁ ప్రఖ్యాతి భారతదేశమం దంతటను వ్యాపించియున్నది.

శ్రీవిద్యారణ్యస్వామి విజయనగరసామ్రాజ్యమునకు అమాత్యమాత్రుఁడయ్యును రాజ్యతంత్రమందు సార్వభౌమాధికారము గలిగియుండెను. ఇండియాదేశపుసార్వభౌములలో నెవ్వరును రాజ్యపరిపాలనాసామర్థ్యమందును బుద్ధికౌశలమందును విద్యారణ్యస్వామికి సరికారు. ఈమహాత్ముఁడు "కర్ణాటకసింహాసనస్థాపనచార్యులు" అనెడి బిరుదు వహించెను. ఆధ్యాత్మికజ్ఞానమందును రాజకీయవ్యాపారమందును మేధాశక్తియందును సకల కలాకౌశలమందును నీయన అద్వితీయుఁడు.

13 శ్రీవిద్యారణ్యస్వామి నిర్యాణము:—

ఇట్లు దిగంతవిఖ్యాతిఁగాంచి 1386 A, D. సంవత్సరమున జ్యేష్ఠశుద్ధ త్రయోదశీ సోమవారమున పంపాక్షేత్రమందు శ్రీవిరూపాక్షేశ్వరసన్నిధియందు శ్రీవిద్యారణ్యస్వామి బ్రహ్మైక్యమునుబొందిరి. వీరినిర్యాణానంతరము బుక్కరాయలపుత్రుఁడు రెండవహరిహరరాయలు నాలుగు వృత్తులు దైవములకును, తొంబదియాఱువృత్తులు బ్రాహ్మణులకును మాన్యములుగ నొసంగి తమ కులగురువగు శ్రీవిద్యారణ్యస్వామి గౌరవార్థము "విద్యారణ్యపుర" మనెడి అగ్రహారమును నిర్మించెను. ఆయగ్రహార మిప్పటికిని శృంగేరికి దక్షిణమందుఁ గలదు.

శ్రీవిద్యారణ్యులగురువులు శ్రీవిద్యాతీర్థులు, శ్రీభారతీ కృష్ణతీర్థులు, శ్రీశంకరానందులు, శ్రీకంఠనాథులు అనువారలు. అని కొందఱందురు. హంపియందుఁగల శ్రీవిరూపాక్షేశ్వరాలయము వెనుకతట్టున నొకమందిరము కలదు. అందు రెండడుగుల యెత్తుగల శ్రీవిద్యారణ్యస్వామివారి శిలావిగ్రహము కూర్చుండి కుడిచేతితో తత్త్వబోధచేయుచున్నట్లు గలదు.

మహారణ్యమువంటి వేదవేదాంగ తర్క-వ్యాకరణ మీమాంసా జ్యోతిషాది సమస్తవిద్యలయందును పారంగతుఁడగుటచేత 'విద్యారణ్య' లనెడినామ మిమ్మహాత్మునకు సార్థకమయ్యెను. ఈమహాత్ముఁడు రచియించినగ్రంథములు 1800 లకు పైగానుండునని కింవదంతి. వానిలో ముఖ్యమైనవి:—

౧. వేదభాష్యము:—ఇందు నాలుగువేదములకు సంహిత, బ్రాహ్మణము ఆరణ్యక భాగములకన్నిటికి సమగ్రమయిన వ్యాఖ్యానము గలదు. దీనికి 'మాధవీయ వేదార్థప్రకాశ' యని నామాంతరము.

౨. అధికరణరత్నమాల:—ఇందు 192 అధికరణములతో ఉత్తర మీమాంసకు వ్యాఖ్యయుం టీకయుం గలవు. (ఇది విద్యారణ్యకృతముకాదని కొందఱందురు.)

3. సర్వదర్శనసంగ్రహము:—వేదాంతవిషయము. (ఇదియుఁ బైయట్లే.)

౪. అనుభూతిప్రకాశిక:—3000 శ్లోకములుగలిగి ద్వాదశోపనిషత్తులయొక్క సారాంశముగలది.

౫. బ్రహ్మగీత:—ఇందు శ్రీశంకర మధ్వ రామానుజ సిద్ధాంతములు చర్చింపఁబడి, అద్వైతము స్థాపింపఁబడినది. దీనికి 'ప్రకాశిక' యను టీకయుంగలదు. (ఇది వేఙ్కరిచేఁ జేయఁబడిన దనువాదము కలదు.)

౬. శ్రీవేదాంతపంచదశి:—(క్రింది వివరణమును జూడుడు).

౭. జీవన్ముక్తివివేకము:—ఇందు సన్న్యాసాశ్రమవిధులు వ్యక్తీకరింపఁబడినవి.

౮. దృగ్దృశ్యవివేక, టీక:—శ్రీశంకరభగవత్పాదులవారి దృగ్దృశ్యవివేకమను గ్రంథమునకు టీక.

౯. అపరోక్షానుభూతి,టీక:—శ్రీశంకరాచార్యప్రణీతంబగు అపరోక్షానుభూతి యనుగ్రంథమునకు టీక.

౧౦. ధాతువృత్తి 2500 శ్లోకములతో క్రియాపదములయొక్క 2200 మూల ధాతువులకు వివరణము.

౧౧. కాలమాధవీయము:—ధర్మశాస్త్రము.

౧౨. శతప్రశ్నకల్పలతిక:—1000 శ్లోకములతో 100 ప్రశ్నముల కుత్తర ములుఁ పంచద్రావిడ, పంచగౌడ బ్రాహ్మణశాఖలవిషయమై వివరింపఁబడినది.

౧౩. పరాశరమాధవీయము:—పరాశరస్మృతికి వ్యాఖ్యానము.

౧౪. జైమినీ న్యాయమాలావిస్తరము:—జైమినీయ పూర్వ మీమాంసా వ్యాఖ్యానము.

౧౫. ఆచారమాధవము:—బ్రాహ్మణాచారవిధులు.

౧౬. వ్యవహారమాధవము:—న్యాయశాస్త్రము.

౧౭. విద్యారణ్యకాలజ్ఞానము:—భవిష్యద్విషయములను దెల్పుజ్యోతిషము.

౧౮. శంకరదిగ్విజయము:—ఆదిశంకరాచార్యచరిత్ర—16 అధ్యాయములు గలది. (ఇది విద్యారణ్యకృతమాయను శంకకలదు.)

౧౯. వేదాంతాశీర్వాదము:—బ్రహ్మాశీర్వాదపద్ధతి.

మఱియు వివరణప్రమేయసంగ్రహము మున్నగు ననేకగ్రంథములుగలవు. మహమ్మదీయుల దండయాత్రలు జరగుకాలమున నీమహాత్మునిగ్రంథములు దుర్మార్గులగు తురుష్కులకుఁ జిక్కుననుభీతిచే కొన్నిగ్రంథములు పర్వతగుహలందును, కొన్ని భూమి లోపలను భద్రపఱుపఁబడినవి. వానిలో ననేకగ్రంథములు 70—80 సంవత్సరముల క్రిందట పైకిఁదీయఁబడినవి అని చెప్పుదురు.

శ్రీ వేదాంతపంచదశియను నీగ్రంథమును మూఁడుఖండములుగ భాగించి, పర మాత్మయొక్క,

సత్ స్వరూపమును వివేకపంచకమందును

చిత్ స్వరూపమును దీపపంచకమునందును

ఆనందస్వరూపమును ఆనందపంచకమునందును

పదియేను ప్రకరణములుగ అతిస్ఫుటముగ వివరించి గ్రంథనామమును సార్థకముచేసిరి.

శ్రీవిద్యారణ్యులు పంచదశీ మంత్రోపాసకులనియు, అందుచే మంత్రబీజములు పదునేనింటికి పదునేను ప్రకరణములను గల్పించి పరబ్రహ్మముయొక్క సచ్చిదానంద స్వరూపమును వ్యక్తీకరించిరనియుం గొందఱయభిప్రాయము.

ఈగ్రంథము శ్రీవిద్యారణ్యప్రణీతమని పేరొందినను ఇందలి మొదటి ఆఱు ప్రకరణములుమాత్రమె విద్యారణ్యప్రణీతములనియు, మిగత తొమ్మిదిప్రకరణములును వీరిగురువగు శ్రీభారతీతీర్థులచే రచియింపఁబడెననియు తోఁచెడిని.

వృత్తిప్రభాకర మనెడిగ్రంథములో నీపంచదశి మొదటి పదిప్రకరణములు శ్రీ విద్యారణ్యులచేతను, మిగత ఐదుప్రకరణములు శ్రీభారతీ కృష్ణతీర్థులచేతను రచియింపఁ బడెనని చెప్పఁబడినది.

ఏదియెట్లున్నను నీపంచదశి ప్రత్యేకము శ్రీవిద్యారణ్యులచేత రచియింపఁబడ లేదనుట నిర్వివాదాంశమనవచ్చును.

ఈ పంచదశీగ్రంథమునకు సమగ్రముగ సంస్కృతవ్యాఖ్యానము శ్రీరామకృష్ణ పండితునిచే రచియింపఁబడినది. ఈ రామకృష్ణకవి గొప్ప సంస్కృతపండితుఁడు, "వేదాంతవీరభూమి" యను గ్రంథమును రచియించిన ధర్మరా జాధ్వర్యుని పుత్ర రత్నము. ఈయన వేదాంతపరిభాషకుఁ గూడ వ్యాఖ్యానమును వ్రాసెను. ఈవ్యా ఖ్యానములందు ప్రతిప్రకరణాంతమున "ఇతి శ్రీమత్పరమహంస పరివ్రాజకాచార్య శ్రీభారతీతీర్థ విద్యారణ్యమునివర్యకింకరేణ శ్రీరామకృష్ణాఖ్యేన విదుషా విరచితే" అని వ్రాయఁబడి యుండుటచేత, నీరామకృష్ణపండితుఁడు శ్రీభారతీ తీర్థులకును శ్రీవిద్యారణ్యస్వామికిని శిష్యుఁడనియు, వార లిరువురికాలమందు నున్నవాఁడనియు స్పష్టమగుచున్నది.

ఇదివఱలో ముద్రణమైన పంచదశీప్రతులందు ఆంధ్ర టీకాతాత్పర్యములలోని లోపము లీప్రతియందు సవరణ చేయఁబడుటయేకాక కొన్నివివరణములుకూడ నిందుఁ జేర్పఁబడినవి. మోక్షాసక్తు లగువారలలో మందాధికారులకు సయితము నీగ్రంథము సుబోధముగనున్నది. ముముక్షువు లీగ్రంథమును సమగ్రముగఁజదివి సారగ్రాహకులగుదు రేని వారలు అవిద్యాంధకార వినిర్ముక్తులై మోక్షసామ్రాజ్యమును జూఱగొనుటకు సందియము లేదు.

కీ. శే. బ్రహ్మశ్రీ వావిళ్ల రామస్వామిశాస్త్రులవారికిఁ బుత్త్రరత్నములగు శ్రీ వావిళ్ల వేంకటేశ్వరశాస్త్రిగారు వ్యయప్రయాసములకు వెనుదీయక ననేకాముద్రితగ్రంథములను ముద్రించి ఆంధ్రలోకమునకు మహోపకార మొనర్చుచున్నారు. ఆంధ్రమహాశయులెల్లరు వీరియుద్యమమునకుఁ దోడ్పడుట యుచితము. శ్రీవావిళ్ల వేంకటేశ్వరశాస్త్రిగారికీర్తి ఆచంద్రార్కస్థాయిగ వర్ధిల్లుఁగాక !

పేరూరుపేట,
తూర్పుగోదావరిజిల్లా.
13-6-1934.

ఇట్లు,
సుజనవిధేయుఁడు,
కామర్షి వేంకటసుబ్బయ్య.

శ్రీ ర స్తు.

శ్రీ గణేశాయ నమః.

శ్రీవేదాంతపంచదశి

ప్రథమప్రకరణము.

తత్త్వవివేకప్రకరణము.

అవతారిక. శ్రీవిద్యారణ్యస్వామి అతిగంభీర మగు వేదాంతశాస్త్రతాత్పర్యము సర్వసామాన్యముగ బోధయగుటకై పంచదశి యను పేర నొకగ్రంథము నిర్మింపఁ దలంచి శిష్టాచారానుసారముగఁ దొలుదొల్త మంగళాచరణము గావింపుచు ననుబంధచతుష్టయమును సూచింపుచున్నాఁడు. గురువులకును దేవతలకును ప్రత్యక్షముగ పూజానమస్కారాదుల నాచరించుటయే మంగళాచరణమైనను శిష్యులకు నీవిషయము (గ్రంథము నారంభింపఁ బోవునప్పుడు గురుదేవతానమస్కారముల నాచరింపవలయు ననువిషయము) తెలియుటకై వ్రాసి గ్రంథారంభమున శ్లోకముచే వివరింపుచున్నాఁడు:—

శ్లో. నమః శ్రీశఙ్కరానందగురుపాదాంబుజన్మనే,
సవిలాసమహామోహగ్రాహగ్రాసైకకర్మణే. 1

వ్యాఖ్యానమ్.

నత్వా శ్రీభారతీతీర్థవిద్యారణ్యమునీశ్వరౌ,
ప్రత్యక్తత్త్వవివేకస్య క్రియతే పదదీపికా.

ప్రారిప్సితస్య గ్రంథస్యావిఘ్నేన పరిసమాప్తిప్రచయగమనాభ్యాం శిష్టాచారపరిప్రాప్తమిష్టదేవతాగురునమస్కారలక్షణం మంగళాచరణం స్వేనానుష్ఠితం శిష్య

శిక్షార్థం శ్లోకేనోపనిబధ్నాతి. అర్థాద్విషయప్రయోజనే చ సూచయతి నమ ఇతి. శం సుఖం కరోతీతి శంకరః సకలజగదానందకరః పరమాత్మా *ఏష హ్యేవానందయాతీతి శ్రుతేః. ఆనందః నిరతిశయప్రేమాస్పదత్వేన పరమానందరూపః ప్రత్యగాత్మా. శంకరశ్చాసావానందశ్చేతి శంకరానందః ప్రత్యగభిన్నః పరమాత్మా. స ఏవ గురుః పరిపక్వమలాయే తాన్ ప్రతిబంధకపాపోత్సాదన హేతుశక్తిపాతేన యోజయతి పరే తత్త్వే* స దీక్షయాచార్యమూర్తిస్థ ఇత్యాగమాత్. శ్రీమాంశ్చాసౌ శంకరానందగురుశ్చేతి గంధద్విప ఇత్యాదివత్సమాసః. అనేన శ్రీగురోరణిమాద్యైశ్వర్యసంపన్నత్వం సూచితం. యద్వా శ్రియా భూత్వా శం కరోతీతి శ్రీశంకరః *"రాతే ర్దాతుః పరాయణ"మితి శ్రుతేః. అనేన శ్రీగురోర్భక్తేష్టసంపాదనే సామర్థ్యం సూచితం భవతి. తస్య గురోః పాదావేవాంబుజన్మ కమలం తస్మై నమః ప్రహ్వీభావోఽస్తు. కిం విధాయ. సవిలాసమహామోహగ్రాహగ్రాసైకకర్మణే—విలాసః కార్యవర్గస్తేన సహ వర్తత ఇతి సవిలాసః ఏవంవిధో యో మహామోహో మూలాజ్ఞానం స ఏవ గ్రాహః మకరాదివత్స్వవశం ప్రాప్తస్యాతీవ దుఃఖహేతుత్వాత్తస్య గ్రాసో గ్రసనం స ఏవైకం ముఖ్యం కర్మ వ్యాపారో యస్య తత్తథా తస్మా ఇత్యర్థః. అత్ర చ శంకరానంద పదద్వయసామానాధికరణ్యేన జీవబ్రహ్మణోరేకత్వలక్షణో విషయః. జీవస్య భూమబ్రహ్మరూపతయాఽపరిచ్ఛిన్నసుఖావిర్భావలక్షణం ప్రయోజనం సూచితం. సవిలాసేత్యాదినా నిశ్శేషానర్థనివృత్తిలక్షణం ప్రయోజనం ముఖత ఏవాభిహితం.

టీక. సవిలాస...కర్మణే - సవిలాస=స్వకార్యములతో (తనచే సృజింపఁబడిన ప్రపంచముతోఁ)గూడిన, మహామోహ=మూలాజ్ఞానమనెడు, గ్రాహ=మొసలియొక్క, (మొసలి తనయొద్దకు వచ్చినజంతువులను నీటిలోనికీడ్చికొనిపోవునట్లు ఈయజ్ఞానము కూడఁ దనవైపునకు మఱలినవారిని బంధించివైచునుగావున నిట్లు పోల్పఁబడెను). గ్రాస=మ్రింగుటయె (జయించుటయె లేక ధ్వంసముచేయుటయె),ఏక=ప్రధానమైన, కర్మణే=పనిగాఁగల, శ్రీ...అంబుజన్మనే - శ్రీ=శోభాయుక్తుఁడైన, శంకర = సర్వలోకములకు నానందమును కలిగించునట్టిపరమేశ్వరుఁడే స్వరూపముగాఁగల, ఆనంద = పరమానందరూపుఁడగు జీవుఁడె యైయున్న (జీవుఁ డానందరూపుఁడనువిషయము ౮-వ శ్లోకమున స్పష్టమగును), గురు=గురువుయొక్క, (పరమేశ్వరుఁడు పరిపక్వచిత్తులను గురురూపముతో స్వయముగనే యనుగ్రహించుననియు, శక్తిపాతవిద్యచే వారిజ్ఞానమును దృఢము సేయుననియు, శాస్త్రములు ఘోషింపుచుండుటచే నిట్లు చెప్పఁబడెను. మఱియు పదప్రయోగసామర్థ్యముచే నిది [శంకరానందపదము] గురునామధేయమే యగునేమొ

యని తోఁచుచున్నది). పాద = పాదములనెడు, అంబుజన్మనే = కమలమునకు (ఇది జాత్యేకవచనము), నమః=నమస్కారము.

తాత్పర్యము. ఈప్రపంచ మంతయు నజ్ఞానమువలన జనించినది. అజ్ఞానమనఁగా భ్రాంతి. దానిచే జీవులు స్వయముగ పరబ్రహ్మమునకంటె నభిన్నులె యయ్యు, భిన్నులుగాను తమకంటె భిన్నమగు ప్రపంచము మఱియొకటి యుండి తెమ్ము బంధించుచున్నట్లును తలంచుచున్నారు. ఇదియె బంధము. ఇట్టిబంధమును బోధనశక్తిచే ధ్వంసము చేసి శిష్యుల సదా యనుగ్రహించుచుండు శంకరానందగురువుయొక్క పాదపద్మములకు నమస్కరించెదను. అభేదవిజ్ఞానముచేఁ బరమేశ్వరరూపునిగా నెఱింగి మ్రొక్కెదను.

విశేషాంశము. ఇచ్చట శంకరానందపదసామర్థ్యముచే జీవబ్రహ్మైక్యము చూపింపఁబడెను. వేదాంతశాస్త్రమునకు విషయప్రయోజనము లివియె. తెలియఁబడకుండునంతవఱకు నిదియె ప్రతిపాద్యవిషయ మగును. తెలియఁబడినపిదప మోక్షరూపమగుటచే నిదియె ఫలమగును. మఱియు "సవిలాసమహామోహ" అను విశేషణముచేఁ బ్రత్యక్షముగనే అజ్ఞాననివృత్తిరూపమగుశాస్త్రఫలము వర్ణింపఁబడియున్నది. ఈసూచనలవలన "మోక్షేచ్ఛగలవాఁడే యీశాస్త్రమున కధికారి" యనియు, "బోధ్యబోధకభావమే (బోధ్యుఁడనఁగా బోధింపఁబడఁదగినవాఁడు. బోధకుఁడనఁగా బోధించువాఁడు) శిష్యునకును శాస్త్రమునకును గలసంబంధము" అనియు తేటపడుచున్నవి. ఈప్రకారముగ, అధికారి సంబంధము విషయము ఫలము అనునాలుగు అనుబంధములు నీశ్లోకముచేతనే సూచింపఁబడెను.

అవ. ఇట్లు శాస్త్రమునకుఁ గలయనుబంధముల నిరూపించి నూతనగ్రంథము నారంభించుటలోఁ దనకుఁ గలయుద్దేశము నెఱింగించుచు గ్రంథారంభమును సమర్థించుచున్నాఁడు:—

శ్లో. తత్పాదాంబురుహద్వంద్వసేవానిర్మలచేతసామ్,
సుఖబోధాయ తత్త్వస్య వివేకోఽయం విధీయతే. 2

వ్యా. ఇదానీ మవాన్తరప్రయోజనకథనపురస్సరం గ్రన్థారమ్భం ప్రతిజానీతే—తత్పాదేతి. తస్య గురోః పాదావేవాంబురుహే కమలే తయోర్ద్వంద్వం తస్య సేవయా పరిచర్యయా స్తుతినమస్కారాదిలక్షణయా నిర్మలం రాగాదిరహితం

చేతోఽంతఃకరణం యేషాం తే తథోక్తాస్తేషాం సుఖబోధాయానాయాసేన తత్వజ్ఞానోత్పాదనాయాయం వక్ష్యమాణప్రకారః తత్వస్య అనారోపితస్వరూపస్య *"అఖండం సచ్చిదానందం మహావాక్యేన లక్ష్యత" ఇతి వక్ష్యమాణస్య వివేకః ఆరోపితాత్పంచకోశాదిలక్షణాజ్జగతో వివేచనం విధీయతే క్రియత ఇత్యర్థః.

టీ. తత్ ... చేతసాం-తత్ = ఆగురువుయొక్క (బ్రహ్మాభిన్నజీవరూపుఁడగు జగద్గురువుయొక్క), పాద అంబురుహ=కమలములవంటి పాదములయొక్క, ద్వంద్వ=జతయొక్క, సేవా = పరిచర్యచేత (స్తుతినమస్కారాదులచేత), నిర్మల = పరిశుద్ధమైన, చేతసాం = మనస్సుగలయధికారులకు (ప్రథమశ్లోకమున గ్రంథకర్త తనగురువునే యభివర్ణించియున్నను, ఆయనను పరమేశ్వరరూపునిగ నభివర్ణించెను. కావున, నిచ్చట గుర్వారాధన యనఁగాఁ బరమేశ్వరారాధన మనియె యూహింపవలయును. "పరమేశ్వరానుగ్రహముచేఁ జిత్తశుద్ధి కలవారలకు" అని సమాసార్థము), సుఖబోధాయ = అనాయాసముగఁ దెలియుటకై, అయం = ఈ, తత్త్వస్య = యథార్థస్వరూపముయొక్క (బ్రహ్మముయొక్క జీవునియొక్క యనికూడఁ జెప్పవచ్చును. అతఁడును బ్రహ్మమే కదా!) వివేకః=వివేచనము (ఇతరపదార్థములనుండి [ప్రపంచమునుండి] విభాగించుట. అనఁగా, ఈవిభాగము నుపదేశించు నీక్రొత్తగ్రంథము), విధీయతే = చేయఁబడుచున్నది.

తా. వేదాంతశాస్త్రము మిగుల గంభీరమై సామాన్యులకు దుర్బోధమై యున్నది. ఇట్లగుటచే దానిని సమగ్రముగ విచారింపలేకను, విచారించియు బుద్ధిమాంద్యమువలన నర్థనిర్ణయము చేయనేరకను ననేకు లాయాసపడుచున్నారు. చిత్తశుద్ధి లేనివారలవిషయమటుండ చిత్తశుద్ధి కలవారలు కూడ శాస్త్రగాంభీర్యమువలన నాయాసపడవలసివచ్చుచున్నది. కావున, నీయాయాసమును దీర్చుటకై శాస్త్రతాత్పర్యమును సవిమర్శముగను సంక్షేపముగను బోధించుటకై యీ క్రొత్తగ్రంథము నారంభించుచున్నాను. జీవుఁడు బ్రహ్మరూపుఁడేయైనను అజ్ఞానమువలన నాబ్రహ్మమందు పంచకోశము లారోపింపఁబడి (పంచకోశములు 3-వ ప్రకరణమున వివరింపఁబడును.) యుండుటచే బ్రహ్మాభిన్నుఁడుగఁ దోఁచుచున్నాఁడు. ఆయనకు నాకోశములతో సంబంధము లేని తెఱంగు సుఖతరముగ విమర్శింపఁబడును; "జీవుఁడును ప్రపంచాతీతుఁడే" యనువిషయము నిరూపింపఁబడి జీవబ్రహ్మైక్యము స్థాపింపఁబడును.

అవ. ఇట్లు గ్రంథారంభమును సమర్థించి విషయనిరూపణమును ప్రారంభించుచున్నాఁడు—పరబ్రహ్మము సత్యజ్ఞానానందరూప మని శ్రుతులయందు స్పష్టముగనే చెప్పఁబడి యున్నది. జీవుఁడును అట్టివాఁడే యైనంగాని వారలకు నైక్యము సంభవింపదనుట నిర్వివాదాంశము కదా! కావున జీవబ్రహ్మైక్యము నుపదేశింపఁబోవువాఁడగుటచే నీగ్రంథకర్త మొట్టమొదట "జీవుఁడును సత్యజ్ఞానానందరూపుఁడే" యని నిరూపింప వలసినవాఁడై యున్నాఁడు. ప్రపంచ మంతయు జీవుని సుఖదుఃఖాత్మకునిగనే కనఁ జూపుచున్నది. ఈకారణమువలన జీవునియథార్థరూపమును నిరూపింపఁదలంచి కవి మొట్టమొదట "జ్ఞానము నిత్యము" అనువిషయమును సాధింపుచున్నాఁడు. వేదాంత మతమునందు ఆత్మ జ్ఞానరూపుఁడే యగుటచే నీనిరూపణమే సర్వోపదేశములకు నాధార మని తెలిసికొనవలయును. అందు మొట్టమొదట సర్వానుభవసిద్ధంబును ప్రత్యక్షంబును సుఖముగ బుద్ధికి గోచర మగునదియు నగుజాగ్రదవస్థనే కైకొని యీవిషయము (జ్ఞాననిత్యత్వమును) చూపుచున్నాఁడు:—

శ్లో. శబ్దస్పర్శాదయో వేద్యా వైచిత్ర్యాజ్జాగరే పృథక్,
తతో విభక్తా తత్సంవి దైకరూప్యాన్న భిద్యతే. 3

వ్యా. జీవబ్రహ్మణోరేకత్వలక్షణవిషయసంభావనాయ జీవస్య సత్యజ్ఞానాది రూపతాం వివక్షయిషురాదౌ జ్ఞానస్యాభేదప్రతిపాదనేన నిత్యత్వం సాధయతి—శబ్దస్పర్శాదయ ఇత్యాదినా. తత్ర తావత్స్వప్నవ్యవహారవతి జాగరే జ్ఞానస్యాభేదం సాధయతి—శబ్దేతి. జాగరే ఇంద్రియైరర్థోపలబ్ధి ర్జాగరితమిత్యుక్తలక్షణేఽవస్థావిశేషే వేద్యాః సంవిద్విషయభూతాః శబ్దస్పర్శాదయః ఆకాశాదిగుణత్వేన ప్రసిద్ధాస్తదాధారత్వేన ప్రసిద్ధా ఆకాశాదయశ్చ వైచిత్ర్యాత్పరస్పరం గన్ధర్వాదివైలక్షణ్యోపేతత్వాత్పృథక్ పరస్పరం భిద్యంతే తతః తేభ్యః విభక్తా బుద్ధ్యా వివేచితా తత్సంవిత్తేషాం శబ్దాదీనాం సంవిత్ జ్ఞానం ఐకరూప్యాత్సంవిదిత్యేకాకారేణావభాసమానత్వాద్గగనమివ న భిద్యతే. అత్రాయం ప్రయోగః. వివాదాధ్యాసితా సంవిత్స్వాభావికభేదశూన్యా ఉపాధిపరామర్శమంతరేణావిభావ్యమానభేదత్వాద్గగనవత్ శబ్దసంవిత్స్పర్శసంవిదో న భిద్యతే. సంవిత్త్వాత్స్పర్శసంవిద్వదితి ఏకస్యా ఏవ సంవిదో గగనస్యేవోపాధికభేదనానాభిన్నవ్యవహారోపపత్తౌ వాస్తవభేదకల్పనాయాం గౌరవం బాధకమన్వేయమ్.

టీ. జాగరే = జాగ్రదవస్థయందు, వేద్యాః - తెలియఁబడిన, శబ్దస్పర్శాదయః = శబ్దము స్పర్శము మొదలుగాఁగల, (శబ్దాదిగుణములును, వాని కాశ్రయ

ములగునాకాశాదిభూతములును, వానివలన జనించిన స్తంభకుడ్యాదులు న[illegible] వాః = పదార్థములు, వైచిత్ర్యాత్ = విరుద్ధధర్మములు కలిగియుండుటవలన, పరస్పరభిన్నములై యున్నవి. తత్సంవిత్ = ఆపదార్థములను గ్రహించు[illegible] మాత్రము, తతః = ఆపదార్థములనుండి (చూడఁబడుపదార్థములనుండి), [illegible] (చూచునదియగుటచే) వేఱుచేయఁబడినదై, (కంటికిని కంటిచేఁ జూడఁబ[illegible] మునకును సంబంధము లేనట్లు చూచువానికిని, చూడఁబడువానికిని సంబం[illegible] దని తాత్పర్యము.) ఐకరూప్యాత్ = తనయేకస్వరూపమునుండి, న భి[illegible] భిన్నము కాదు.

తా. ఇంద్రియములచేఁ బదార్థములను గ్రహించుట గలదో యది జాగ్రదవస్థ యనఁబడుచున్నది. ఈ అవస్థ మిగుల [illegible] ముగనే యున్నదికదా! దీనియందు మన మనేకపదార్థములను [illegible] ములను జూచుచున్నాము; "ఇది శబ్దము. ఇది స్పర్శము. ఇది [illegible] శము. ఇది వాయువు. ఇది స్తంభము" అని వానిని పరస్పరభి[illegible] లనుగాఁ గూడ నెఱుంగుచున్నాము. వానియాకారములయం[illegible] గుణములయందును అనంతమగు భేదము కానవచ్చుచుండుట [illegible] పదార్థములయందు భేదము కలదు" అనుట యెంతయు యుక్త[illegible] ముగా ననుభవానుసారముగా నున్నది. ఈవిషయమున వర్తి[illegible] కారణములచే మనకుఁ బ్రమాద మేమియు లేదు. ఇఁకను బ్రమా[illegible] మునుగూర్చి కొంత చెప్పవలసి యున్నది. మనము పదార్థజ్ఞానస్వ[illegible] మును గూడ నిట్టిభేదములు కలదానినిగా నే తలంచుచున్నాము. [illegible] భిన్నము లగు రెండుపదార్థములను గ్రహించినప్పుడు పదార్థములతో బాటు జ్ఞానమునకుఁగూడ భేదము కలదని యనుకొనుచున్నాము శబ్ద[illegible] మునకంటె స్పర్శజ్ఞానము భిన్నమని భ్రాంతి నొందుచున్నాము. ఇ[illegible] మన ప్రమాదము. ఇదియే జీవునియథార్థస్వరూపము తెలియకుండుట[illegible] కారణము. ఇదియే మఱల మఱల సంసారదుఃఖము ననుభవించుటకు మూలకారణము.

వి. కొంచెము విచారించినచో మీతలంపు భ్రాంతియని తెలియకపోదు. [illegible] ములకు భేదము కలదను విషయము సర్వప్రమాణసిద్ధమైయున్నది. దీనికి పదా[illegible] యందు గానవచ్చు ఆకారాదిభేదములే కదా కారణము. ఇట్టికారణము ఆజ్ఞా[illegible]

విషయమున లేదు. శబ్దజ్ఞానమైనను స్పర్శజ్ఞానమైనను ఘటజ్ఞానమైనను పటజ్ఞానమైనను జ్ఞానమే. ఒకజ్ఞానమునకు నేది స్వరూపమో యేది కార్యమో రెండవదానికిఁగూడ నదియే స్వరూపము. అదియే కార్యము. జ్ఞానము లన్నియుఁ జైతన్యాత్మకములే. అవి తమకు గోచరములగువాని గ్రహించునవియే. ఇదియు సర్వానుభవసిద్ధమగు విషయమే. భ్రాంతివలన నొకవేళ నాజ్ఞానముల భిన్నములనుగా భావించుచున్నను స్వరూపవిచారము చేయునప్పుడు పైనిర్ణయము నెవ్వఁడును నిరాకరింప సాహసింపఁడు. వస్తుస్వరూప మట్టిదై యుండ దీనికి విరుద్ధముగా భేదమును భావించుట భ్రాంతి యనుటలో సంశయమేమి? మఱియొకవిశేషము. చూచెడువాఁడు పదార్థమునకంటెఁ జూచుపదార్థము భిన్నముగా నుండి తీరవలయుననుట నియమము. మనము స్తంభమును జూచునపుడు దానికంటె వేఱుగనే యున్నామనుట నిస్సంశయ మగు విషయమే కదా! వ్రేలు తనయగ్రమును తాను స్పృశింపలేనట్లు ఖడ్గము తనయంచును తాను కోసికొనలేనట్లు ఏపదార్థముగాని తన్ను తాను చూచికొన నేరదనుటయు నపూర్వవిషయము కాదు. కావున చూచెడువాఁడు శబ్దాదులకంటె చూచుచున్న జ్ఞానము అవశ్యముగా భిన్నమై తీరవలయును. ఇట్లుండ పదార్థభేదమువలన జ్ఞానమునకు భేదము కలుగుట ఎట్లు? ఈవిధముగా స్వరూపముచేతఁగాని కార్యముచేతఁగాని స్వభావముచేతఁగాని సాధింపఁబడుటకు వీలులేనిభేదము లున్నట్లు తలంచుట భ్రాంతిగాక మఱియేమగును? కావున నీభ్రాంతిని వదలి "పదార్థములు భిన్నములైనను జ్ఞానము ఏకరూపమే" యని నిశ్చయింపవలయును. ఎన్నిపదార్థములఁ జూచినను కన్నొక్కటిగనే యుండవచ్చుననుటలో వివాదము లేదుకదా! ఈకారణమువలన జాగ్రదనుభవము విచారదృష్టి గలవారికి జ్ఞానముయొక్క ఏకరూపత్వమును విస్పష్టముగాఁ జూపుచున్నదనుటలో సంశయ మింతయైనను లేదు.

ఇది యంతయు యథార్థమే యని తోఁచుచున్నను ప్రత్యక్షానుభవానుసారముగా మఱియొకవిధముగాఁ గూడ నిర్ణయింపవచ్చును. పదార్థభేదమును వలెనే జ్ఞానభేదమునుగూడఁ గల్పింపవచ్చును. "మీరు చూచినది యనుమానము; మేము చూచినది ప్రత్యక్షము కదా" అనియెద వేమో వినుము. ప్రత్యక్షము భ్రాంతిగాఁగూడ నుండుననుటకు వీలు కలిగియుండ, దాని నాధారము చేసి లేనిదానిని కల్పింప నేల సాహసింపవలయును? జ్ఞాన మొక్కటియే యనుటకంటె (జ్ఞానము లనేకములు) అని వాని భేదమును సాధింపఁజూచుట భారమగును కదా. రజ్జుసర్పజ్ఞానము మొదలగునవి భ్రాంతులే యయ్యును ప్రత్యక్షములే యగుచున్నవి కదా. మీయనుమానముకూడ నిట్టిదియే కావచ్చును అనియెదవేమొ వినుము. మాయనుమానము మీప్రత్యక్షమువలె

స్వతంత్రముగా విషయనిర్ణయమును చేయుట లేదు. వేదతాత్పర్యమును మాత్రమే యనువాదము చేయుచున్నది. తత్త్వమసి "నీవే బ్రహ్మమే నీవు" అను మొదలగు వాక్యములచే శ్రుతి జీవబ్రహ్మైక్యమును బోధింపుచున్నది. ఆయైక్యము స్వరూపైక్యము లేకున్న సంభవింపనేరదుకదా. ఈకారణమువల్ల శబ్దప్రమాణ మంగీకరింపఁబడునంతవఱకు మాయనుమానము భ్రాంతిరూపము కానేరదు. కావున నెట్లు చూచినను పదార్థములయం దెన్ని భేదములున్నను జ్ఞానమునకు భేదముకలుగదు. విచారము లేకపోవుటయే కాని మేము నిర్ణయించినవిషయముగూడ వాస్తవస్థితిలోఁ బ్రత్యక్షగోచరమే కాని యనుమానసాధ్యము కాదు. అనుమానసాధ్యమే యని పట్టుపట్టినను దానికిని (ఆయనుమానమునకును) ప్రత్యక్షసహాయము కావలసియే యుండును, కావున నాప్రత్యక్షమునకును మీరు చూపినప్రత్యక్షమునకును విరోధ ముండు ననుటలో సంశయము లేదు. ఈప్రత్యక్షము అనుమానమూలము జ్ఞానముయొక్క యభేదమును సాధించును. మీప్రత్యక్షము భేదమును సాధించును. సమానబలమునకు విరోధము కలిగినప్పుడెయ్యది బహుప్రమాణముల కనుకూలమై యుండునో యెయ్యది ప్రమాణాంతరముచే బాధింపఁబడకుండునో దానినేకదా విచారపరాయణులు గ్రహింపవలయును. ఈకారణమువలనఁ బ్రత్యక్షాంతరముచేతనే బాధనొందునది యగుటచే మీప్రత్యక్షము ఆదరణీయముకాదు. శబ్దప్రమాణమునకు ననుకూలమైనది యగుటచే మాయనుమానంబును దాని కాధారమగు ప్రత్యక్షంబును మాత్రమే ప్రమాణములు. కావున జాగ్రదవస్థయందుఁ జూడఁబడు పదార్థము లెన్ని యున్నను వానికంటె భిన్నమగుటచే చూచుజ్ఞానము మాత్ర మొక్కటియే. దానిస్వరూపమునందు భేదము లేదని ఇదివఱకే నిరూపించి యున్నాముకదా.

అవ. ఇట్లు జాగ్రదవస్థయందు జ్ఞానముయొక్క యేకత్వమును సాధించి స్వప్నావస్థయందును ఈన్యాయమునే అతిదేశించుచున్నాఁడు:—

శ్లో. తథా స్వప్నేఽత్ర వేద్యం తు న స్థిరం జాగరే స్థిరం,
తద్భేదోఽతస్తయోః సంవిదేకరూపా న భిద్యతే. 4

వ్యా. ఉక్తన్యాయంస్వప్నేఽప్యతిదిశతి—తథేతి. యథాజాగరే వైచిత్ర్యాద్విషయాణాం భేదః ఐకరూప్యాత్సంవిదోఽభేదశ్చ తథా తేనైవప్రకారేణ స్వప్నే కరణేషూపసంహృతేషు జాగరితసంస్కారజః ప్రత్యయః సవిషయః స్వప్న ఇత్యుక్తలక్షణాయాం స్వప్నావస్థాయామపి విషయా ఏవ భిన్నా న సంవిదితి. ననుయదిస్వప్నజాగరయోరేకాకారతా విషయతత్సంవిదోర్భేదాభేదాభ్యాం తర్హి స్వప్నో జాగర ఇతి భేదవ్యవహారః కిన్నిమిత్తక ఇత్యాశంక్యాహ—అత్రవేద్యంత్వితి. అత్రస్వప్నే వేద్యం పరిదృశ్యమానం వస్తు

జాతం న స్థిరం న స్థాయి. ప్రతీతిమాత్రశరీరత్వాత్. జాగరే తు పరిదృశ్యమానం వస్తు జాతం స్థిరం స్థాయి. కాలాంతరేఽపి ద్రష్టుం యోగ్యత్వాదతః స్థిరాస్థిరవిషయత్వలక్షణ వైలక్షణ్యాత్తద్భేద స్తయోః స్వప్నజాగరయోర్భేద ఇత్యర్థః. నను స్వప్నజాగరయోర్భేద శ్చేత్తత్సంవిదోరపి భేదః స్యాత్ ఇత్యాశంక్యాహ—తయోరితి. ఏకరూపేతి హేతు గర్భవిశేషణమ్.

టీ. తథా=ఆవిధముగానె (జాగ్రదవస్థయందువలెనె), స్వప్నే = స్వప్నావస్థ యందును, వేద్యం=తెలిసికొనవలయును (జాగ్రదవస్థయందుఁ బదార్థము లెన్నియున్నను వానిని చూచుజ్ఞానమునకు భేదము లేనట్లు స్వప్నావస్థయందును పదార్థము లెన్ని యైనను జ్ఞానమునకు భేదము లేదని గ్రహింపవలయు ననుట). అత్ర=ఈస్వప్నావస్థ యందు, వేద్యం తు=తెలిసికొనఁబడుపదార్థమైతే, న స్థిరం=స్థిరమయినది కాదు (సంకల్ప మునకు మాత్రమే గోచర మగుటవలనను, సంకల్పమే స్వరూపముగా కలిగియుండుట వలనను మఱునాఁడు గానవచ్చునది కాదనుట). జాగరే = జాగ్రదవస్థయం దన్ననో, స్థిరం=స్థిరమైనది (మఱునాఁటికిఁగూడఁ గానఁబడునది యనుట). అతః = ఈకారణము వలన (పదార్థములలోని స్వభావభేదములవలన), తద్భేతః-తత్ = ఆ స్వప్నజాగ్రదవస్థ లకు, భేదః=భేదము కలిగినది. తయోః=ఆ స్వప్నజాగ్రత్తలయొక్క (స్వప్నజాగ్రత్తలను గ్రహించు), సంవిత్=జ్ఞానము, ఏకరూపా=ఏకస్వరూపముగలది యగుటచే, న భిద్యతే= పరస్పరము భిన్నము కాదు.

తా. చూడఁబడుపదార్థములకంటెఁ జూచునట్టిజ్ఞానము భిన్నము కావలయు ననియు, దానిస్వరూపస్వభావములకు భేదము గానరాకపో వుటచే నది యేకమే యనియు పదార్థములకు మాత్రమే భేదము కల దనియు, నాభేదముతో జ్ఞానమునకు సంబంధ ముండ దనియు సవిమర్శ ముగఁ బూర్వశ్లోకమున వివరించి యున్నాము. ఈసిద్ధాంతము జాగ్ర దాద్యవస్థలు మూఁడింటిలో దేనిని బట్టి చూచినను సరిపడును. సుషు ప్త్యవస్థవిషయ మటుండనిండు. జాగ్రత్స్వప్నములు మాత్రము సమాన ములే. ఈరెండవస్థలయందును అనేకపదార్థములు పరస్పరభిన్నములగు స్వరూపములతోఁ గానవచ్చుచున్నవి యనుట యనుభవసిద్ధమేకదా! కావున జాగ్రదవస్థయందువలెనే స్వప్నావస్థయందును పదార్థములు మాత్రమే భిన్నములుగాని జ్ఞానము భిన్నము కాదని నిర్వివాదముగా గ్రహింపవచ్చును.

వి. “ఇట్లు చెప్పినచో నిది స్వప్నావస్థ. ఇది జాగ్రదవస్థ” అను భేదవ్యవహార మేమికారణమునఁ గలుగును? దృశ్యపదార్థములకును ద్రష్ట యగుజ్ఞానమునకును స్వభావ మొక్కటియే కదా! “జాగ్రదవస్థయందును పదార్థములు మాత్రమే భిన్నములు; స్వప్నావస్థయందును బదార్థములే భిన్నములు. జాగ్రదవస్థయందును జ్ఞానము ఏక రూపము; స్వప్నావస్థయందు నది యట్టిదియే కదా!” అనియెదవేమొ వినుము. సమస్తేంద్రియములు నుపసంహరింపఁబడినప్పుడు కేవలమనస్సుచే జాగ్రదవస్థయందలిసంస్కారములవలనఁ బదార్థముల నెదుట నున్నట్లు భావించుటయే స్వప్నము. ఇదియె కల. ఈ కలయందలిపదార్థములకు సంకల్పమే స్వరూపము. ఏకాంతముననుండి తత్పరుఁడై యేదేని యొకపదార్థమును ధ్యానించుచుండిన నది యెదుర నిలచినట్లు తోఁచుటయు చిత్త మన్యాయత్తమైనచో నది యడంగుటయు బహుజనులకు ననుభవములో నున్న విషయమే. స్తంభకుడ్యాదిపదార్థము లట్టివి కా వనుటయు చిత్త మెట్లున్నను వానికి నాశము లేదనుటయుఁ గూడఁ బ్రత్యక్షమే. ఈయనుభవములనుబట్టి చూచిన స్తంభాది జాగ్రత్పదార్థములయొక్క స్వరూపములకును స్వప్నపదార్థములయొక్క స్వరూపములకును భేద ముండవలయు నని తోఁచుచున్నది. రెండింటియాకారములు నొక్కటియే యైన రెండు నొక్కవిధముగానే యుండవలసివచ్చును కదా! కావున స్వప్నమునందలి పదార్థము లస్థిరములు. వానిని కాలాంతరమునందుఁ జూచుటకు వీలులేదు. ఒకనాఁటి కలయందుఁ గలిగిన సంకల్పమే మఱియొకనాఁడును కలుగవచ్చు నని సాధించినను సంకల్పములు క్షణికము లగుటచే నప్పటి కప్పుడు క్రొత్తపదార్థము తోఁచుచున్నది యనియే చెప్పవలయునుగాని మొట్టమొదటి పదార్థమే యంతవఱకు నిలచియున్నది యనుటకు వీలు లేదు కదా! ఇఁక జాగ్రదవస్థయందలి పదార్థము లన్ననో స్థిరములు. ఎప్పుడు చూచినను కానవచ్చునవి; కొంతకాలమువఱకు నిలచియుండునవి; ఈవిధముగ పదార్థస్వభావములు భిన్నములగుటచే జాగ్రత్స్వప్నావస్థలకు భేదవ్యవహారము కలిగినది. పదార్థములయందు మాత్రమే పరస్పరభేదము కలదు. అనునంశము మాత్రము రెండవస్థలయందును సమానమే యైనను నిప్పుడు బాధ లేదు కదా! పదార్థములు మాత్ర మట్టివే యయినను వానియందు స్థిరత్వాస్థిరత్వము లనుభేదము కలదు. అని చెప్పవచ్చు ననుటలో వివాదము లేదు కదా! జ్ఞానము మాత్రము ఏకస్వభావము కలదియే యైనను అంతమాత్రమున నవస్థలకు నైక్యము సంభవింప నక్కరలేదు. ఇంచుకంత భేద మున్నను నది భేదవ్యవహారమునకు చాలును కదా!

“ఇట్లయిన జ్ఞానము అవస్థాభేదము నాశ్రయించి భిన్నము కావలయును. ఏ యవస్థకు నాయవస్థయందు జ్ఞానము ఏకరూపమే యైనను జాగ్రజ్జ్ఞానము స్వప్నజ్ఞానము

వనిమైనను భేదము కలిగి తీరవలయును” అనియెదవేమొ అట్లును బనిలేదు. అవస్థలెన్ని తీరుల మారినను జ్ఞాన మొక్కటియే కావచ్చును. జ్ఞానమునకు రూపభేదము కలుగనేరదని యిదివరకే వివరించియున్నాము. జాగ్రజ్జ్ఞానమైనను స్వప్నజ్ఞానమైనను జ్ఞానమేకదా! కావున జ్ఞానమునకు నెట్లును భేదము సంభవింపదు. మఱియు రాత్రి యీపాన్పుపై పవ్వళించి నిదురించితిని. చెన్నపట్టణమున విహరించినట్లు కల గాంచితిని. మఱల మేల్కొనునప్పటికి మీ రెదుట నున్నారు అనుమొదలగు వ్యవహారములు సర్వానుభవసిద్ధములు. వీనినిబట్టి చూచిన జాగ్రత్స్వప్నావస్థలు రెండు నొక్కద్రష్టకే గోచరములగుచున్నట్లు తెలియవచ్చుచున్నది. ద్రష్టయు జ్ఞానమే యనుటలో వివాదము లేదు. ద్రష్టకును దృశ్యమునకును సంబంధ ముండదనుటయు పృథముగ నిరూపింపఁబడెను. కావున జాగ్రత్స్వప్నములఁజూచుటయు పరస్పరభిన్నపదార్థములఁ జూచినంతమాత్రమే కాని యధికము కాదు. కావున పదార్థములకు భేద మున్నను జ్ఞానమునకు భేదము లేనట్లు ప్రస్తుతసందర్భమునఁ గూడ జాగ్రత్స్వప్నములకు భేద మున్నను జ్ఞానమునకు భేదములేదు. కావున నీరెండవస్థలయందును జ్ఞాన మొక్కటియే.

అవ. ఈవిధముగ జాగ్రత్స్వప్నావస్థలయందు జ్ఞాన మొక్కటియే యని సాధించి సుషుప్త్యవస్థయందు నిర్విషయ మిట్టిదియే (జ్ఞాన మేకరూప మైనదియే) యని స్థాపింపఁబోవుచు మొట్టమొదట సుషుప్త్యవస్థయందు జ్ఞానము కలదా? లేదా? యను సంశయమును నివారింపుచున్నాఁడు:—

శ్లో. సుప్తోత్థితస్య సౌషుప్తతమోబోధో భవేత్స్మృతిః,
సా చాఽవబుద్ధవిషయాఽవబుద్ధం తత్తదా తతః 5

వ్యా. ఏవమవస్థాద్వయే జ్ఞానస్యైకత్వం; ప్రసాధ్య సుషుప్తికాలీనస్యాపి తస్య తేనైక్యప్రసాధనాయ తత్ర తావత్ జ్ఞానం సాధయతి—సుప్తేతి. పూర్వం సుప్తః పశ్చాదుత్థితః సుప్తోత్థితః. సుప్తం సుషుప్తిః తస్మాదుత్థిత ఇతి వా. తస్య సౌషుప్తతమోబోధః సుషుప్తికాలీనస్య తమసోఽజ్ఞానస్య యో బోధో జ్ఞానమాస్సి న కించిదవేదిషమితి, సా స్మృతిరేవ భవేన్నానుభవః. తత్కారణస్యేంద్రియసన్నికర్షవ్యాప్తిలింగాదేరభావాదితి భావః. తతః కిం తత్రాహ—సా చేతి. సా చ స్మృతిరవబుద్ధవిషయా అవబుద్ధోఽనుభూతో విషయో యస్యాః సా తథోక్తా. యా స్మృతిః సాఽనుభవపూర్వికేతి వ్యాప్తిర్లోకే దృష్టేతి భావః. తతోఽపి కిం తత్రాహ—అవబుద్ధమితి. తత్తస్మాత్ కారణాత్తత్సౌషుప్తం తమస్తదా సుషుప్తౌ అవబుద్ధం అనుభూతమిత్యభ్యుపగంతవ్యం. అత్రాయం ప్రయోగః: విమతం న కించిదవేదిషమితి జ్ఞానం అనుభవపూర్వకం భవితుమర్హతి స్మృతిత్వాత్సా

టీ. సుప్తోత్థితస్య-సుప్త=నిదురనుండి; లేక నిద్రించి, ఉత్థితస్య = మేల్కొనిన వానికి, సౌషుప్త...బోధః-సౌషుప్త = సుషుప్తిసమయమునందలి, తమః = అజ్ఞానము యొక్క (ఏమియుఁ దెలియలేదనువిషయముయొక్క), బోధః=జ్ఞానము (నిదురయందు నే నేమియు నెఱుంగను అనుజ్ఞానము). [యః = ఏది కలదో], [సా = అది], స్మృతిః=స్మరించుటయే(ఒకమాఱనుభవింపఁబడినవిషయమును జ్ఞప్తికిఁ దెచ్చుకొనుటయె), భవేత్=అగును. (సుషుప్తియందలియజ్ఞానము మెలఁకువయందు కానవచ్చుట లేదు కావున దానినిగూర్చి కలుగుజ్ఞానము అనుభవరూపమైనది. [అనుభవములనఁగా ప్రత్యక్షాదులు] కానేర వనుట). సా చ=ఆస్మృతియు, అవబుద్ధవిషయా-అవబుద్ధ = అనుభవింపఁబడిన, విషయా=అజ్ఞానముకలది (భవేత్ = కావలయును). (సుషుప్తికాలమున నజ్ఞానము ననుభవింపకుండిన దానినిగూర్చిన యీస్మృతి కలుగనేర దనుట). తత్=ఆకారణమువలన, తదా=ఆసుషుప్త్యవస్థయందు, తమః = అజ్ఞానము, అవబుద్ధం=అనుభవింపఁబడినది (జ్ఞానమునకు గోచరమైనది) (భవేత్ = అగును.)

తా. ఇఁక మూఁడవది యగుసుషుప్త్యవస్థనుగూర్చి కొంత విచారింపవలసి యున్నది. స్థూలదృష్టితోఁ జూచిన నాయవస్థయందు విషయానుభవము లేకపోవుటచే నందు జ్ఞానము కలదో లేదో యని సంశయము జనింపుచున్నది. విచారించినచో నీసంశయమునకు నవకాశమే దొఱకదు. నిదురనుండి మేలొ్కంచినపుడు "నాకు నిదురలో నేమియుఁ దెలియ లేదు"అని వ్యవహరించుట సర్వసామాన్యముగ ననుభవములో నున్నవిషయమే. ఈవ్యవహారము విమర్శించి చూచిన సుషుప్త్యవస్థయందును గ్రహించువాఁ డొకఁ డున్నాఁ డనుట విశదమగుచున్నది. ఎట్లనిన—

వి. అనుభవ మనియు స్మృతి యనియు జ్ఞానము ద్వివిధము. అనుభవములు ప్రత్యక్షాదులు. ఇంద్రియములతో విషయములను గ్రహించుట గుఱుతుచేతఁగాని పోలికచేతఁగాని పదార్థముల నూహించుట, పరునియుపదేశముచే నొకవిషయమును నిర్ణయించుట యను నీ మొదలగునవి యనుభవములు. ఇట్టియనుభవములవలన జనించి చిత్తమునందు దృఢమై యున్నసంస్కారము కాలాంతరమున సంకల్పరూపమై ప్రకటమగుట స్మృతి. ప్రత్యక్షాదులచే గ్రహింపఁబడినవిషయమును తగినసమయమున జ్ఞప్తికిఁ దెచ్చుకొనుటయే స్మృతి యని తెలిసికొనవలయును. వ్యవహారము లన్నియు జ్ఞానలాభములే యగుటచే ప్రతివ్యవహారంబును (ఈయనుభవస్మృతులలోః) నెందేని యేకీ

భవింపవలయును. ప్రస్తుతవ్యవహారము దేనిలో నేకీభవించెనని కొంచెము విచారింతము. అనుభవమునకు నింద్రియవిషయసంయోగమయినను గుఱుతయినను పరోపదేశమయిన నుండవలయును కదా! ప్రస్తుతవ్యవహారమును విమర్శించిన నిట్టి వేవియు లేవనుట స్పష్టమే. "నాకు నిదురలో నేమియుం దెలియకుండెను" అనువాక్యమునకు "నిదుర యందలి అజ్ఞానమును నే నెఱుంగుదును" అనియె కదా యర్థము; "నేను కలలో పదార్థము లెవ్వియుఁ గానలేదు—అనఁగా పదార్థములవిషయమున నజ్ఞానము కలదు. దానిని నేను చూచుచున్నాను" అనియె కదా తాత్పర్యము. ఇట్లగుటచే వ్యవహరించు కాలమున నాఅజ్ఞానము ఎదుట లేదు; దాని నూహించుటకు గుఱుతుగాని సుషుప్త్య వస్థలో నజ్ఞాన ముండును అనుపరోపదేశము కాని లేదు. పరోపదేశమువలన కలిగిన వ్యవహార మైనచో సుషుప్త్యవస్థయం దజ్ఞాన ముండును అని మాత్రమే కదా యుండ వలయును. ఈకారణమువలన ప్రస్తుతవ్యవహార మనుభవములలోఁ జేరలేదు. ఇఁక దీనిని స్మృతి యని మాత్రమే చెప్పవలసియున్నది. స్మృతి యైన దానికిఁ బూర్వమున నను భవ మొక్కటి యుండి తీరవలయు నని యిదివఱకే నిరూపించి యున్నాము. ఈవిష యము లోకసిద్ధముగఁ గూడ నున్నది. కావున కొంచెము విచారించినచో సుషుప్త్య వస్థయందుఁ గూడ నప్పటిఅజ్ఞానమును ప్రత్యక్షముగ ననుభవించుచు (చూచుచు) జ్ఞాన మున్నది యని యంగీకరించి తీరవలసి వచ్చుచున్నది. ఇట్టియనుభవము నంగీకరించినచో నాయనుభవమువలనఁ బ్రస్తుతస్మృతి కలిగె ననవచ్చును. లేకున్నఁ గారణము లేకయే కార్యము జనించె ననవలసివచ్చుటచే సర్వప్రమాణములకును నిరర్థకత్వము కలుగును కదా! కావున సూక్ష్మదృష్టిచే విచారించిన సుషుప్త్యవస్థయందును జ్ఞానము కలదు; అది యింద్రియాదిసర్వపదార్థములను తనయందు లీనము చేసికొనియున్న యవిద్యను (ఇదియె అజ్ఞానము) చూచుచుండును. వ్యవహారవాక్యార్థమును విమర్శించినప్పుడె యీ విషయము స్పష్ట మయ్యెనుకదా! మఱియును సుషుప్త్యవస్థలో నేదియు లేదు అని సాధింపఁజూచినను మాసిద్ధాంతమునకు భంగము రాదు. కలదనుటకుఁగాని లే దనుటకుఁ గాని సాక్షియొక్కఁ డుండి తీరవలయు ననుట నిర్వివాదాంశము. చూచువాఁడేకదా! యెదుట పదార్థ మున్నపుడు "ఇది యిచ్చట నున్నది" యనియును, లేనప్పుడు "ఇది యిచ్చట లేదు" అనియును చెప్పఁగలఁడు. కావున నెట్లు చెప్పఁజూచినను సాక్షి నంగీక రింపక తప్పదు. జాగ్రత్స్వప్నములయందువలెనే సుషుప్త్యవస్థయందును సాక్షి కలఁడు. జాగ్రత్స్వప్నములయందు పదార్థములను చూచును; సుషుప్తియందు వాని యభావమును చూచును. సాక్షియే జ్ఞానము. కావున నిర్వివాదముగ సుషుప్త్యవస్థ

అవ. ఇట్లు సుషుప్త్యవస్థయందు జ్ఞానము కలదని నిరూపించి "ఆ జ్ఞానముకూడ జాగ్రత్స్వప్నజ్ఞానములకంటె భిన్నము కాదు" అని నిరూపించుచున్నాఁడు:—

శ్లో. స బోధో విషయా ద్భిన్నో న బోధా త్స్వప్నబోధవత్

వ్యా. తస్యానుభవస్యస్వవిషయాదజ్ఞానాద్భేదం బోధాంతరాదభేదం చాహ:— సబోధ ఇతి. స బోధః సౌషుప్తాజ్ఞానానుభవః విషయా దజ్ఞానాద్భిన్నః పృథగ్భవితు మర్హతి. బోధత్వాద్ఘటబోధవత్. బోధాంతరాన్న భిద్యతే. బోధత్వా త్స్వప్నబోధవత్. ఫలితం కథయన్నుక్తన్యాయమన్యత్రాప్యతిదిశతి—ఏవమిత్యాదినా. స్థానత్రయేఽపి ఏకదినవర్తిని జాగ్రదాద్యవస్థాత్రయేఽపి సంవిదేకైవ. సర్వం వాక్యం సావధారణమితి న్యాయాత్ తద్వద్దినాంతర ఇతి.

టీ. సః=ఆ (అజ్ఞానానుభవరూపమైన), బోధః = జ్ఞానము (సుషుప్తిసాక్షి యగు జ్ఞానము), విషయాత్ = తనకుగోచర మగునజ్ఞానమునకంటె, భిన్నః=వేఱై యుండును. (సాక్షియగుటచే దృశ్యమునకంటె భిన్న మగు ననుట). స్వప్నబోధవత్ = స్వప్నమునందలిజ్ఞానమువలె, బోధాత్ = మఱియొకజ్ఞానమునుండి, న [భిన్నః] = వేఱైనది కానేరదు (జ్ఞానముల కన్నింటికిని స్వరూపస్వభావము లొక్కటియే కదా యనుట).

తా. ఈవిధముగ సుషుప్త్యవస్థయందు జ్ఞానము కల దనుట సిద్ధాంత మయ్యెను. కావున నదియు జాగ్రత్స్వప్నజ్ఞానములకంటె భిన్నము కానేరదు ఆజ్ఞానములు తమచే చూడఁబడుపదార్థములకంటె మాత్రమే భిన్నము లైనట్లు ఇదియు (సుషుప్త్యవస్థయందలిజ్ఞానంబును) తనచే గ్రహింపఁ బడునజ్ఞానముకంటె మాత్రమే భిన్నమగును; అవి (ఆజ్ఞానములు) తమలో భిన్నములుకాన నిదియు వానికంటె భిన్నము కానేరదు. అన్నియు జ్ఞానములే కదా!

అవ. జ్ఞానమునందు భేదము లేదని నిరూపించి యిప్పుడు దానికి ఫలభూతమగు జ్ఞాననిత్యత్వమును సాధించుచున్నాఁడు:—

శ్లో. ఏవం స్థానత్రయేఽప్యేకా సంవి త్తద్వ ద్దినాంతరే. 6
మాసాబ్దయుగకల్పేషు గతాగమ్యే ష్వనేకధా,
నోదేతి నాస్తమే త్యేకా సంవి దేషా స్వయంప్రభా. 7

వ్యా. యథైకస్మిన్దివసేఽవస్థాత్రయేఽపి జ్ఞానస్యాభేదః ఏవమన్యస్మిన్నపి దివసేఽనేకధాఽనేక ప్రకారేణ గతాగమ్యేష్వతీతాగామిషు మాసేషు చైత్రాదిషు,

అబ్దేషు ప్రభవాదిషు, యుగేషు కృతాదిషు, కల్పేషు బ్రహ్మాదిషు చ జ్ఞానస్యాభేద ఏవే త్యర్థః. సంవిద ఏకత్వసమర్థనే ఫలితమాహ:—నోదేతీతి. యతః సంవిదేకాఽతో నోదేతి నోత్పద్యతే. నాస్తమేతి న వినశ్యతి చ. అసాక్షికయోరుత్పత్తివినాశయోరసిద్ధేః స్వో. త్పత్తివినాశయోస్తయైవ సంవిదా గ్రహీతుమశక్యత్వాత్సంవిదన్తరాభావాచ్చేతి భావః. నను సంవిదన్తరాభావే గ్రాహకాభావాదస్యా అప్యభావే జగదాంధ్యం ప్రసజ్యేతేత్యత ఆహ:—ఏషేతి. అత్రాయం ప్రయోగః. సంవిత్స్వయంప్రకాశా అవేద్యత్వే సత్యపరోక్షత్వాద్వ్యతిరేకేణ ఘటవత్. న చాయం విశేషణాసిద్ధో హేతుః సంవిదః స్వసంవేద్యత్వే కర్మకర్తృత్వవిరోధాత్పరవేద్యత్వేఽనవస్థానాదతః స్వప్రకాశత్వేన భాసమానాయాః సంవిదః సర్వావభాసకత్వసంభవాన్న జగదాంధ్యప్రసంగ ఇతి భావః.

టీ. ఏవం=ఇట్లు విచారించిన, స్థానత్రయే అపి=మూఁడవస్థలయందును, సంవిత్ = జ్ఞానము, ఏకా = ఒక్కటియె (సర్వం వాక్యం సావధారణం = "వాక్యములన్నియు నవధారణముతోఁ [నిశ్చయమును సూచించు ఏవశబ్దముతోఁ] గూడినవియె" అను లోకన్యాయము ననుసరించి యీవిధముగ నర్థము చెప్పఁబడెను). తద్వత్ = అట్లె, దినాంతరే = మఱియొకదినమునందును గ్రహింపవలయును. అనేకధా = అనేకవిధములుగా, గతాగమ్యేషు - గత = కడచిపోయినట్టియు, ఆగమ్యేషు=రాఁబోవునట్టియు, మాస...కల్పేషు-మాస=నెలలయందును, అబ్ద = సంవత్సరములయందును, యుగ = యుగములయందును, కల్పేషు = కల్పములయందును, [తద్వత్] సంవిత్ = జ్ఞానము, ఏకా=ఒక్కటియే. ఏషా=ఈజ్ఞానము, న ఉదేతి = ఉదయింపదు (ఒకప్పుడు పుట్టునది కా దనుట.) న అస్తం ఏతి=అస్తమింపదు (నశింపదు). స్వయంప్రభా=తనంతటఁ దానే ప్రకాశించును.

తా. పై చేసిననిరూపణవలన "ఒక్కదినమున నున్న మూఁడవస్థల యందును జ్ఞానమునకు భేదము లేదు" అనుట స్పష్టమైనది కదా! ఈ సిద్ధాంతమును విమర్శించిన నొకదినమునందువలెనే మఱియొకదినము నందును జ్ఞానమునకు భేద ముండ దనుట నిస్సంశయముగ స్పష్ట మగును. ఇట్లే విచారించినచో నెన్ని దినములు గడచినను మాసములు పోయినను సంవత్సరము లతిక్రమించినను యుగములు చెల్లినను కల్పములు గడచినను జ్ఞానముమాత్ర మొక్కటియే యనుటలో వివాద ముండదు. భవిష్యత్కాలమున నెట్లో యట్లే భూతకాలమునందును ఎన్ని దినములకు ముందైనను, ఎన్ని మాసములకు పూర్వమునైనను,

ఎన్నిసంవత్సరములకు ముంగల నయినను, ఎన్నియుగములకుఁ బూర్వమున నయినను, ఎన్నికల్పములకు దిగువనైనను జ్ఞాన మొక్కటియే యగును. కావున నేదేదెట్లెట్లు మాఱినను జ్ఞానమునకు మార్పు లేదు.

"ఇట్లు చెప్పుట యుక్తము కాదు. ఇప్పుడు జ్ఞానమునకు నుత్పత్తివినాశములే లేవని చెప్పిన ట్లైనది. ఇట్టి పదార్థ మొక్కటి కల దనుట ప్రత్యక్షవిరుద్ధము. అన్నిపదార్థములకు నుత్పత్తి కానవచ్చుచుండ నొక్కదానికి మాత్ర మేల లేకపోవును?" అని యెదవేమొ వినుము. అన్నిటికి నుత్పత్తి కలదనుట నిక్కమే కాని జ్ఞానమునకు మాత్రము లేదు. అది సర్వసాక్షి యని మున్నే వివరించి యున్నాము కదా ! సర్వసాక్షి యగువాఁ డుత్పత్తివినాశములకుఁ గూడ సాక్షిగ నుండవలయును. దృశ్యపదార్థములకంటెఁ బూర్వకాలమున నుండనివాఁడు వానిని చూడలేఁడు కదా ! కావున నీజ్ఞాన ముత్పత్తికంటెఁ బూర్వమున నుండవలయును. మఱియు నొకదానివినాశమును జూచువాఁ డావినాశమునకంటెఁ బిదప నుండిననే కాని "ఆపదార్థము నశించినది" అని చెప్ప నేరఁడు. కావున నీజ్ఞానము వినాశమునకంటె నావల కూడ నుండవలయును. ఇట్లైన దీనికి నుత్పత్తివినాశములు సంభవించుటకు నవకాశ మెక్కడిది? త్రికాలములయందు నేకరూపముతో నుండిననే కాని సాక్షిత్వము సంభవింపదు.

"ఇట్లు చెప్పనేల! ఈజ్ఞానము ప్రపంచమునకంటె ముందు జనించి ప్రపంచోత్పత్తిని చూడవచ్చును; వినాశమునకంటె నావల కొంతకాలము నిలచి, వినాశమును గ్రహింపవచ్చును" అనియెదవేమొ. అది సరికాదు. అప్పుడు జ్ఞానమునకుఁ గూడ నుత్పత్తివినాశము లుండునుగావున వానిని చూచుటకు మఱియొకసాక్షి కావలసివచ్చును. వానికిని నుత్పత్తివినాశము లుండునేని వానిని చూచుటకు మఱియొకసాక్షి యుండవలసివచ్చును. ఇట్లు వరుసగా సాక్షులను గ్రహింపఁబోయిన నెప్పటికిని ముగింపు కలుగదు. ఇది దోషము కదా ! మఱియు నుత్పత్తి గలపదార్థము లన్నియు నచేతనములనుట ప్రత్యక్షమై యున్నది. పంచభూతములు మొదలు మనయెదురఁ గానవచ్చు సర్వప్రపంచము లచేతనములుగనే యున్నవి. మనుష్యులు పశువులు మొదలగుభూతములు జనించుచుండుటయు చేతనులగుటయుఁ గానవచ్చుచున్నను, అచ్చట సూక్ష్మదృష్టితో విచారించిన నైసిద్ధాంతమే స్పష్టమగును. అచ్చట శుక్రశోణితపరిణామముచే జనించినది దేహమేకాని మఱియేదియుఁ గాదు. దేహ మచేతన మనుటలో నెవరికిని వివాదము లేదు కదా! కావున నుత్పత్తియుండినచో నాజ్ఞానము జ్ఞానమే కాకపోవలసి వచ్చును. ఇది సర్వానుభవవిరుద్ధముకదా! కావున జ్ఞాన మెప్పటికి నొక్కటియే. ఒకప్పుడును జనిం

వదు మఱియొకప్పుడును నశింపదు. సర్వసాక్షియై యెప్పటికి నేకరూపముతో ప్రకాశించుచుండును.

"ఇట్లు చెప్పిన మఱియొకదోషము వచ్చును. సాక్షి లేకున్న నేవిషయము గూడ సిద్ధింపదని మీరే యంగీకరించి యున్నారు. ఆయంగీకారమువలననే కదా! యుత్పత్తివినాశమూలమున జ్ఞాననిత్యత్వమును సాధించితిరి. మీమాట కిచ్చటనే భంగము కలిగినది. అన్నిటికి సాక్షి కావలసియున్న జ్ఞానమునకు మాత్ర మక్కఱ లేదా?" అనియెదవేమో వినుము. జ్ఞానమునకు నితరసాక్షి యుండుటకు వీలులేదు. ఉండవలయునని పట్టుపట్టిన నది చేతనమా? యచేతనమా? చేతనమైనను సమమా? హీనమా? అధికమా? యిం దేపక్షంబును యుక్తముకాదు. అచేతనము చేతనమును గ్రహించు ననుట హాస్యాస్పదము కదా! యిఁక చేతనము సమ మైనచో సమకాంతి గలదీపము రెండవ దీపమును ప్రకాశింపఁజేయలేనట్లు జ్ఞానమును ప్రకాశింపఁజేయ నేరదు; హీనమయినచో దానినిగూర్చి చెప్పవలసినపనియే లేదు. అధికమైనచో నొక్కదానికంటె నధికమైనది మఱియొక్కటి యుండ దానికంటె నధికమైనది వేఱొక్కటి మాత్ర మేల యుండ రాదు? అట్లుండుట నంగీకరింతు మేని సాక్షిపరంపరకు నంత మెన్నఁడో? ఈకారణము వలన సాక్షి యొక్కఁడే కలఁడని మాత్రమే యంగీకరించి తీరవలయును. లోకమున చేతనాచేతనములు రెండే కలవు గాని యితరములు లేవు. అందును స్వరూపాదిభేదములచే నచేతనములు భిన్నము లగును కాని చేతనములు కావని మున్నే పలుమాఱు వివరించియున్నాము. కావునఁ జేతనపదార్థ మొక్కటియే. అది నిత్యము. స్వయంప్రకాశము. దీపము తనంత వెలుఁగుచు చుట్టునున్న పదార్థములఁ బ్రకాశింపఁజేయునట్లు ఈజ్ఞానంబును తనంత తానే వెలుఁగుచు సర్వప్రపంచమును ప్రకాశింపఁజేయుచున్నది.

"ఇట్లు చెప్ప నేల? ఈజ్ఞానమును పరుఁడు గ్రహింపలేకున్నను తనంత తానే తెలిసికొనవచ్చును" అనియెదవేమో. అదియు సంభవింపదు. అప్పుడు తెలిసికొనుట యను క్రియకు తానే కర్త తానే కర్మ కావలసివచ్చును. ఇది విరుద్ధము. వ్రేలు తన యగ్రమును తాను స్పృశింపలేనట్లు ఖడ్గము తనయంచును తాను గోసికొనలేనట్లు ఏ పదార్థంబును తన్నుఁ దా నేమియు చేసికొన నేరదని తనకార్యమునకు తనను కర్మగా చేసికొన నేరదని యిదివఱకే సవిమర్శముగఁ జూపియున్నాము. వాఁడు తన్నుఁదాను ఖండించుకొనియెను అను మొదలగు ప్రయోగము లనేకములు గలవు. వీనికి గతి యేమి? అనియెదవేమో వినుము. శరీరమునకు నవయవములు కలవు. కావున నొకయవయవము చేయుకార్యమునకు మఱియొక యవయవము కర్మ కావచ్చును. జ్ఞానమున కన్ననో యెట్టి యవయవములు కాని క్రియలు కాని లేవు. కావున నవయవభేదము నాశ్రయించి

ప్రవర్తించు కర్మకర్తరి ప్రయోగము. "తన్ను తానే ఖండించుకొనియెను" అనువెం
లగు ప్రయోగములు ఈజ్ఞానవిషయమున కార్యసాధకములు కానేరవు. కావున నె
చూచినను సర్వసాక్షి యగునీజ్ఞానము స్వయముగఁగాని పరులచేతఁగాని యెఱుం
బడఁ దగినది కాదు. అపరోక్షమై (ఆత్మరూపమై) ప్రకాశించునది; నిత్యము.

అవ. జీవబ్రహ్మైక్యము నుపదేశించువాఁడు కావున మొట్టమొదట నీగ్రంథ
జీవుని సత్యజ్ఞానానందరూపునిగ సాధింపఁ దలంచుచున్నాఁడని మూఁడవశ్లోకముయొ
యవతారికయందు వివరించియున్నాము. ఇప్పటికి జ్ఞాననిత్యత్వము సయుక్తికమ
సాధింపఁబడెను. నిత్యత్వమనినను సత్యత్వమనిన నొక్కటియే. ఇఁక నీక్రిందిశ్లోకమ
జ్ఞానమునకు జీవునకుఁ గలసంబంధంబును, జీవుఁ డానందరూపుఁడగుటయు వివరిం
బడును:—

శ్లో. ఇయ మాత్మా పరానందః పరప్రేమాస్పదం యతః,
మా న భూవం హి భూయాస మితి ప్రేమాఽత్మ నీక్ష్యతే.

వ్యా. భవత్వేవం సంవిదో నిత్యత్వం స్వప్రకాశత్వం చ. తతః కిమిత్యత ఆ
ఇయమితి. అత్రాయంప్రయోగః. ఇయం సంవిదాత్మా భవితుమర్హతి. నిత్యత్వే
స్వప్రకాశత్వాద్యన్నైవం న త దేవం. యథా ఘట ఇతి ఆత్మనో నిత్యసంవిద్రూ
ప్రసాధనేన సత్యత్వ మపి సాధితం భవతి. నిత్యత్వాతిరిక్తసత్యత్వాభావాత్ నిత్య
సత్యత్వం. తద్యస్యాస్తి తన్నిత్యం సత్యమితి వాచస్పతిమిశ్రై రుక్తత్వా దితి భా
ఆత్మన ఆనందరూపత్వం సాధయతి. పరానంద ఇతి. ఆత్మేత్యనుషజ్యతే. పరశ్చాసా
నందశ్చేతి పరానందః నిరతిశయసుఖస్వరూప ఇత్యర్థః. తత్ర హేతుమాహ:—ప
యతో యస్మాత్కారణాత్పరస్య నిరుపాధికత్వేన నిరతిశయస్య ప్రేమ్ణః స్నే
ఆస్పదం విషయస్తస్మాదత్రేద మనుమానం ఆత్మా పరమానందరూపః పరప్రేమా
త్వాత్, యః పరమానందరూపో న భవతి నాసౌ పరప్రేమాస్పదం. యథా
తథా చాయం పరప్రేమాస్పదం న భవతీతి న. తస్మాత్పరమానందరూపో న భవతీ
నన్వాత్మని ధిఙ్మామితి ద్వేషస్యోపలభ్యమానత్వాత్ప్రేమాస్పదత్వమేవాసిద్ధం. కుత
ప్రేమాస్పదత్వ మిత్యాశంక్య తస్య దుఃఖసంబంధనిమిత్తకత్వేనాన్యథాసిద్ధత్వా త్తే
శ్చాత్మన్యనుభవసిద్ధత్వాన్నైవమితి పరిహరతి—మా న భూవమితి. హి యస్మాత్కా
దాత్మని విషయే మా న భూవ మహం మా భూవమితి న మమాసత్వం కదాపి మా
త్కింతు భూయాసమేవ సదా సత్వమేవ మమ భూయాదిత్యేవంవిధం ప్రేమ
సర్వైరనుభూయతే. అతో నాసిద్ధి రిత్యర్థః.

టీ. ఇయం = ఈజ్ఞానమే, ఆత్మా = స్వస్వరూపము (జ్ఞానమే జీవుఁడనుట). యతః=ఏకారణమువలన, పరప్రేమాస్పదం - పర=అధికమైన (ఉపాధి లేకుండుటచే నిరతిశయమైన, నిరతిశయ మనఁగా నన్నింటికంటె నధికమైనది), ప్రేమ = ప్రీతికి, ఆస్పదం=స్థానమగుచున్నాఁడో [తతః = ఆకారణమువలన], [ఆత్మా=జీవుఁడు], పరానందః = పరమానందరూపుఁడు (ఆనందరూపము కానిపదార్థమునం దెవ్వరికిని ప్రేమ యుండ దనుట). ఆత్మని = తనయందు (జీవునియందు) మా భూవం [ఇతి] న=నేను భూమిపై నుండ నక్కఱ లేదు అనునుద్దేశము కలుగదు. భూయాసం ఇతి=ఎప్పటికిని జీవించియే లేక నిలచియే యుండవలయునని, ప్రేమ = ప్రీతి, ఈక్ష్యతే=సర్వానుభవ సిద్ధమై కానవచ్చుచున్నది. తననాశము నెవ్వఁడును కోరఁడు కదా యనుట. ఏది యెట్లు పోయినను తానుమాత్రము చక్కఁగా నుండినఁ జాలు నని ప్రతివాఁడును కోరుచుం డునుగదా యని తాత్పర్యము.

తా. పై నిరూపణమువలన జ్ఞానము సత్య మని తేలినది. ఆ జ్ఞానమే జీవుఁడు అదియే స్వస్వరూపము. జ్ఞాన మొక్కటితప్ప. తక్కిన వేవియు నిత్యములు కావు. స్వప్రకాశములును కావు స్వస్వరూప భూతములును కావు. ఘటమును స్వస్వరూపముగ నెవ్వఁడైన భావించునా? "దేహము నట్లు భావించుచున్నారు కదా" యనియెదవేమొ. అది భ్రాంతి. దేహము పాంచభౌతికము; జడము. మనచుట్టు నున్న పదార్థము లన్నియు నిట్టివే. ఇట్లుండఁ దక్కినవానియందు లేనియాత్మ భావనను దేహమున నుంచిన నది భ్రాంతి యనుటలో సంశయ మేమి? మఱియు "ఇది నాచేయి, నాకాలు" అను మొదలగువ్యవహారము లనేకములు లోకముననున్నవి. వీనితాత్పర్యమును విమర్శించిన "నా యిల్లు" అను మొదలగువాక్యములయొక్క తాత్పర్యమువలె "నేను వేఱు, చేయి వేఱు" అని మాత్రమే కదా తేలును. ఈకారణము వలనఁగూడ ఆత్మ దేహముకంటె భిన్నుఁడే. ఇదియునుగాక దేహ మచేతనము. ఆత్మ యట్టివాఁ డని యెవ్వరు నంగీకరింపరు కదా! కావున దేహము నాత్మగా భావించుట భ్రాంతి యనుటలో వివాదము లేదు. ఈకారణమువలన నేది జడమో యనిత్యమో యది యాత్మ కాదు. స్వప్రకాశంబును నిత్యంబు నగుటచే జ్ఞానమే యాత్మ. ఈనిరూపణ వలన జీవుఁడు సత్యజ్ఞానరూపుఁ డనుట సిద్ధాంత మైనది.

వి. ఇట్లే జీవుఁ డానందరూపుఁడుగాఁ గూడ నున్నాఁడు. ప్రతివానికిని తన యందు ప్రేమ కలదనుట నిర్వివాదముకదా! ఏ యేపదార్థములయందు ప్రేమ యుండునో అవియెల్ల నియతముగ నానందరూపములై యుండవలయును. తన కానందము కలుగు ననియె కదా ప్రతివాఁడును పదార్థములఁ బ్రేమించుట. ఇందును మఱియొకవిశేషము కలదు. లోకమున నన్నిపదార్థములు నొక్కవిధముగ నానందమును కలిగించుట లేదు; ప్రేమయు వానియం దొక్కతీరుగ నుండుట లేదు. ఆనందమునందును ప్రేమయందు ననేక తారతమ్యములు గానవచ్చుచున్నవి. కావున నేపదార్థ మెంతయానందము నొసంగఁగలదో దానియం దంతప్రేమ యుండు నని సిద్ధాంతము చేయవలసి యున్నది. ఇది సర్వానుభవసిద్ధ మగువిషయమే. ఈకారణమువలన దేనియందలిప్రేమకంటె నధిక మగుప్రేమ మఱియొకదానిపై నుండదో యది (ప్రేమాస్పదవస్తువు) పరమానందరూపము కావచ్చు ననుటలో సంశయము లేదు. కావున జీవుఁడు సామాన్యముగ నానంద రూపుఁడే కాదు, పరమానందరూపుఁడుకూడ నై యున్నాఁడు. "ఇట్లు చెప్పనేల? ఆత్మకంటె నధికముగ పురుషుఁడు దేనిని కాని ప్రేమింపఁ డనుట నిశ్చయమే కాని అంతమాత్రమున వాఁడు (ఆత్మ) పరమానందరూపుఁడు కానేరఁడు. పరమానందరూపుఁ డనిన నాతనియందు దుఃఖసంస్పర్శమించుకంతయు నుండక పోవలసి వచ్చును. అప్పుడు ఆతనియందు ద్వేష మెప్పటికిని కలుగఁగూడదు కదా. అట్లు కలుగుట లేదు. లోకమున సాధారణముగ ప్రతిమనుష్యుఁడు నొక్కొకమాఱు 'ఛీ నాబ్రతుకేల?' యని తన్నుఁ దాను ద్వేషించుకొనుచున్నాఁడు కదా" యనియెదవేమో వినుము:- ఇది తన మీఁద నున్నద్వేషమువలన వచ్చినది కాదు. తాను మృతినొందవలయు నని యెవ్వనికి నుండదు కదా! దుఃఖమువలన కలుగుబాధను సహింపలేక మాత్రమే యట్టి వ్యవహారము జరుగుచున్నది. "ఈబాధకంటె మృతి యైనను మేలు" అని మాత్రమే యావ్యవహారమునకు తాత్పర్యము. ఏవి యెట్లు పోయినను తాను మాత్రము సుఖముగ నభివృద్ధి నొందవలయు ననియే కదా ప్రతివానికిని కోరిక. కావున నింతమాత్రమున జీవుఁడు పరమానందరూపుఁడు కాకపోఁడు. "ఇట్టివానికి దుఃఖసంబంధ ముండదు కదా!" యందువేమో. అది లేకున్నను భ్రాంతిచే నున్నట్లు భావింపఁబడుచున్నది యనియు నదియే బంధ మనియు నిదివఱకే సూచించి యున్నాము. ఇఁకముందు గ్రంథమునందును ఈ విషయము స్పష్టము కాఁగలదు. కావున నిప్పటికి జీవుఁడును సత్యజ్ఞానానంద రూపుఁడే పరమేశ్వరుని యట్టివాఁడే యని తేలినది.

"అగునుగాక. ఆనందమును కలిగించువానిపై లోకమునఁ బ్రీతి ప్రతివానికి నున్నది యనుట నిస్సంశయమే. అధికముగ నానందమును కలిగింపఁగలవి యధికమగు

ప్రేమకునాస్పదము లగుచున్నవి యనుటయు సత్యమే. ఇట్లైనను జీవునకు ఆనందరూపము
లదనుట యుక్తియుక్తము కానేరదు. పదార్థములన్నియు తమతమసామర్థ్యముకొలఁది
యానందమునకుఁగారణములే కావలయునుగాని మఱియొకవిధముగ (ఆనందరూపము
లుగ)నుండనేరవు కదా!" అనియెదవేమొ అట్లు కాదు. ఆనందమును కలిగించు ననుటయే
మొట్టమొదట సంభవింపదు. జీవుఁడైనను మఱియేపదార్థమైనను ఆనందరూపము కావ
లసినదియే కాక తజ్జనకము కానేరదు. ఆనందములలో తారతమ్యము గానవచ్చుచు
న్నది; దుఃఖములలో కూడ నట్లే తారతమ్యము గానవచ్చుచున్నది. ఈయానందదుఃఖ
ములకు పరస్పరము విరోధము కల దనుట నిర్వివాదము కదా! ఇఁక వీనికి జనకము లగు
పదార్థము లుండునేని యవి నియతములుగ నుండవలయును. ఆనందమును కలిగించునవి
దుఃఖమును కలిగింపఁగూడదు. దుఃఖమును కలిగించునవి యానందమును కలిగింపఁ
గూడదు. మఱియు నీయానందదుఃఖములలోఁ దారతమ్యములు కలవు గావున "ఇంతపరి
మాణము గలయానందాదుల నిట్టిపదార్థము జనింపఁజేయును" అనునియమము కూడ
నుండవలయును. "దేశకాలభేదములవలన మార్పులు కలుగవచ్చును కదా!" యని
యెదవేమొ. ఇచ్చటవచ్చు స్వభావమునుగూర్చి మాటలాడుచున్నాముగాని లోకాను
భవసమన్వయమునుగూర్చి కాదు. మఱియు దేశకాలభేదములవలన నధికసామర్థ్యము
కలది యల్పమగుటచే వీలు కలదు కాని యల్పసామర్థ్యము కలది యధికమగుటకు
వీలు లేదు. ఏదియు నియతి నతిక్రమింపదు కదా ! అల్పసామర్థ్యమే నియతమై
యుండ నధికసామర్థ్య మెట్లు కలుగును. దేశకాలము లెంత యనుకూలములుగ నున్నను
చిన్నగంటెకూర మహావృక్షముకాదుకదా! అధికసామర్థ్యముగలవి యల్పసామర్థ్యములు
కావచ్చు ననుటకును నిట్లే నియమము కలదు. దేశకాలము లెంత యనుకూలములు
గాకున్నను వటవృక్షము నేలపైఁ బ్రాకులాడ నేరదు. కావున నేపదార్థములకైనను
దేశకాలములవలన నధికభేదము కలుగ నేరదు. కావున నానందదుఃఖము లొకదాని
వలన జనించు ననుపక్షము నంగీకరించినచో పైనఁజూపిననియమము లవశ్యముగ నుండ
వలయును. లోకమున వానిలో నొక్కటి యైనను గానవచ్చుట లేదు. పదార్థ మొక్క
టియే యయ్యు నొకనికి నధికముగాను మఱియొకనికి నల్పముగాను ఆనందమును కలి
గించుచుండుటను ప్రత్యక్షముగఁ జూచుచున్నాము. వృక్షచ్ఛాయ ప్రచండాతపము
నుండి వచ్చినవానికి నెంత యానందమును కలిగించునో యితరులకు నంతయానంద
మును కలిగింపదనుట నిస్సంశయము. ఇచ్చట కొంచెము విచారింపుఁడు. ఈవృక్షచ్ఛాయకు
ల్పానందమును కలిగించుట స్వభావమా? లేక యధికానందమును కలిగించుట స్వభా
వమా? లేక దేశకాలభేదమువలన నాస్వభావములకు నెట్లేని మార్పు కలుగుచున్నదే

23839

పక్షము నంగీకరించినను నిలువదు. దేని కేది స్వభావమో దాని కెన్నఁటికిని ధ్వంసము కలుగదు. దేశకాలభేదమువలనఁ గూడ దానికి మార్పు రాదు. వచ్చినను ఆమార్పు వస్తువునందును దానిమూలమున ఫలమునందునుఁగూడ గానవచ్చుటచే నొకనికి నొకవిధముగాను మఱియొకనికి మఱియొకవిధముగాను తోఁచుటకువీలులేదు. దేశకాలభేదముచే క్షీణించినవటవృక్షము క్షీణించినట్లొకఁడును వృద్ధిఁజెందినట్లు మఱియొకఁడును చూచుట కలదా? కావున ననేకతారతమ్యములతోఁగానవచ్చు ఆనందములకు ప్రత్యేకకారణములు లేవని తేలినది. ఇదియునుగాక ఆనందమును కలిగించుపదార్థము దుఃఖమును కలిగింపఁగూడ దనునియమమైనను లోకమున లేదు. కొందఱిచే నాదరింపఁబడుచున్న పదార్థములే మఱికొందఱిచే ద్వేషింపఁబడుచున్నవి. కొందఱి కిష్టమైనయాహారపదార్థములు మఱికొందఱకు రుచింపవనుట సుప్రసిద్ధము. కావున నెట్లును ఆనందదుఃఖములు పదార్థములవలన కలుగు ననువాదము యుక్తము కాదు.

ఇట్లే యీయానందదుఃఖములు పదార్థములకు గుణము లనుటకును వీలు లేదు. అవి రెండును విరుద్ధధర్మములుగలవియగుటచే నొకదాని కాశ్రయమైన పదార్థమును మఱియొక్కటి ఆశ్రయింపదు. అగ్నియందుగల వేడిమితోఁగూడఁ జల్లఁదన ముండదు కదా! కావున నీపక్షమునుబట్టి చూచినను ఆనందగుణకపదార్థమువలన దుఃఖానుభవము కలుగఁగూడదు. మఱియుఁ దారతమ్యములను గూర్చి విచారింపఁబోయిన నవి నిత్యము లనినచో గుణమునకు విభాగము సంభవింపదు. కావున నాపక్షము యుక్తియుక్తము కానేరదు. గుణములకు నవయవము లుండవు. “ఇది కొంచెము తెల్లగా నున్నది. ఇది మిక్కిలి తెల్లగా నున్నది.” అనుమొదలగు వ్యవహారములు మాలిన్యము మొదలగువానిచేఁ గలిగిన తిరస్కారమువలన జనించినవియే కాని గుణముయొక్క యల్పాధికభావమువలన జనించినవి కావని సర్వవాదులు నంగీకరించి యున్నారు. ఇఁక నాతారతమ్యముల ననిత్యములనుగాఁ జెప్పినచో మాపక్షమునే యంగీకరించిన ట్లగును. అపుడు ఆనంద మొక్కటియే యనియు నది తారతమ్యములతోఁ జూడఁబడుచున్నది యనియు మాత్రమేకదా చెప్పవలయును. అపుడు లేనితారతమ్యములు తోఁచుటకుఁ గారణమేమి యనవలెను? భ్రాంతియే యనవలయును. భ్రాంతివలననే కాని లేనివి యున్నట్లుతోఁపవు. ఎండమావులయందు నీరు మొదలగువానిని సృజింపఁగలది భ్రాంతియే కదా. మఱియు నిది చేతనునకు మాత్రమే కలుగునది యగుటచేత “పురుషునిభ్రాంతివలన ఆనందదుఃఖములు ఏకస్వరూపములే యైనను తారతమ్యములు కలవిగఁ దోఁచుచున్నవి” యనవలయును. ఈవిషయము నంగీకరించిన నిఁక చెప్పఁబడు పదార్థములకును ఆనందమునకును గలసంబంధ మేమిగ నుండవలయును? ఆనందాదులు కార్యము లగుటకు

గాని గుణము లగుటకుగాని వీలులేదని సయుక్తికముగా నిరూపింపఁ బడుటవలనను మూఁడవమార్గము లేకపోవుటవలనను అవి పదార్థములకు స్వరూపములే యైతీరవలయు ననియే చెప్పవలయును కదా!

ఇట్లయినను దుఃఖానుభవము కలుగుటకు వీలు లేదు, సర్వపదార్థములవలనను ఒక్కొ-కప్పు డొకానొకని కైనను ఆనందానుభవము కలుగుచునే యున్నది గావున సర్వపదార్థములును ఆనందరూపములే యనవలసియున్నది. ఇట్లుండ దానికి విరుద్ధముగ లోకమున దుఃఖానుభవ మెటనుండి కలుగును? అనియెదవేమొ వినుము. ప్రపంచమున వాస్తవస్థితిలో దుఃఖ మనునదియే లేదు. సర్వమును ఆనందమే. ఎంతదుఃఖమైనను క్రమ క్రమముగ క్షీణించి యల్పకాలములోనే యడంగుట యీవిషయమున ననుభవ దృష్టాంతము. పురుషుఁ డెప్పుడును స్వస్థచిత్తుఁడయ్యే యుండును. దుఃఖము నడుమనడుమ వచ్చుచుఁ బోవుచుండును. ఈయనుభవమును విమర్శించినచో పురుషస్వభావ మేది యగును? ఆనందమే. దుఃఖాభావ మానందమే కదా. ఈతత్త్వమును గ్రహించియే లోకులు సర్వసాధారణముగ "ఆపదలు కాపురము చేయునా?" అనున్యాయమును వాడుకొను చున్నారు. కావున దుఃఖము కేవలము భ్రాంతిసిద్ధ మైనదియే. సర్వప్రపంచమును కల్పించిన అజ్ఞానమే యేకస్వరూపునియందు జీవపరభేదమును సంపాదించినఅవిద్యయే యేకజీవునియందు స్వపరభేదమును నిర్మించినమిథ్యాజ్ఞానమే యానందరూపము లగు పదార్థములనే దుఃఖరూపములనుగ భావించునట్లు చేయుచున్నది. అనాదినుండియు మనసునందు నిలచియున్నరాగద్వేషాదులే (భేదదృష్టియే) దీనికిఁ గారణము. ఏయే పదార్థములయందు ద్వేష ముండునో ఆయాపదార్థములు దుఃఖరూపములుగాఁగానం బడును. "తనకు దుఃఖానుభవము కలిగినపిదప ద్వేషము జనించు ననుట యుక్తియు క్తముకాని, ముందే జనించుననుట యెట్లు" అనియెదవేమొ వినుము. సంసార మనాది యగుటచే నేది ముందో నిర్ణయించుటకు వీలు లేదు. ఏపదార్థమునకును దుఃఖరూప ముండుటకు వీలు లే దని పూర్వముననే యానందరూపత్వసిద్ధాంతముచే నిరూపింపఁ బడెను కదా! "ఇట్లు చెప్ప నేల? ద్వేష మానందరూపపదార్థమును దుఃఖరూపమునుగఁ గనుపఱచినట్లే రాగము దుఃఖరూపమగుపదార్థమును ఆనందరూపముగఁ గనుపఱచె నన రాదా? పదార్థములకు దుఃఖమే నైజస్వరూప మనరాదా?" అనియెదవేని ఈపూర్వపక్ష మిదివఱకే ఖండింపఁబడెను. సుఖము నిత్యమనియు, దుఃఖ మాగంతుకమనియుఁ గల లోకానుభవమును సదృష్టాంతముగ సన్యాయముగ నిదివఱకే వివరించియున్నాము. దేనికైనను నిత్యమగునదియే స్వరూప మగును గాని యాగంతుక మట్లుకానేరదుకదా! కావున దుఃఖము భ్రాంతిసిద్ధము. సర్వపదార్థములకును ఆనందమే స్వరూపము. కావున

జీవునకును ఆనందమే స్వరూపము. జీవబ్రహ్మములకు భేదము లేదు గావునను బ్రహ్మము సర్వవ్యాపక మగుటచేతను వానియందు కలయానందమే సర్వపదార్థములయందు నున్నది. ఈపదార్థములన్నియుఁగూడ త్రాటియందు సర్పమువలె నజ్ఞానముచే వానియందే యారోపింపఁబడినవి యనుటచే వానికంటె భిన్నములు కావు. అయినను అనాదినుండి వచ్చుచున్న అజ్ఞానమువలన వీనిని బ్రహ్మభిన్నములుగాఁ జూచుచున్నాము. వీనికి స్వరూపభూతమగుపరమానందమును గూడఁ బరిచ్ఛిన్నానందముగఁ జూచుచున్నాము. ఏపదార్థమునందు బహుజనులకు వారివారిచిత్తపరిపాకము ననుసరించి యాదర మధికముగ నుండునో, వాని నధికానందమును కలిగించువానినిగాను యితరముల నల్పానందజనకములనుగాను తలంచుచున్నాము. ఇదియే ఆనందతారతమ్యానుభవమునకుఁ గారణము. ఇందువలననే జీవునియందు మాత్రము పరిపూర్ణానందము గోచర మగుచున్న దని చెప్పుటకు వీలు కలిగినది. ఆతఁడు బ్రహ్మముననారోపితుఁడు గాక శుద్ధుఁడే యగుటచే నిట్టియనుభవము కలుగుటలో విరోధము లేదు. కావున సర్వపదార్థములకంటె ఆత్మయందే యధిక ప్రేమ కలదు. కావున నాతఁడు పరమానందరూపుఁడే. ఆనందతారతమ్య మెట్లు భ్రాంతిసిద్ధమో ప్రీతితారతమ్యముకూడ నట్లే భ్రాంతిసిద్ధమని తెలిసికొనవలయును. తత్త్వజ్ఞులకు నన్నియు పరమానందరూపములే పరప్రేమాస్పదములే. కావున సర్వవిధముల జీవుఁడును పరమేశ్వరునివలెనే సత్యజ్ఞానానందరూపుఁడని సిద్ధాంత మైనది; ఈ సిద్ధాంతమువలన "జీవబ్రహ్మములకు భేదము లేదు" అనుట సిద్ధించినది.

అవ. "ఆత్మయందు ప్రేమ కల దనుట నిర్వివాదమే కాని యదియే సర్వాధిక మనుటకుఁ బ్రమాణ మేమి?" యనిన సమాధానము చెప్పుచున్నాఁడు:—

శ్లో. తత్ప్రేమాత్మార్థ మన్యత్ర నైవ మన్యార్థ మాత్మని,
అత స్తత్పరమం తేన పరమానందతాత్మనః. 9

వ్యా. నను మా భూత్స్వరూపాసిద్ధిః ప్రేమ్ణః పరత్వే మానాభావాద్విశేషణాసిద్ధిస్తేతో రిత్యాశంక్యాహ:—తత్ప్రేమేతి. అన్యత్ర స్వాతిరిక్తే పుత్రాదౌ యత్ప్రేమ తదాత్మార్థం తేషామాత్మశేషత్వనిమిత్తకమేవ న స్వాభావికం. ఏవమాత్మని విద్యమానం ప్రేమాన్యార్థం న. ఆత్మనోఽనన్యశేషతయాన్యశేషత్వనిమిత్తకం న భవతి. కిన్త్వాత్మత్వనిమిత్తకమేవాతో నిరుపాధికత్వాత్తత్పరమం నిరతిశయం ఫలితమాహ:—తేనేతి. తేన నిరతిశయప్రేమాస్పదత్వేనాత్మనః పరమానందతా నిరతిశయసుఖరూపత్వం సిద్ధమ్.

టీ. అన్యత్ర = ఇతరపదార్థములయందు (పుత్రమిత్రకళత్రాదులయందు) గల, యా = సర్వలోకప్రసిద్ధమగు, ప్రేమ=స్నేహము, ఆత్మార్థం = తనకొఱకై మాత్రమే యున్నది (తనను నుపయోగించు ననుకారణమువలన మాత్రమే భార్యాపుత్రాదులయందు ప్రీతి కలుగుచున్నది యనుట). ఆత్మని=తనయందుఁగల (ప్రేమ), ఏవం = పైన వర్ణించినవిధముగ (ఒకనిపై నుండుప్రేమ తనకొఱకైనట్లు), అన్యార్థం= ఇతరులకొఱకైనది (ఇతరులకు తా నుపయుక్తుఁడగు ననుకారణమువలన కలిగినది). న=కాదు. అతః = ఈకారణమునవలన (ప్రేమకు తానే ముఖ్యాధార మగుటవలన), సా=ఆప్రేమ (తనయందుఁ [జీవునియందు] గలప్రేమ), పరమం = సర్వాధిక మైనది. తేన=ఆకారణమువలన, ఆత్మనః = జీవునకు, పరమానందతా = పరమానంద స్వరూపము కలదు.

తా. మఱియు జీవునకు పరమానందస్వరూపము కల దనువిషయము లోకానుభవముచేతఁ గూడ బాగుగ స్థిరపఱుపవచ్చును. సర్వాధిక మగుప్రేమ దేనియం దుండునో అదిపరమానందరూపము కావలయు ననిగదా, అట్టిప్రేమ జీవునియందే కల దనియుఁ గదా పూర్వము వివరించితిమి. ఈవిషయమున లోకానుభవము కలదు. ప్రతివాఁడును భార్యాపుత్రపశుమిత్రధనాదులఁ బ్రేమించుచున్నాఁడు కదా! ఈ ప్రేమకుఁ గారణ మేమి? ఈభార్యాపుత్రాదులలో నేపదార్థమైన దుష్టమై తనను నుపయోగింపనిచో దానియం దెవ్వఁడైన ప్రేమమును జూపుచున్నాఁడా? లోకమున స్త్రీపురుషాదులును పశుపక్ష్యాదులు ననేకము లున్నను వానియందు సర్వసాధారణముగ ప్రేమను చూపుచున్నాఁడా? లేదు. తనను నుపయోగించువానినిమాత్రమే ప్రతిపురుషుఁడును స్త్రీలను ప్రేమించుచున్నాఁడు. పశుపక్ష్యాదులవిషయము కూడ నిట్టిదియే. తమ్ము నెవ్వఁ డాహారదానాదులచే రక్షించునో వానిని మాత్రమే యవి ప్రేమించుచున్నవి. వానివలన తమకు నుపయోగము గలదు కావున వాని నభిమానించుచున్నవి. ఇది సర్వానుభవసిద్ధమగు విషయము. ఇప్పుడు విచారింపుఁడు. ప్రతిజంతువునకును సర్వాధిక మగుపదార్థ మెయ్యది? దేనికొఱకై సర్వంబును ప్రేమింపఁబడు చున్నదో అట్టియాత్మయే కదా సర్వపదార్థములయందు నున్నప్రేమ తనకొఱకే యనుట మాత్రమే కాని తనపై నున్నప్రేమ మఱియొక దానికొఱకై యెప్పుడును పరిణమించుట లేదు. ఒకనికి తనవలన

ప్రయోజనము కలుగవలయు ననునుద్దేశముతో నెవ్వఁడును పదార్థాంతరమును ప్రేమింపఁడు. "ఇదియేమి? పరోపకారు లగుమహానుభావులు ప్రతిఫలమును కోరకయే పరులకు మహోపకారములఁ గావింపుచున్నారు కదా!" యనియెదవేని, వారును పరలోకములయందు తమకు సుఖభోగములు కలుగవలయు నను నుద్దేశముతోనే యాచరించుచున్నారు. ఇహమున ప్రతిఫలము లేకపోయినంతమాత్రమున తనపై నున్నప్రేమ పరార్థము కానేరదు. పరలోకమును విశ్వసింపనివారు సహిత మిహలోకముననే మహాకీర్తిని గోరి పరోపకారము నాచరించుచున్నారు. మనస్సున కట్టి యుద్దేశము లేదని సాధించినను దానివలనఁ గలుగుప్రతిఫలము కర్తకు వచ్చియే తీరును. అప్పుడు "ఆత్మ పరులకు నుపయుక్తుఁడగుచున్నాఁడు" అనుట భ్రాంతియే యగును కదా! మఱియు నాత్మ యొకప్పుడు పరార్థుఁడు కావలసివచ్చును; మఱియొకప్పుడు స్వతంత్రుఁడు కావలసివచ్చును. ఇతరభూతములను స్వాయముగా నుపయోగించుకొనునప్పుడు స్వతంత్రుఁడును, ఇతరభూతములచే నుపయోగించు కొనఁబడునప్పుడు పరతంత్రుఁడును కావలసివచ్చును. ఈ రెండుధర్మములును పరస్పరవిరుద్ధములు. కావున నొక్కని యందే యుండుటకు వీలు లేదు. "పరులచే నుపయోగించుకొనఁబడుటకుఁ దగినవాఁడు" అనుట మొట్టమొదట సిద్ధించినఁగదా "ఆత్మయందుఁ గలప్రేమ పరార్థ మగునా? కాదా?" యని విచారించుటకు నవకాశము కలుగుట. కావున నెప్పటికిని ఆత్మయందు కలప్రేమ పరార్థము కానేరదు.

వి. ఇట్లు చెప్పనేల ? ఆత్మ పరులచేతఁ గూడ నుపయోగించుకొనఁబడుచునే యున్నాఁడు. భృత్యుఁడు ప్రభువుచే నుపయోగించుకొనఁబడుచున్నట్లే అన్నవస్త్రాదిగ్రహణమూలమున ప్రభువు కూడ భృత్యునిచే నుపయోగించుకొనఁ బడుచునే యున్నాఁడు కదా! అనియెదవేమొ వినుము. వాస్తవస్థితిలో ఆత్మ యనేకులుగ నున్నాఁడని తలంచుటయే భ్రాంతి. విచారించిన నందఱియాత్మయు నొక్కటియే. రెండవది యని యొక పదార్థ ముండిననే కదా యాత్మ పరార్థుఁ డగుట. మఱియు కొంచెము విమర్శించిన నీపూర్వపక్షమే రాదు. ప్రభువు పనిచెప్పిన దానిని నిర్వహించునది భృత్యుని దేహామే కాని యాత్మ కానేరదు. ఆత్మ సర్వసాక్షియగుటచే దేహముకంటె భిన్నుఁడని మున్నే వివరించి యున్నాము కదా! మఱియు భృత్యుఁ డడిగిన యన్నవస్త్రాదుల నొసంగునది

ప్రభువుయొక్క దేహమే కాని యాత్మ కాదు. ఆత్మ తన స్వయంజ్యోతిచే నింద్రియాదులం బ్రవర్తింపఁజేయువాఁడే కాని యెప్పటికిని స్వయముగ బ్రవర్తించువాఁడు కాఁడు. ఈవిధముగ విమర్శించినచో మీరు చూపిన దృష్టాంతమునందును దేహమాత్రమే చేత నుపయోగించుకొనఁబడునది కాని ఆత్మ యన్య మగు నేపదార్థముచేతను ఉపయోగించుకొనఁబడుట లేదు.

కావున ఆత్మయందలి ప్రేమ స్వార్థమేకాని పరార్థము కానేరదు. ఇతరపదార్థములయందలి ప్రేమయును ఆత్మార్థమే యని వివరించితిమి. కావున నీ ప్రేమయందు (ఆత్మవిషయక మగు ప్రేమయందు) కొఱంతయేమియు లేదు. ఇది పరిపూర్ణ మైనదియే; సర్వాధిక మైనదియే. ఇట్లగుటచే నిట్టి ప్రేమకు నాస్పదుఁడగుటచే ఆత్మ పరమానంద రూపుఁడనుటలో సంశయము లేదు. ఆత్మకంటె నధికముగ మఱియొక్కదానిని ప్రేమించుటకు వీలు లేదు. కావున ఆత్మకంటె నధికముగ మఱియొక్కటి పరమానందరూపము కలది యగుటకు వీలు లేదు. కావున నెట్లు చూచినను జీవుఁడు పరమానందరూపుఁడు. ఈతనికి సత్యజ్ఞానరూపములు కల వని మున్నే వివరించి యున్నాము. శ్రుతియందును పరమేశ్వరుండు సత్యజ్ఞానానందరూపుఁడని చెప్పఁబడియున్నాఁడు. జీవుఁడును నట్టివాఁడే యని నిరూపింపఁబడుటచే వారిరువురకు నైక్యము సిద్ధించినది.

అవ. ఇట్లు సర్వార్థమును వివరించి యుపసంహరించుచున్నాఁడు:—

శ్లో. ఇత్థం సచ్చిత్పరానంద ఆత్మా యుక్త్యా తథావిధం,
పరం బ్రహ్మ తయో శ్చైక్యం శ్రుత్యంతే షూపదిశ్యతే. 10

వ్యా. ఏతైః సప్తభిః శ్లోకైః ప్రతిపాదితమర్థం సంక్షిప్య దర్శయతి:—ఇత్థమితి. శబ్దస్పర్శాదయ ఇత్యాదినా. జ్ఞానస్య నిత్యత్వం ప్రసాధ్య తస్యై వేయమాత్మే త్యాత్మత్వ ప్రసాధనేనాత్మనః సచ్చిద్రూపత్వం సాధితం. పరానంద ఇత్యాదినా చ పరమానంద రూపత్వం సమర్థితమతః ఆత్మా మహావాక్యే త్వంపదార్థః సచ్చిదానందరూపః సిద్ధః. నను క్తలక్షణస్యాత్మనో యుక్త్యైవావగతా వుపనిషదాం నిర్విషయత్వే నాప్రామాణ్య ప్రసంగ ఇత్యాశంక్యాహ:—తథా విధమితి. తథా తాదృగ్విధా ప్రకారో యస్య తత్తథావిధం సచ్చిదానందరూపం పరంబ్రహ్మ తత్పదార్థ స్తయో స్త్వంపదార్థయోరైక్య మఖండైకరసత్వం చ శ్రుత్యంతేషు వేదాంతేషు ఉపదిశ్యతే ప్రతిపాద్యతే. అతో న వేదాంతానాం నిర్విషయత్వమిత్యర్థః.

టీ. ఇత్థం = ఈవిధముగ, యుక్త్యా = యుక్తులతోఁజూచిన, ఆత్మా=జీవుఁడు, పరానందః = పరమానందస్వరూపుఁడు (సత్యజ్ఞానస్వరూపుఁడు అని కూడ గ్రహింపవలయును). పరం బ్రహ్మ = పరబ్రహ్మము కూడ, తథావిధమ్ = అట్టిదియే, శ్రుత్యంతేషు =

వేదాంతములయందు (ఉపనిషత్తులయందు), తయో శ్చ = ఆయిర్వురకును, ఐక్యం = అభేదము, ఉపదిశ్యతే = ఉపదేశింపఁబడును.

తా. ఈవిధముగ శ్లోకసప్తకముచే జీవుఁడు సత్యజ్ఞానానంద రూపుఁడని యుక్తులచే సాధింపఁబడెను. "శబ్దస్పర్శాదయః" అను శ్లోకము మొదలు "సంవి దేషా స్వయంప్రభా" అనుశ్లోకమువఱకు సత్యజ్ఞానరూపములును, తర్వాత "పరమానంద తాత్మనః" అను నంతవఱకు ఆనందస్వరూపంబును అభివర్ణింపఁబడెను. పరబ్రహ్మము కూడ నిట్టివాఁడే యనుట శబ్దప్రమాణమువలన గోచర మగుచున్నది. తెలియనివిషయమును ప్రకటించిననే కాని శాస్త్రమునకు ప్రామాణ్యము కలుగదు. ప్రత్యక్షాదులకంటె భిన్నముగ గ్రహింపఁబడినప్పుడు శబ్ద ప్రమాణము ప్రమాణాంతరముల కగోచర మగువిషయమును చెప్పి తీరవలయును. అదియును ప్రత్యక్షాదిగోచర మగువిషయమునే చెప్పు నేని యనువాదమాత్రమే యగును కాని ప్రత్యక్షప్రమాణము కానేరదు కదా! కావున పరబ్రహ్మమును గూర్చియు నాతనిలక్షణములను గూర్చియు వేదమెట్లుచెప్పిన నట్లే యంగీకరించి తీరవలయును. మఱియు నా వేదము జీవబ్రహ్మములకు నభేదమునే యుపదేశించు నను విషయమును బట్టిచూచినను ఈవిషయమే సిద్ధాంత మగును. జీవుఁడు సత్యజ్ఞానానందరూపుఁడను విషయము కేవలములగు ననుభవములతోనే నిరూపింపఁబడెను కదా! ఆతనికి నభిన్నమగు బ్రహ్మము మాత్రము భిన్నస్వరూపమగుట యెట్లు? కావున పరబ్రహ్మము కూడ సచ్చిదానంద రూప మనుట నిర్వివాదాంశము. ఉపనిషత్తులును ఈకారణమువలన "తత్త్వ మసి" ఇత్యాదిమహావాక్యములమూలమున నీజీవబ్రహ్మములకు భేదము లే దని యేకవాక్యముగఁ జెప్పుటయేకాక "నేను బ్రహ్మభిన్నుఁడను. దుఃఖరూపుండను. సంసారిని" అను మొదలగు భ్రాంతులనుగూడ నివారింపుచున్నవి. ఇదియే శాస్త్రార్థసంగ్రహము.

అవ. ఈరీతిగ సర్వశాస్త్రార్థమును సంక్షేపముగఁ జెప్పి దానిని విస్తరించువాఁడై యాక్షేపసమాధానములతో బంధస్వరూపమును వివరింపుచున్నాఁడు:—

శ్లో. అభానే న పరం ప్రేమ భానే న విషయే స్పృహా,
అతో భానే ప్యభా తాఽసౌ పరమానందతాఽత్మనః. 1

వ్యా. ఆత్మనః పరమానందరూపత్వమాక్షిపతి:—అభాన ఇతి. పరమానందరూపత్వం న భాసతే భాసతేవా. అభానేఽప్రతీతౌ న పరం ప్రేమాత్మని నిరతిశయస్నేహస్యానస్యాద్విషయసౌందర్యజ్ఞానజన్యత్వాత్ స్నేహస్య భానే ప్రతీతౌతు విషయే సుఖసాధనే స్రగాదౌ తజ్జన్యే సుఖేవా స్పృహా ఇచ్ఛా న స్యాత్ఫలప్రాప్తౌ సత్యాం సాధనేచ్ఛానుపపత్తేః నిత్యనిరతిశయానందలాభే సతి క్షణికే సాధనపారతంత్ర్యాదిదోషదూషితే వైషయికే సుఖే స్పృహాఽయోగాచ్చ తస్మాన్నానందరూపతాత్మన ఉపపన్నేతి ప్రకారాంతరస్యాత్రసంభవాన్నైవమితి పరిహరతి—అత ఇతి. యతో భానాభానపక్షయోరుభయోరపి దోషోఽస్త్యతః కారణాదాత్మనోఽసౌ పరమానందతాభానేఽపి ప్రతీతౌ సత్యామపి అభానతా న ప్రతీతా భవతి.

టీ. అభానే=ప్రకాశింపకపోయినయెడల (ఆత్మ స్పష్టముగ తెలియఁబడకుండినయెడల), పరం=పూర్వము చెప్పినట్లు సర్వోత్కృష్టమైన, ప్రేమ=ప్రీతి, న = ఆత్మయందు కలుగుటకు వీలు లేదు (విషయము స్పష్టముగఁ బ్రకాశించిననే కదా దానియందు రాగద్వేషములు కలుగు ననుట). భానే=ఆయాత్మ ప్రకాశించునేని, విషయే=ఇతరపదార్థములయందు, స్పృహా = ఆశ (వీనివలన మన మానందము ననుభవింపవలయు ననునాశ), న=కలుగదు (ఆత్మ పరిపూర్ణానందరూపుఁడు కావునను, విషయములు ఆత్మభిన్నములుగాను, పరిచ్ఛిన్నానందరూపములుగాను భావింపఁబడుచున్నవి కావునను ఆత్మను చూచినపిదప విషయములపై నిచ్ఛ జనింప దనుట). అతః = ఈకారణమువలన, ఆత్మనః=జీవునియొక్క, అసౌ=ఈ, పరమానందతా=ఆనందరూపము, భానే అపి=ప్రకాశించుచున్నను, అభాతా=ప్రకాశింపకున్నది యనవలయును.

తా. ఇప్పటికి సంక్షేపముగ శాస్త్రార్థము వివరింపఁ బడెను. ఇఁక నిదియే సవిస్తరముగ విమర్శింపఁబడును. పైనఁజూపిన యుక్తుల వలన జీవుఁడు సత్యజ్ఞానానందరూపుఁ డనుట స్పష్టమయ్యెను కదా! దీనిపై నొకయాక్షేపమునకు నవకాశము కలదు. ఈజీవరూపము స్పష్టముగ ప్రకాశించునా? లేదా? ప్రకాశించు ననినచో నప్పుడు అల్పానందమును కలిగించునితరపదార్థములపైఁ బ్రేమ యుండుటకు వీలు లేదు. సామ్రాజ్యము దొరకినవెనుక చిన్నయుద్యోగముల నర్థించువాఁ డెవ్వఁడైనఁగలఁడా? తానే పరమానందరూపుఁడైనచో, బహుప్రయాససాధ్యము లగునల్పసుఖముల నెవ్వఁడైనఁ గోరునా? ఇఁక ప్రకాశింపఁదనినచో సర్వానుభవసిద్ధమై సర్వాధికముగ ఆత్మ

యందుఁ గన్పట్టు ప్రేమకు గతి లేకపోవలసివచ్చును. వస్తువు రమ్యమని తెలియకున్న దాని నెవ్వఁడును ప్రేమింపనేరఁడు కదా! ఈ వస్తుప్రేమసంబంధ మనాదియే యైనను పరస్పర కార్యకారణభావము నకు మాత్రము భంజక మేదియు లేదు. కావున ఆత్మ (జీవుఁడు) ప్రకాశించుచున్నాఁ డనినను దోషమే, లేదనినను దోషమే యగుచున్నది.

వి. కావున నీసంశయమును నివారించుట యావశ్యకము. ఆత్మకు సత్యరూపము జ్ఞానరూపము ఆనందరూపము అని మూఁడురూపములు కలవు. అందు తత్త్వజ్ఞానరూపములు ప్రకాశించుచునే యున్నవి. ప్రకాశింపకున్నను వానివలన దోషోద్భావన చేయుటకు వీలు లేదు. కావుననే కేవల మానందరూపమునుబట్టియే యాత్మప్రకాశాప్రకాశముల నిర్ణయించుటకై దోషోద్భావన చేయఁబడెను. దీనికి సమాధానము లేకపోలేదు. అగుటయు కాకపోవుటయు నని రెండుమాత్రమే నియతము లనియు, వానియందు దోషము కలిగినచో నిఁక సమాధానమునకు నవకాశ ముండ దనియు భావించుట తగదు. సంపూర్ణముగఁ గాక, కాకయుపోవక మధ్యస్థమై యుండుస్థితులు కూడఁ గొన్ని కలవు. అర్ధసిద్ధము లగుకార్యము లన్నియు నీజాతిలోనివే కావున జీవస్వరూపము కూడ నిట్టిదియే యనవచ్చును. అది ప్రకాశించుచుండియు ప్రకాశింపకున్నది.

అవ. "ఇది యెట్లు? ఒక్కనియందు విరుద్ధధర్మము లుండునా" అనిన సమాధానము చెప్పుచున్నాఁడు:—

శ్లో. అధ్యేతృవర్గమధ్యస్థపుత్రాధ్యయనశబ్దవత్,
భానేఽప్యభానం భానస్య ప్రతిబంధేన యుజ్యతే. 12

వ్యా. నన్వేకస్య యుగపద్భానాభానే న యుజ్యేతే ఇత్యాశంక్య కిమిదమయుక్తత్వం అదృష్టచరత్వ ముపపత్తిరహితత్వం వా! నాద్య ఇత్యాహ—అధ్యేతృవర్గేతి. అధ్యేతౄణాం వేదపాఠకానాం వర్గః సమూహస్తస్య మధ్యే తిష్ఠతీత్యధ్యేతృవర్గమధ్యస్థః. సచాసౌ పుత్రశ్చేతి తథా. తస్యాధ్యయనం తత్కర్తృకం పఠనం తస్య శబ్దో ధ్వనిర్యథా బహిష్ఠస్య పితుర్భాసమానోఽపి సామాన్యతోభాసతేనవిశేషతోఽయం మత్పుత్రధ్వనిరితి, తథానంద స్యాపి భానేఽప్యభానం భవతీత్యర్థః. ద్వితీయం ప్రత్యాహ—భానస్యేతి. భానేఽప్యభాన మిత్యేతదత్రాప్యనుషంజనీయం. భానస్య స్ఫురణస్య ప్రతిబంధేన వక్ష్యమాణలక్షణేన భానేఽప్యభానం సామాన్యతః ప్రతీతావపి విశేషాకారేణాప్రతీతిర్యుజ్యతే, ఉపపద్యత ఇత్యర్థః.

టీ. అధ్యేతృ...శబ్దవత్ - అధ్యేతృ=అధ్యయనము చెప్పువారియొక్క, వర్గ=సమూహముయొక్క, మధ్య=నడుమ, స్థ=ఉన్న, పుత్ర=పుత్రునియొక్క, అధ్యయనశబ్దవత్=అధ్యయనము చెప్పుధ్వనివలె, భానస్య=ప్రకాశముయొక్క (జీవుని యానందస్వరూపము ప్రకాశించుటయొక్క), ప్రతిబంధేన=తిరస్కారముచే, భానే అపి=ప్రకాశించుచున్నను (సామాన్యముగ ప్రకాశించుచున్నను), అభానం=ప్రకాశింపకుండుట (విస్పష్టముగఁ బ్రకాశింపకుండుట), యుజ్యతే = యుక్తియుక్తమగును.

తా. పైన చేసినసిద్ధాంతములో నాక్షేప మేమియు లేదు. ఆత్మస్వరూపము ప్రకాశించియు ప్రకాశింపకున్నది యనవచ్చును. ఒక్కపదార్థమునందు విరుద్ధధర్మము లుండఁగూడదనుట యిచట సిద్ధాంతభంగమును కలిగింపనేరదు. ఈయాక్షేపమున నీయభిప్రాయ మేమి? విరుద్ధధర్మములు గలపదార్థములు లోకమునఁ గానవచ్చుట లేదనియా? లేక నాపక్షమును సిద్ధాంతము చేయుటకుఁ దగినయుక్తులు లేవనియా? ఇందు మొదటిపక్షము యుక్తము కాదు. విరుద్ధధర్మములుకలపదార్థములనేకములు లోకమునఁ గానవచ్చుచున్నవి. విరుద్ధధర్మము లనఁగా శీతోష్ణాదులవంటివి కావు. సామాన్యవిశేషభేదములచే భిన్నములైన ధర్మములే యని తెలిసికొనవలయును. జీవునిగూర్చి చెప్పినప్రకాశాప్రకాశములు నిట్టివే. "జీవుఁడు సామాన్యముగ ప్రకాశించుచున్నను విశేషముగఁ బ్రకాశింపకున్నాఁడు" అని మాత్రమే పై సిద్ధాంతము చేయఁబడె నని గ్రహింపవలయును. విచారించిన నివి విరుద్ధధర్మములే కానేరవు. సామాన్యవిశేషభావములే పరస్పరభిన్నములు కాని ప్రకాశమునకు విరుద్ధగుణ మేదియు రాలేదుకదా!

వి. ఇట్టిపదార్థములు లోకములో ననేకములు ప్రత్యక్షగోచరములైయున్నవి. పలువురు బాలు రధ్యయనము చెప్పుచున్నసమయమున వారలతోఁగూడి యొకనిపుత్రుఁడుచ్చైస్స్వరముతో నధ్యయనమును చెప్పుచున్నను వెలుపలనున్నతండ్రికి ఇది నా పుత్రునికంఠధ్వని యని స్పష్టముగఁ దెలియదు కదా! ఇంతమాత్రమున నాపుత్రకంఠధ్వని యచ్చట లేదా? ఉన్నది. ఉన్నను విశేషముగఁ దెలియఁబడుట లేదు. శబ్దసామాన్యజ్ఞానము మాత్రమే యచ్చట కలదు గాని ఇది పుత్రకంఠధ్వని యిది యితరులకంఠధ్వని యనువిశేషజ్ఞానము మాత్రము లేదు. ఇట్లే జీవునియానందరూపముగూడ సామాన్యముగ ప్రకాశింపవచ్చును; విస్పష్టముగ ప్రకాశింపక పోవచ్చును. కావున మొదటిపక్షము

నాశ్రయించిన మాసిద్ధాంతమునకు భంగము కలుగదు. ఇఁక రెండవపక్షము నాశ్రయించుటకును వీలు లేదు. లోకానుభవసిద్ధ మైనసిద్ధాంతమును స్థాపించుటకు యుక్తులు లేక పోవునా? సామాన్యముగ ప్రకాశించియు విశేషముగ ప్రకాశింపకుండుటకు నేదియైన నొక ప్రతిబంధ ముండవచ్చును. ప్రకాశమునకు ప్రతిబంధము కలిగినచో నది స్పష్టము కాకపోవచ్చును; మిగుల మాలిన్యము గలయద్దమునందున్న దీపమువలె ప్రకాశస్వభావము కలవాఁడగుటచేఁ గొంతవఱకు నాతఁడు (జీవుఁడు) ప్రకాశింపవచ్చును. కావున మా సిద్ధాంతమునకు నెట్లును భంగములేదు. జీవరూపము ప్రకాశించియు ప్రకాశింపకున్నది.

అవ. జీవప్రకాశమునకు ప్రతిబంధము కల దంటిరి కదా. దానికి స్వరూపమేమి? యనిన సమాధానము చెప్పుచున్నాఁడు:—

శ్లో. ప్రతిబంధోఽస్తి భా తీతి వ్యవహారార్హ వస్తుని,
త న్నిరస్య విరుద్ధస్య త స్యోత్పాదన ముచ్యతే. 13

వ్యా. కోఽసౌ ప్రతిబంధ ఇత్యత ఆహ:—ప్రతిబంధఇతి. అస్తి భాతీతి వ్యవహారార్హ వస్తుని అస్తి విద్యతే భాతి ప్రకాశత ఇత్యేవంప్రకారం వ్యవహారమర్హతీత్యస్తిభాతీతివ్యవహారార్హం తచ్చ తద్వస్తు చేతి యథా తస్మిన్ తం పూర్వోక్తం వ్యవహారం నిరస్య నిరాకృత్య విరుద్ధస్య నాస్తి న భాతీత్యేవంరూపస్య తస్య వ్యవహారస్యోత్పాదనం జననం ప్రతిబంధ ఇత్యుచ్యతే.

టీ. అస్తి = కలదు, భాతి = ప్రకాశించుచున్నది. ఇతి = అని, వ్యవహారార్హవస్తుని-వ్యవహార = వ్యవహరించుటకు, అర్హ = తగిన, వస్తుని = బ్రహ్మాభిన్నజీవరూప మగు పదార్థమునందు (వాస్తవస్థితిలో స్పష్టముగనే ప్రకాశించుచున్న జీవునియందు), తత్ = ఆవ్యవహారమును, నిరస్య = త్రోసివేసి, విరుద్ధస్య = దానికి విరుద్ధమైన (లేదు ప్రకాశించుటలే దనుస్వరూపము గల), తస్య=ఆవ్యవహారము యొక్క, ఉత్పాదనం=పుట్టించుట (అట్లు వ్యవహరించుట). ప్రతిబంధః=ప్రతిబంధమని (ప్రకాశమునకు నాటంక మని), ఉచ్యతే = చెప్పఁబడుచున్నది.

తా. వాస్తవస్థితిలో నీ జీవుఁడు స్పష్టముగనే ప్రకాశించుచున్నాఁడు. మనుజులు వానిని ప్రకాశింపనివానిగ భ్రాంతిచే భావించుచున్నారు. ఈవిధముగ చేయు భావన యేది కలదో అదియే ప్రతిబంధము. "కలదు; ప్రకాశించుచున్నది" యని వ్యవహరింపఁదగిన పదార్థమును విరుద్ధముగ "లేదు; ప్రకాశించుట లేదు" అని వ్యవహరించుటయే ప్రతిబంధము. ఈప్రతిబంధమువలననే జీవప్రకాశ మాటంక

పఱుపఁబడి యున్నది. ప్రకాశస్వరూపుఁడగుటచే నాతఁడు మనోహంకారాదులతోఁ గలసి విభాగము చేయరాకుండఁ గొంత ప్రకాశించుచున్నాఁడు. ఇదియే యాతనిసామాన్యప్రకాశప్రకారము. "వీఁడు జీవుఁడు; ఇవి ఇంద్రియములు" అని ప్రత్యేకముగా నెఱుంగుటయే కదా విశేషప్రకాశ మనఁగా నర్థము. కావున నీప్రతిబంధ ముండుటచే జీవరూపము ప్రకాశించియు ప్రకాశింపకున్నది. "జీవుఁడు కలఁ డని యందఱకును తెలియును కదా! ఇం దప్రకాశ మేది కలదు. ఆయనయొక్కయానందరూపము మాత్రము ప్రకాశింపకుండిన ప్రకాశింపకుండ నిండు. దానికి పైఁజెప్పిన ప్రతిబంధ ముండిన నుండనిండు" అనియెద వేమొ వినుము. జీవస్వరూపము కలదనిమాత్రమే కాక ప్రకాశించుచున్నది యని కూడ సామాన్యముగఁ దెలియుచున్నది యని మేమును చెప్పుచునే యున్నాము విశేషముగ మాత్రము దెలియలే దనుచున్నాము. విచారింపఁగా జీవుని యథార్థస్వరూపము దేహాదులకంటె వేఱైనది; సుఖదుఃఖాదిసంబంధములు లేనిది. ఇంతయేల? ఆతఁడే పరమేశ్వరుఁడు. ఈ యథార్థరూప మెవ్వరికైన స్పష్టమగుచున్నదా? లేదు కదా! ఇట్లగుటచే కేవలసామాన్యజ్ఞాన మున్నను లాభకారి కానేరదు. మఱియు నీసామాన్యజ్ఞానముకూడ వివేకవంతులకు మాత్రమే కలదు. కాని సర్వసామాన్యముగ నెల్లరకు లేదు. దేహమునే యాత్మగా భావించి వాదించువారలు కూడఁ గలరు కదా! కావున జీవస్వరూపమంతయు ప్రకాశాప్రకాశములతోనే యున్నది యనవలయును. ఈవిచారణ యానందరూపము నొక్కదానినే కూర్చినది మాత్రమే యనుటతగదు. అది వాదముకొఱకై మాత్రమే యుపలక్షణార్థముగ ("ఈయానందరూపప్రకాశమును గూర్చి చేయఁబడిన నిర్ణయము నాశ్రయించి సత్యజ్ఞానరూపములయొక్కయు స్వభావమును నిర్ణయింపవలయును" అని యూహించుటకు సాధనముగ) గ్రహింపఁబడె నని మున్నే వివరించి యున్నాము. కావున నెట్లుచూచినను "విపరీతభావనారూపప్రతిబంధమువలన జీవరూపము తదభిన్న మగుటచే బ్రహ్మరూపంబును ప్రకాశించుచుండియు ప్రకాశింపకున్నది" యనుటయే సిద్ధాంతము.

అవ. ఈవిధముగ విపరీతజ్ఞానమే ప్రతిబంధ మని చెప్పి దానికి హేతువును చూపుచున్నాఁడు:—

శ్లో. తస్య హేతు స్సమానాభిహారః పుత్రధ్వనిశ్రుతౌ,
ఇహాఽనాది రవిద్యైవ వ్యామోహైకనిబంధనం. 14

వ్యా. ఉక్తలక్షణస్య ప్రతిబంధస్య కారణం దృష్టాంతదార్ష్టాంతికయోః క్రమేణ దర్శయతి—తస్యేతి. పుత్రధ్వనిశ్రుతౌ పుత్రధ్వనిశ్రవణలక్షణే దృష్టాంతే తస్య ప్రతిబంధస్య హేతుః కారణం సమాభిహారః బహుభిః సహ పఠనం. ఇహ దార్ష్టాంతికే వ్యామోహైకనిబంధనం వ్యామోహానాం విపరీతజ్ఞానానామేకనిబంధనం ముఖ్యకారణమనాదిరుత్పత్తిరహితా ఽవిద్యా. వక్ష్యమాణలక్షణా ప్రతిబంధస్య హేతురిత్యర్థః.

టీ. పుత్రధ్వనిశ్రుతౌ - పుత్ర = పుత్రునియొక్క, ధ్వని = కంఠధ్వనిని, శ్రుతౌ = వినుటయందు ("అధ్యేతృవర్గమధ్యస్థ" అనుశ్లోకమునందు చెప్పఁబడిన దృష్టాంతమునందు), తస్య=ఆప్రతిబంధమునకు (పుత్రునికంఠధ్వని వినఁబడకుండుటకు: గారణమైనయాటంకమును), హేతుః = కారణము, సమానాభిహారః - సమాన = పలువురితోఁ కలసి, అభిహారః = పలుకుటయే (అనేకుల కంఠధ్వనితోఁ గలసివచ్చుచుండుటచే, పుత్రకంఠధ్వని విభాగించి యెఱుంగుటకు వీలు కాకున్నది యనుట). ఇహ = ఈజీవుని విషయమునందున్నను, వ్యామోహైకనిబంధనం - వ్యామోహ = విపరీతజ్ఞానమును, ఏక= ముఖ్యముగ, నిబంధనం=కూర్చునట్టి (విపరీతజ్ఞానమును కలిగించు), అనాదిః=ఉత్పత్తిలేని, అవిద్యా ఏవ=అవిద్యయే, (దీనిలక్షణము క్రిందచెప్పఁబడును.) హేతుః = కారణము.

తా. ఈప్రతిబంధము దేనివలన కలిగెనో చెప్పెదను వినుము. అధ్యయనము చేయుచున్న బాలురనడుమ నున్న పుత్రునియొక్క కంఠధ్వని ప్రత్యేకముగ గ్రహింపరాకుండుటకుఁ గూడఁ బ్రతిబంధమే కారణ మగు ననుట నిర్వివాదాంశము. ప్రకాశాప్రకాశములు కల ప్రతిపదార్థమునందును నీప్రతిబంధమే విశేషజ్ఞానాభావమునకుఁ గారణ మగుచుండునని యిదివఱకే వివరించి యున్నాము కదా! ప్రతిబంధలక్షణ మిచ్చుటఁగూడ (పుత్రునికంఠధ్వనిని వినుట యను దృష్టాంతమునందుఁగూడ)సమన్వయించును పుత్రునికంఠధ్వనియు కలదియే; వాస్తవస్థితిలో చక్కఁగాఁ బ్రకాశించుచున్నదియే. లేనిదానివలెను ప్రకాశింపనిదానివలెను విపరీతజ్ఞానముచే భావింపఁబడుచున్నది. కావున

దృష్టాంతమునందును ప్రకాశాప్రకాశములకు ప్రతిబంధమే కారణము. ప్రతిబంధ మనఁగా విపరీతజ్ఞానమే యని యిదివఱకే వివరించి యున్నాము. దృష్టాంతమున నీవిపరీతజ్ఞానమునకుఁ గారణము తోడి బాలురకంఠధ్వనియే. పలువురతోఁ గూడ చదువుచుండుటచే నొక్కని కంఠధ్వని విభాగించుటకు వీలు లేకున్నది యని యెల్లరకుఁ దెలిసిన విషయమే కదా! అట్లే జీవునివిషయమునందును విపరీతజ్ఞానమున కొక్క కారణము కలదు. అదియే సర్వలోకమోహినియగునవిద్య (అజ్ఞానము). దీనిస్వరూపము క్రిందిశ్లోకములలో సవిమర్శముగ నిరూపింపఁబడును.

8. "ఈపక్షము యుక్తియుక్తముగ నుండలేదు. జీవబ్రహ్మములకు భేదము లేదంటిరి. ఆతత్త్వము ప్రకాశించియు ప్రకాశింపకున్నది" యంటిరి. దానికిఁ గారణ మజ్ఞాన మంటిరి. లోకమున చేతనాచేతనపదార్థములు రెండు మాత్రమే కల వంటిరి. అందు చేతనపదార్థము జీవబ్రహ్మైక్యమైనది యొక్కటియే యంటిరి. ఇంక నీయజ్ఞాన మెవ్వనికి గలదు? జీవునకని కాని నాశ్రయించునని బ్రహ్మమునకును భేదము లేకపోవుటచే బ్రహ్మమునకే యనవలయును. ఇది యిష్టము కాదుకదా? ఇఁక జడమునకు నజ్ఞాన ముండు ననుట యసంభవమనుటయు సిద్ధవాదము. తెలిసికొనఁగలవాఁడే కదా తెలిసికొనకుండుననఁ బడియుండును. మనోధర్మమగుజ్ఞానము మనోరహితము లగు జడముల కెట్లు కలుగును?" అనియెదవేమో వినుము. వాస్తవస్థితిలో జీవబ్రహ్మములకు భేదము లేకపోయినను లోకానుభవము ననుసరించి చూచినఁ భేదము కలదు. పరమార్థముగాను లేకున్నను వ్యవహారమునందు భేదము కలదు. ఈభేదము నాశ్రయించి యీయజ్ఞానము జీవునకు కల దనవచ్చును. దానివలన నాతఁడు స్వస్వరూపభూతుఁ డగుపరమేశ్వరునిఁ దన కంటె భిన్నునిగఁ దలంచుచున్నాఁడనవచ్చును. "ఇట్లు చెప్పిన 'జీవుఁడు అజ్ఞానమువలన తన్నే తనకంటె వేఱుగఁ దలంచుచున్నాఁడు' అనినయట్లైనది. బ్రహ్మమునకుఁ గూడ నజ్ఞానసంబంధము నంగీకరించిన ట్లైనది" అనియెదవేమో అట్లు గాదు. వ్యావహారికభేదమువలన జీవబ్రహ్మము లభిన్నులైనను భిన్నులుగా భావింపఁబడుచున్నారు కదా! మఱియు తన్ను తానే తనకంటె భిన్నునిగఁ దలంచుటయు నప్రసిద్ధము కాదు. అవివేకులు పదుగురు లోకకార్యమును సాధింపఁబోయి మఱల తమను లెక్కించుకొనవలసి వచ్చినచో నందు లెక్కించువాఁడు తనను విడచి తక్కినవారిని మాత్రమే లెక్కించుకొనుటయుఁ గల దని లోకమున ప్రసిద్ధి కలదు. (ఈదృష్టాంతము గ్రంథమునందే ముందు స్పష్టముకాఁగలదు.) అప్పుడా లెక్కించినవాఁడు తన్నే యన్యునిగ భావించిన

వాఁడగును కదా! మఱియు నున్మత్తులు విచారపరాయణులు మొదలగువారు తమ తోఁదామే సంభాషించుకొనుచుండుటను జూచుచున్నాము. స్వప్నమునందును సంస్కార వశమున తనయందే కల్పింపఁబడి తానే యయ్యున్న వివిధపదార్థములఁ దానే తనకంటె భిన్నములుగ భావించి పురుషుఁడు వ్యవహరించుచున్నాఁ డనుటలో వివాదములేదు. ఇట్లగుటచేఁ దగినకారణ మున్నప్పుడు తన్ను తనకంటె నన్యునిగ భావించుట యొకవిరుద్ధాంశము కాదు. "జీవబ్రహ్మములకు వ్యావహారిక భేదము కల దని తననే యాధారము చేసికొని వాదించుచున్నారు. పరమార్థస్థితి యొకవిధముగ నుండఁ గేవల వ్యావహారికస్థితి కార్యసాధక మగుట యెట్లు?" అనియెదవేమొ వినుము. ప్రపంచము నందలి సర్వవిషయములను ఈవ్యావహారికస్థితి నాశ్రయించియే ప్రవర్తించుచున్నవి. సర్వశాస్త్రములును దీని నాశ్రయించియే యుపదేశింపుచున్నవి. సర్వకార్యములును దీని నాశ్రయించియే జరుగుచున్నవి. కావున ప్రస్తుతజీవబ్రహ్మభేదవిషయమునుగూర్చి ఈయాక్షేపము చెల్లదు. చూడుఁడు. పరమార్థస్థితి ననుసరించిన దేనికి నవకాశము కలదో? బ్రహ్మము సత్యజ్ఞానానందరూపమనియు, నిర్వికారమనియు శ్రుతి చెప్పుచున్నది; జీవుఁడు కూడ నట్టివాఁడే యని నిరూపించియున్నాము. అతఁడు సాక్షియగుటచే నితరపదార్థములతో సంబంధము కలుగదని నిరూపించియే యున్నాము కదా! ఇప్పటికి చేతనతత్త్వ మొక్కటియైనది. ఇప్పుడు శాస్త్రము లెవ్వనిఁగూర్చి ధర్మముల నుపదేశించును? నీతుల నెఱింగించును? చికిత్సాదుల బోధించును? గ్రహతారకాదుల వివరించును? సృష్టిస్థితిప్రళయముల నిర్ణయించును? ఆత్మజ్ఞానము ప్రకటించును? సర్వశాస్త్రములును హితప్రాప్తిని గూర్చియు నహితనివృత్తినిగూర్చియు మాత్రమే కదా ప్రవర్తించుచున్నవి. నిత్యశుద్ధుఁడై యానందరూపుఁడై యుత్పత్తి వినాశములు లేనివాఁడై యున్నపరమేశ్వరునకు హితమెయ్యది? అహితమెయ్యది? ఆయన దేనిని పరిగ్రహింపవలయును? దేనిని విడువవలయును? ఎవ్వఁడైనను తనకుఁ గలసుఖమునకంటె నధికసుఖమును సంపాదింపఁ బ్రయత్నించును. పరమేశ్వరుఁడన్ననో స్వయముగనే పరమానందరూపుఁడు. ప్రతి వాఁడును దుఃఖమును పరిత్యజింపఁజూచును; ఆదుఃఖము భ్రాంతిసిద్ధమగుటచే నెప్పటికిని బొత్తిగనే లేదు కావున దానివలనఁ బరమేశ్వరునకు సంబంధ మెట్లు కలుగును. కావున పరమార్థస్థితి నాశ్రయించినచో నేశాస్త్రమునకును ప్రవృత్తియే కలుగదు? అన్నిశాస్త్రములును వ్యావహారికస్థితి నాశ్రయించియే ప్రవర్తించుచున్నవి. ఇట్లుండ వేదాంతశాస్త్ర మొక్కటి మాత్ర మట్లు ప్రవర్తింపఁగూడ దనునిర్బంధ మేమి? "ఇట్లైన నీపరమార్థస్థితియే యసత్యమేమో? ఇదియు వేదాంతశాస్త్రముచేత నిర్ణయింపఁ బడినదియే కదా!" అనియెదవేమొ. ఈవాదము నిలువదు. జీవబ్రహ్మైక్యమును

గూర్చి సవిమర్శముగ మున్నే వివరించియున్నాము. శాస్త్రమంతయుం గూడ దానిని గూర్చియే వివరింపఁబోవుచున్నది. మఱియు నితరశాస్త్రములు నిర్ణయించిన భేదము ప్రమాణముకాఁగా యథార్థమైన యభేదము మాత్ర మట్లేల కారాదు? "భేద మనుభవములో నున్నదికదా!" యనియెదవేమొ. అనుభవ మంతయు యథార్థముగనే యుండవలయు ననునియమ మెచ్చట నున్నది? త్రాటియందు సర్పమును చూచుటయు ప్రత్యక్షానుభవమే కదా! మఱియుఁ బ్రమాణాంతరసిద్ధములగు విషయములఁ దెల్పిన శాస్త్రములే కావని యిదివఱకే నిరూపించి యున్నాము. కావున విచారించినచో వేదాంతశాస్త్రమొక్కటియే శాస్త్రము (పరమార్థమును దెల్పుశాస్త్రము). తక్కినవి స్వర్గాదిరూపములగు కొన్ని యపూర్వవిషయముల బోధించుచుండుటచే నాయావిషయములయందు శాస్త్రములే (ప్రమాణములే) యైనను ప్రస్తుతవిషయమున (జీవబ్రహ్మాభేదాభేదవిషయమున) మాత్రము శాస్త్రములు (ప్రమాణములు) కానేరవు. అది యట్లుండె. పైవిమర్శము ననుసరించి చూచిన వ్యావహారికభేదము నాశ్రయించి అజ్ఞానమునకు జీవునితో సంబంధమును చెప్పుటవలన విరోధమించుకయు లేదు.

"ఇట్లయినను మీపక్షము నిలువదు. ఈయజ్ఞాన మెప్పుడు పుట్టినది? జీవుఁ డెప్పుడు జనించెను? అజ్ఞానము లేకున్న జీవబ్రహ్మాభేదములేదు; జీవబ్రహ్మాభేదము లేకున్న నజ్ఞానమున కాశ్రయము లేదు." అనియెదవేమొ వినుము. ఈయజ్ఞానమనాది. జీవుఁడును అనాదియె. అజ్ఞానవశమున నాతఁ డనుభవించుసంసారంబును అనాదియె. చక్రమునకు నారంభమిది యని లేనట్లు ఈసంసారచక్రమునకుఁగూడ నారంభ మిది యని లేదు. అట్లుండకపోయిన నయుక్తమగునుకదా యనియెదవేమొ. ఏదేని యొకదాని నారంభముగఁ గైకొని మాత్రమే వ్యవహారమును సమర్థించుకొనవచ్చును. ఇట్లు కాక యొకటి యవశ్యముగ నారంభముండి తీరవలయునన్నచో ననేకవిరోధములు వచ్చును. బహుకాలమునుండియు నిర్మలమై నిర్వికారమైయున్న బ్రహ్మమునుండి యాకస్మికముగ జీవుఁడొక్కఁడు తద భిన్నుఁడయ్యును సంసారియై యుదయించె ననిన నాకస్మికత్వము వచ్చును. ఉన్నట్లుండి కారణములేకయే యేదియోయొకటి కలిగె ననిన నది యుక్తికి నిలువదు కదా! మఱియు నాజీవుఁడు నిరర్థకముగ తానేమియుఁ జేయకయె బహువిధసుఖదుఃఖముల ననుభవించె ననియుకూడ ననవలసివచ్చును. మొట్టమొదట జీవునకు సుఖదుఃఖహేతువు లగుపూర్వకర్మములు లేవుకదా! ఇదియు నసిద్ధమే. ఇట్లుచేయనిదె వచ్చె ననిన నంతకంటె నయుక్తమేది కలదు? ఇదియునుగాక, ఆది కలిగినపదార్థములకు నంతము కూడ నుండవలయును. అప్పుడొకప్పటికి జీవుఁ డాకస్మికముగా నశించు ననవలసివచ్చును. అప్పుడు అంత్యజన్మమున చేసినకర్మలు ఫలశూన్యములై పోవలసివచ్చును. ఇదియు అయుక్తమే కదా! కావున జీవునకుఁగాని, ఆతనిచే ననుభవింపఁబడుజన్మమరణరూప మగుసంసారంబునకుఁగాని, ఆందలి

సుఖదుఃఖాదులకుఁ గారణ మగుకర్మకుఁగాని సర్వమునకును మూలకారణ మగునజ్ఞానమునకుఁ గాని యాది లేదు. అజ్ఞానమనఁగా భ్రాంతియే యగుటచేతను, జీవాదిభేదము దానివలన జనించినది మాత్రమే యగుటచేతను దానికి (అజ్ఞానాదిసర్వ ప్రపంచమునకు) నంతము మాత్రము కలదు. త్రాటిని చూచి భ్రాంతివలన సర్ప మని గ్రహించినపుడు దీపము తెచ్చి "ఇది పాము కాదు త్రాడు" అని చూపఁగానే యాభ్రాంతి నశించునట్లే సద్గురుజ్ఞానదీపమువలన "ఇది ప్రపంచము కాదు; నీవు జీవుఁడవు కావు. సర్వము పరబ్రహ్మమే" అని చూపిన నప్పు డీభ్రాంతియు తొలంగునని తెలిసికొనవలయును. కావున జ్ఞానోదయపర్యంతము అనాదిగ నీజీవునకు నజ్ఞానసంబంధము కలదు. ఆఅజ్ఞానము జీవునాశ్రయించి పరమేశ్వరునాచ్ఛాదించుచున్నది. జీవపరమేశ్వరులు పరమార్థస్థితిలో నొక్కటియే యైనను వ్యావహారికభేదము నాశ్రయించి యిట్లు చెప్పఁబడె నని గ్రహింపవలయును.

ఈహేతువు కూడ చక్కఁగా నుండలేదు. ఊహకు నందనివిషయముల నన్నిటి నిట్లే సమన్వయింపవచ్చును. ప్రమాణముల కగోచర మగుటచే నీహేతువు అంగీకార్యము కాదు. దీనికి దృష్టాంతమే లేదు. ఇట్టిహేతువు నంగీకరించువా రెవ్వరు? అని యెదవేమొ వినుము. మీవాదము మాకును సమ్మతమే. ఈహేతు వప్రామాణిక మైనను మాసిద్ధాంతమునకు కొఱఁత లేదు. మీఁదుమిక్కిలి దీని కప్రామాణ్యము కలుగుటయే మాకు నభ్యర్థనీయము. వాస్తవస్థితిలో బ్రహ్మాభిన్న మగుపదార్థ మొక్కటియును లే దనియు సర్వమును కల్పితమే యనియుఁగదా మామతము. ఇప్పుడు విచారింపుఁడు. మేము అనాదిత్వహేతువుతో దేనిని సాధింపవలయునో? "జీవాజ్ఞానసంబంధము నట్లే సాధించితిరి కదా!" యనియెదవేమొ. జీవాజ్ఞానములే పరమార్థస్థితిలో లేవనిన వానిసంబంధమును సాధించుట మతములో నెట్లు ప్రవేశింపఁగలదు? "అట్లైన దానిని మహాప్రయాసతో సాధించితి రేల?" యందువేమొ. ఆపని అనాది యగు సంసారవాసనచే మోహితులై "దీని కుత్పత్తి యెన్నఁడు?" అని విచారింపఁదలంచు వారికొఱకై చేయఁబడెను. సిద్ధాంతమునకు మాత్రము దీనిని సాధించుటవలనఁ బ్రయోజనము లేదు. కావున నీయనాదిత్వహేతు వప్రామాణిక మైనను మాసిద్ధాంతమునకు హాని లేదు. ఏమతస్థు లీహేతువుచే తమసిద్ధాంతముల సమర్థింపఁజూతురో వారికే కదా యీ దోషయుక్త మైన సిద్ధాంతభంగము కలుగుట. కావున నవిద్యాజీవులకుఁ గలసంబంధ మనాది యనుటలో సంశయము లేదు. ఇట్టి యవిద్యయే జీవునకు భ్రాంతిని కలిగించుచుఁ దనకుఁదానే సామాన్యముగఁ బ్రకాశించుచుండియు విశేషముగఁ బ్రకాశింపకుండినట్లు చేసినది; తనయందు తనకే విపరీతజ్ఞానమును కలిగించినది

అవ. ఇక నవిద్యాస్వరూపమును సోదాహరణముగ సహేతుకముగ వివరింపుచున్నారు:—

శ్లో. చిదానందమయబ్రహ్మప్రతిబింబసమన్వితా,
తమోరజస్సత్త్వగుణా ప్రకృతి ర్ద్వివిధా చ సా. 15
సత్త్వశుద్ధ్యవిశుద్ధిభ్యాం మాయాఽవిద్యే చ తే మతే,

వ్యా. ఇదానీం ప్రతిబంధహేతుభూతా మవిద్యాం ప్రతిపాదయితుం తన్మూలభూతాం ప్రకృతిం దర్శయతి—చిదానందేతి. యచ్చిదానందరూపం బ్రహ్మ తస్య ప్రతిబింబేన ప్రతిచ్ఛాయయా సమన్వితా యుక్తా తమోరజస్సత్త్వగుణా సత్త్వరజస్తమోగుణానాం సామ్యావస్థారూపా సా ప్రకృతి రిత్యుచ్యతే. సా చ ద్వివిధా ద్విప్రకారా భవతి. తదేవాహ ప్రకారద్వయం దర్శయతి. సహేతుకం ద్వైవిధ్యమేవ దర్శయతి.—సత్త్వేతి. సత్త్వస్య ప్రకాశాత్మకస్య గుణస్య శుద్ధిః గుణాంతరేణాకలుషీకృతతా అవిశుద్ధిః గుణాంతరేణ కలుషీకృతత్వం తాభ్యాం సత్త్వశుద్ధ్యవిశుద్ధిభ్యాం. తే చ ద్విప్రకారే మాయాఽవిద్యే మాయేత్యవిద్యేతి చ మతే సంమతే. విశుద్ధసత్త్వప్రధానా మాయా. మలినసత్త్వప్రధానా అవిద్యేత్యర్థః.

ప. చిదా...సమన్వితా—చిదానందమయ = జ్ఞానానందరూపుఁడైన, బ్రహ్మ = పరబ్రహ్మముయొక్క, ప్రతిబింబ=ప్రతిబింబముతో (అద్దమునందు ప్రతిఫలించినముఖ ప్రతిబింబమువలె మాయయందు ప్రతిఫలించిన బ్రహ్మప్రతిబింబముతో), సమన్వితా=కూడిన దైనదియు, తమోరజస్సత్త్వగుణా=సత్త్వరజస్తమోగుణములే రూపముగాఁగలదియు (సత్త్వరజస్తమోగుణములు హెచ్చుతక్కువలు గాక సమముగ నుండుస్థితియే స్వరూపముగాఁగల), ప్రకృతిః=మూలప్రకృతి కలదు (ఇదియే తనయందలి ప్రతిబింబముయొక్క సాన్నిధ్యమువలన ప్రపంచమును సృష్టించి యందు జీవులను బహువిధములుగ సంచరింపఁజేయుచున్నది.) సా చ=అదియు, ద్వివిధా=రెండువిధము లైనది. తే=ఆ రెండువిధములును, సత్త్వశుద్ధ్యవిశుద్ధిభ్యాం-సత్త్వ=ప్రకాశరూపమగు సత్త్వగుణముయొక్క, శుద్ధి=నిర్మలత్వముచేతను (ఇతరగుణములతో కూడిక లేకపోవుటయె శుద్ధియనఁబడును). అవిశుద్ధిభ్యాం=మాలిన్యముచేతను (ఇతరగుణములతో కలియుటయె మాలిన్యము), మాయావిద్యే=మాయయును అవిద్యయును అని (శుద్ధసత్త్వగుణము మాయ యనియు, అపరిపక్వగుణ మవిద్య యనియు), మతే = అంగీకరింపఁబడుచున్నవి.

తా॥ అవిద్య యనఁగా నజ్ఞాన మని సామాన్యముగ నిదివఱకే తెలుపఁబడి యున్నది ఇఁక దాని విశేషస్వరూపమును వినుఁడు. సర్వప్రపంచమునకును మూలకారణమై మూలప్రకృతి యనునొక తత్త్వము

కలదు. ప్రపంచమున బహుభేదములతో ననుభవములో నున్న సత్వరజస్తమోగుణములు సమానములై యెక్కువతక్కువలు లేక యుండుటయే దానికి స్వరూపము ప్రపంచమునఁ గానవచ్చు శాంతవృత్తి సత్వగుణమనియు, కామక్రోధాదియుక్తమై మనస్సును సంక్షోభింపఁజేయు ఘోరవృత్తి రజోగుణమనియు, మూఢవృత్తి తమోగుణ మనియు తెలిసికొనవలయును. ఈవృత్తులకు గుణములు కారణము లని యైనను చెప్పవచ్చును.

వి. ఇట్టి యీప్రకృతి యనాదినుండియు పరమేశ్వరునియందున్నది; పరమేశ్వరుని నాధారము చేసికొనియే ప్రవర్తింపుచున్నది. దీనికి నద్దమువంటి స్వభావము కలదు. పరమేశ్వరుఁడు దీనియందుఁ బ్రతిబింబించియున్నాఁడు. ఆప్రతిబింబముయొక్క సామర్థ్యమువలననే యిది కార్యముల నాచరింపుచున్నది. ఇంతమాత్రమువలన నద్వైత సిద్ధాంతమునకు భంగము వచ్చునని తలంపవలదు. బ్రహ్మాభిన్నమగు పదార్థము లన్నియు శూన్యరూపములే యనియు, సంసారనిమగ్నులకొఱకై మాత్రమే వ్యావహారిక భేద మంగీకరింపఁబడుచున్నది యనియు జ్ఞప్తియం దుంచుకొనవలయును. మఱియు "ఉనికి" యనునది యొక్కటిగ మాత్రమే యుండవలయు ననుట సామాన్యజ్ఞానమునకుఁగూడ గోచరమగు విషయమే. అవి రెండు కల వనినచో వానికి భేదము కలదనువిషయమును నిరూపించుట యశక్యము కదా. స్వరూపభావములు సమానములై యుండ భేదము కలుగుట సంభవింప దని మున్నే వివరించి యున్నాము. ఈకారణమువలన బ్రహ్మ ప్రకృతులయొక్క సత్తలు (ఉనుకులు) భిన్నములుగ నుండుటకుఁ గూడ వీలు లేదు. కావున నివియన్నియు "ప్రకృతి పురుషులు వేఱు వేఱుగా నున్నారు. పురుషుఁడు ప్రకృతియందుఁ బ్రతిబింబించెను" అనుమొదలగు విషయములన్నియు కేవలవ్యావహారికములగుచుఁ బారమార్థికతత్వమునకు బాధను కలిగింపనేరవు.

ఇట్టి ప్రకృతి రెండువిధములుగ నున్నది. ఒకటి మాయ; రెండవది యవిద్య. ప్రకృతియనఁగా సత్వరజస్తమోగుణముల సామ్యస్థితియే యని యిదివఱకే చెప్పితిమి. అందు సత్వగుణము ప్రకాశరూపమని స్పష్టము చేసితిమి. అది నిర్మలముగ నున్నప్పుడు మాయ యనఁబడును. నిర్మలముగ నుండుట యనఁగా రజస్తమోగుణములతోఁ గలియకుండుటయే. మఱియు నది యపరిశుద్ధ మైనప్పుడ అవిద్య యనఁబడును. అపరిశుద్ధమగుట యనఁగా రజస్తమోగుణములతోఁ గూడుటయే యని తెలిసికొనవలయును. ఇట్లు చెప్పుటచే ప్రకృతియందు కలదని చెప్పఁబడిన బ్రహ్మప్రతిబింబ మీరెండింటియందు నుండవలయునని తేలుచున్నది కదా.

అవ. ఇట్లు అవిద్యాప్రస్తావనమువలన మాయాస్వరూపమునుగూడ వివరించి దానికిఁ (ఆనివరణమునకుఁ) బ్రయోజనమును జెప్పుచున్నాఁడు.—

శ్లో. మాయాబింబో వశీకృత్య తాం స్యాత్సర్వజ్ఞ ఈశ్వరః. 16
అవిద్యావశగ స్త్వన్య స్తద్వైచిత్ర్యా దనేకధా,

వ్యా. యదర్థం మాయాఽవిద్యయోర్భేద ఉక్తస్తదిదానీం దర్శయతి—మాయాబింబఇతి. మాయాబింబః మాయాప్రతిఫలితశ్చిదాత్మా తాం మాయాం వశీకృత్య స్వాధీనీకృత్య వర్తమానః సర్వజ్ఞః సర్వజ్ఞత్వాదిగుణకః ఈశ్వరః స్యాత్. అవిద్యేతి. అవిద్యావశగోఽవిద్యాయాం ప్రతిబింబత్వేన స్థితః తత్పరతంత్రస్తు చిదాత్మాఽన్యోజీవః. స్యాత్ సచ తద్వైచిత్ర్యాత్తస్యా అవిద్యాయా ఉపాధిభూతాయా వైచిత్ర్యాదవిశుద్ధితారతమ్యాదనేకధాఽనేకప్రకారో దేవతిర్యగాదిభేదేన వివిధో భవతీత్యర్థః. * 'యథా ముంజాదిషీకైవమాత్మా యుక్త్యా సముద్ధృతః, శరీరత్రితయాద్ధీరైః పరం బ్రహ్మైవ జాయత' ఇత్యుత్తరత్ర శరీరత్రితయా ద్వివేచితస్య జీవస్య పరబ్రహ్మత్వం వక్ష్యతి—తత్ర తాని కాని త్రీణి శరీరాణి? తత్తదుపాధికో వా జీవః కిం రూపో భవతీత్యాకాంక్షాయాం తత్సర్వం క్రమేణ వ్యుత్పాదయతి సా కారణశరీరమిత్యాదినా—

టీ. మాయాబింబః = శుద్ధసత్త్వరూపిణి యగుమాయయందుఁ బ్రతిబింబించిన బ్రహ్మప్రతిబింబము, తాం=తనకు నుపాధి యైనయామాయను, వశీకృత్య = స్వాధీనము చేసికొని (ఆమాయ శుద్ధప్రకృతి యగుటచే నిర్మల మగునద్దము దీపము నావరింపనట్లు బ్రహ్మప్రతిబింబము నావరింప దనుట). సర్వజ్ఞః = సర్వజ్ఞత్వసర్వేశ్వరత్వాదిగుణములు కల, ఈశ్వరః = ఈశ్వరుఁడు (ఈశ్వరశబ్దముచే వ్యవహరింపఁబడునది). స్యాత్ = అగును (శుద్ధసత్త్వమున నున్నపరమేశ్వరబింబము నీశ్వరశబ్దముచే వ్యవహరించుచున్నామనుట). అన్యః తు = రెండవప్రతిబింబమైతే (మలినసత్త్వరూపిణి యగునవిద్యయందు ప్రతిబింబించియున్న రెండవప్రతిబింబమైతే), అవిద్యావశగః-అవిద్యా = ఆ యవిద్యకు, వశగః=స్వాధీనమైనది (ఆయవిద్య మురికితోఁ గూడినయద్దము దీపప్రకాశమును గూడ తగ్గించునట్లు తనయందలిప్రతిబింబము నాచ్ఛాదించుచున్నది యనుట). తద్వైచిత్ర్యాత్-తత్=ఆ యవిద్యయొక్క, వైచిత్ర్యాత్ = విచిత్రస్వభావములవలన (అవిద్య రజస్తమోగుణములతోఁ గూడిన సత్త్వమే యగుటచే నాగుణములయొక్క సంయోగభేదములవలన ననుట). అనేకధా=నానావిధములుగ నున్నది (ఆసంయోగములో సత్త్వగుణ మధికముగ నున్నప్పుడు దేవరూపముతోను, రజోగుణ మధిక మైనప్పుడు మనుష్యరూపముతోను, తమోగుణ మధికమైనప్పుడు పశుపక్ష్యాదిరూపములతోను నున్నది. ఈ ప్రతిబింబమే జీవశబ్దముచేఁ జెప్పఁబడుచున్నది యని తెలిసికొనవలయును).

తా. ఇచ్చట నొకవిశేషాంశము చెప్పవలసియున్నది. మూల ప్రకృతియందు పరమేశ్వరప్రతిబింబము కలదని చెప్పియున్నాము. ఈ కారణమువలన ప్రకృతిభేదము లగుమాయావిద్యలయందును ఆప్రతి బింబ ముండవచ్చునని సుఖముగనే యూహింపవచ్చును. బింబప్రతిబింబ ములకు భేదము కలుగదు. కావున పరమేశ్వరునియేకరూపమునకు నెప్ప టికిని హాని లేదనియు నిర్ణయింపవచ్చును. ఇంక ప్రకృతము వినుఁడు. ఆమాయావిద్యలు తమయందు గలప్రతిబింబముల కుపాధులనఁబడును. ఉపాధి యనగా నావరణము. అద్దమునందలియవస్థాభేదములవలన ముఖ ప్రతిబింబము దీర్ఘముగాఁగాని, హ్రస్వముగాఁగాని, మలినముగాఁ గాని గానవచ్చినట్టు లీబ్రహ్మప్రతిబింబంబును మాయావిద్యోపాధుల నాశ్ర యించి బహువిధములుగఁ గానవచ్చుచున్నది. ఇంతమాత్రమువలన ముఖ్యబింబమునకుఁ గాని తుదకు ప్రతిబింబమునకైనను గాని ఆవికార ములతో సంబంధము కలుగ దని మఱియొకమాఱు చెప్ప నక్కఱలేదు. అద్దములో నున్న యవస్థాభేదములతో ముఖమునకుఁగాని తత్ప్రతిబింబ మునకుఁగాని సంబంధముండదనుటలో నెవ్వరికిని వివాదము లేదుకదా! అయినను ఇచ్చట నొక్కవిశేషము కలదు. ముఖ మచేతన మగుటచే నుపాధిగతవికారములఁ దనవిగా నది యభిమానించుట లేదు; బ్రహ్మము చేతనుఁ డగుటచే నట్లభిమానించుచున్నాఁడు. ఈయభిమానమే బంధ కారణము. "ఇది యెట్లు సరిపడును? బింబము చేతనమైనను అచేతనమైన ను ప్రతిబింబమునకు దానివలనఁ గలుగునుపకార మేదియు లేదు. అది మాత్ర మెప్పటికి నచేతనమేకదా. ఇట్లుండ ముఖప్రతిబింబ ముపాధిధర్మ ములఁ దనవిగ నభిమానింపలేకున్న బ్రహ్మప్రతిబింబము మాత్ర మెట్లభి మానింపఁగలదు?" అనియెదవేమొ. వినుము. ఇచ్చటఁ బ్రతిబింబమనఁగా లౌకికప్రతిబింబమువంటిదే యని తలంపవలదు. కొన్నివిషయములయం దు దీనితో పోలిక యున్నను మఱికొన్నివిషయములయందు లేదు. ప్రతి బింబ మయ్యును బింబధర్మముల సచ్చిదానందాదుల సమగ్రముగఁ గలిగి యుండుటయే. ఈవిషయమున దృష్టాంతము. "దృష్టాంత మనిన సర్వ విషయములయందును సమానమై యుండవలయును కదా!" యని యెదవేమొ. అట్టినియమము లేదు. ముఖము చంద్రునివలె నున్నది యనిన,

దానియందు (ముఖమునందు) జంద్రునకుఁ గల ప్రకాశాదిగుణములు కొన్ని మాత్రమే యుండును గాని, వెన్నెల కాయుట భూమికి ప్రదక్షిణము సేయుట కలంకము మొదలగునన్ని గుణములును లేవు. వాఁడు మన్మథుని వలెనున్నాఁడనిన నంతసౌందర్యవంతుఁడని మాత్రమే యర్థ మగును గాని శరీరవిహీనుఁడని యర్థ మగునా? కావున దృష్టాంతదార్ష్టాంతికము లకు నేయంశమున పోలిక కావలయు నని యుద్దేశింపఁబడెనో, యాయంశమునమాత్రమే పోలిక కలుగును గాని తక్కినయంశములయందు కలుగదు. ప్రస్తుతవిషయమునందును "అద్దము మొదలగునుపాధులయందలి ధర్మములతో నందలి ప్రతిబింబములకు నెట్లు వాస్తవస్థితిలో సంబంధము లేదో, అట్లు లేకున్నను ఉన్నట్లు మనుష్యులచే నెట్లు భావింపఁబడుచున్నదో, అట్లే యీ బ్రహ్మమునకును మాయాఽవిద్యాసంబంధము లేదు; లేకున్నను ఉన్నట్లు భావింపఁబడుచున్నది" అనునంశమున మాత్రమే ప్రతిబింబముతో పోలిక యుద్దేశింపఁబడెను. ఈయర్థము సిద్ధించుటకై మాత్రమే "బ్రహ్మము మాయాఽవిద్యలయందు ప్రతిబింబించియున్నాఁడు" అని చెప్పఁబడెను. (విశేషము ఎలయువారు నాచే రచింపఁబడిన బ్రహ్మసూత్రార్థచంద్రిక, అంశాధికరణము. అ. ౨. పా. 3. సూ. ४3-५3 చూచుకొనునది). ఇఁక ప్రకృతము ననుసరింతము. ఈమాయాఽవిద్యలలో మొట్టమొదటిదానికిఁ గారణోపాధి యనియు, రెండవదానికిఁ గార్యోపాధి యనియుఁ బేర్లు. మాయ నిర్మలమైనది యగుటచే నందలి ప్రతిబింబము దానిధర్మములఁ (మాయాధర్మము లగు స్వచ్ఛత్వాదులఁ) దనవిగ భావించినను స్వస్వరూపస్థితినుండి భ్రంశము నొందలేదు; సత్త్వగుణము జ్ఞానరూప మగుటచే సర్వాధికమగుటచే సర్వనియామక మగుటచే (సత్త్వగుణము చిత్తమునకు శాంతిని కలిగించి చక్కనియాలోచనను పుట్టించును. కావున దానివలన నేయేవిషయమును నెట్లెట్లు నిర్వహింపవలసినదియు కరతలామలకముగ గోచర మగుచున్నది యనుట యనుభవసిద్ధము. ఇట్టిసామర్థ్యమునకుఁ గారణ మగుటచే నదియే సర్వనియామక మని చెప్పఁబడెను. (సర్వశక్తియుక్తమగుటచే (సత్త్వమున నిలచిన యోగులు కూడ జగత్సృష్టిప్రళయములందు సహితము సామర్థ్యము కలిగియున్నారనిన శుద్ధతత్త్వము యొక్క ప్రభావమునుగూర్చి

యేమి చెప్పవలయును).ఇది సర్వజ్ఞము, సర్వాధికము,సర్వనియామకము, సర్వశక్తియుక్తము మాత్రమే యై సర్వప్రపంచమును నిర్మింపఁగలుగు చున్నది. ఆమాయాసహితపరమేశ్వరప్రతిబింబమే పాలు పెరుగుగా మారినట్లు అసహాయమై ప్రపంచరూపముతోఁ బరిణమించినది. ఇందఁను పరిణామ ముపాధియగుమాయకే గాని యందలి ప్రతిబింబమునకుఁ గాదని తెలిసికొనవలయును.(ఈవిషయము ముమ్ముందు వివరింపఁబడును) ఈవిధముగ మాయయందలి ప్రతిబింబము జగత్కారణ మగుటచే దానికిఁ (మాయకుఁ) గారణోపాధి యని పేరు కలిగినది. ఇందలిప్రతి బింబమునకుఁ బైన వర్ణించినవిధముగ మాయాసంబంధము స్వరూపభ్రంశకారణము కాకుండుటచే "ఆప్రతిబింబము మాయను వశపఱచుకొని యెను." అని చెప్పఁబడెను. ఈబింబమునకే యీశ్వరుఁడని పేరు. ఇఁక రెండవది యగునవిద్య కార్యోపాధి. కార్యమనఁగా సృజింపఁబడినది. ఈయుపాధియందున్న ప్రతిబింబమునకు జీవుఁడని పేరు. వాస్తవస్థితి లోఁ గార్యమనునదియే లేకున్నను మూలప్రకృతియొక్క ప్రభావము వలన నది తోఁచుచున్నది యని యిదివఱకే చెప్పియున్నాము. ఈజీవుఁడు తానును శుద్ధబ్రహ్మమే యైనను సృజింపఁబడినవానివలె (పరతంత్రునివలె) భ్రాంతిచే తనను భావించుకొనుచున్నాఁడు. ఈయవిద్య యపరిశుద్ధసత్వగుణమే రూపముగఁ గలది యగుటచే దీనిధర్మములఁ దనవిగ భావించుటవలన నందలిప్రతిబింబమునకు స్వస్వరూపచ్యుతి కలిగినది; పరమార్థస్థితిలో లేకున్నను కలిగినటైనది. అందలిసత్వగుణము రజస్తమోగుణ సంసర్గచే శుద్ధము కాకపోవుటచేతను తనజ్ఞానశక్తి నత్యల్పముగ మాత్రమే వెల్లడింపఁగలది యగుటచేతను ఆప్రతిబింబము అపరిశుద్ధంబును కించిద్‌జ్ఞంబును కామరాగాదియుక్తంబు నైనది. ఇట్లు స్వరూపస్థితి మార్పునొందుటచే "అవిద్యాప్రతిబింబ మవిద్యకు లోపడినది" యని చెప్పఁబడెను. ఈవిధముగ జీవుఁ డవిద్యావశగతుఁడై సంసారచక్రమునఁ బరిభ్రమించుచున్నాఁడు. ఆయవిద్య గుణత్రయసంబంధమువలన వచ్చినది కావున నాసంయోగములోని భేదములవలన నానాభేదముల నొందుచున్నాఁడు. ఆసంయోగమునందు జీవుఁడు సత్వగుణ మధికమైనచో దేవత యనియు, రజోగుణ మధికమైనచో మనుష్యుఁడనియు,

తమోగుణ మధిక మైనచో పశుపక్ష్యాదు లనియుఁ బిలువఁబడుచున్నాఁడు. ఇట్లు ఆజీవుఁడు తనను కార్యభూతునిగఁ (పరమేశ్వరునిచే సృజింపఁబడినవానిగఁ) దలంచుకొనుచుండుటచేఁ గార్య మయ్యెను; ఆతనియుపాధి గావున నవిద్యయుఁ గార్యోపాధి యయ్యెను. సర్వవ్యవహారములును భ్రాంతిసిద్ధము లనువిషయమును బాగుగ జ్ఞప్తియందుంచుకొనవలయును.

వి. ఇది యుక్తముగ నుండలేదు. ప్రతిబింబము కావలయు ననిన రెండుపదార్థములును (బింబమును ప్రతిబింబమును గ్రహించుదర్పణాదులును) దూరదూరములుగ నుండవలయును. ఇచ్చట రెండును సర్వవ్యాపకములే. ఇట్లుండ ప్రతిబింబ మెట్లు కలుగును? మఱియు నీప్రకృతికి పరమేశ్వరునియునికికంటె భిన్నమగునునికియే లేదని కూడఁ జెప్పితిరి కదా!" అనియెదవేమొ వినుము. ఈప్రతిబింబవిషయమును గూర్చి యిదివఱకే చాలినంతవఱకు వివరించియున్నాము. దృష్టాంతదార్ష్టాంతికములకు సంపూర్ణ మగు పోలిక యుండవలసినపని లేదనికూడ నిరూపించి యున్నాము. "బ్రహ్మము ప్రతిబింబించెను" అనుటకు "లోకమున ప్రతిబింబములకు నుపాధివికారములు లేకున్నను కలిగియున్నట్లు భావింపఁబడుచున్నవిధంబుననే పరమేశ్వరునకును నుపాధివికారములు లేకున్నను సంబంధమాత్రమువలన నవి యథార్థముగనే కలవని భ్రాంతిచేఁ దలంపఁబడుచున్నవి" అనుటయే తాత్పర్యమని చెప్పియున్నాము. కావున నీప్రశ్నమునకు నిచట నవకాశము బొత్తిగనే లేదు. ఉపాధులవలె బ్రహ్మము ఆత్మభిన్న మగుపదార్థమునం దెప్పటికిని ప్రతిబింబించినవాఁడు కాఁడు కదా! అయినను ఈపూర్వపక్షము ఖండించుటకు యుక్తులు లేకపోలేదు. ప్రతిబింబించునప్పుడు పరిచ్ఛిన్నప్రమాణములు కల రెండు పదార్థములు పరస్పరము భిన్నస్థానములలో నుండవలయు ననుట యొకనియమము కాదు. ఆకాశము సర్వవ్యాపక మనుట యందఱు నంగీకరించిన విషయమే. వాయ్వాది సర్వభూతములు నాయాకాశమునందే నిలచియున్నవి యనుటయుఁ బ్రత్యక్షమే. అవకాశ మిచ్చునది యంతయు నాకాశమే కదా! ఇట్టి యీయాకాశము తనయందే నిలచియున్న జలములలో ప్రతిబింబించుచుండుటను మనము చూచుచున్నాము. "నక్షత్రాదులు మాత్రమే ప్రతిబింబించుచున్నవిగాని యాకాశము ప్రతిబింబించుట లేదు" అనియెదవేమొ అట్లుకాదు. ఆకసమున నక్షత్రాదు లెట్లు గానవచ్చుచున్నవో అట్లే జలమునందును గానవచ్చుచున్నవి గావున, వానిమధ్యమున నున్నయాకాశముఁగూడ జలమున గానవచ్చుచున్న దనియే చెప్పతీరవలయును. లేకున్న నచ్చట నవకాశము గానవచ్చుటకుఁ గారణ మేమి? "ఆకాశమునకు శబ్దము మాత్రమే గుణ మనియు, నది కన్ను

లకు గానరా దనియు నందఱు నంగీకరించి యున్నారు. ఇట్లుండ దానికి ప్రతిబింబ మెక్కడిది? బింబమే కానరాకుండిన దానికి ప్రతిబింబ ముండునా?" అనియెదవేమొ. ఇప్పుడు మేము పారమార్థి కాకాశమును గూర్చి మాటలాడుట లేదు; "ఇది యాకాశము నల్లగా నున్నది" అని సర్వసాధారణముగ వ్యవహరింపఁబడుచున్న భ్రాంతిసిద్ధాకాశమును గూర్చియే మాటలాడుచున్నాము. "ఇట్టైన నది సర్వవ్యాపకము కాదు కదా!" అనియెదవేమొ వినుము. విచారదృష్టిచే నారసిన నీవిషయము తెలియవచ్చుచున్నది కాని సామాన్యులదృష్టికి నాభ్రాంతిసిద్ధాకాశముఁగూడ సర్వవ్యాపకమే. సామాన్యులు ఆకాశమును నీలవర్ణము కలదానినిగాను, పూర్వభాగమున మాత్రమే యున్నదానినిగాను తలంచియు దానిసర్వవ్యాపకత్వము నంగీకరించియున్నారు; సమీపమున నున్నప్పు డేమియుఁ గానరా దనియు, దూర మగుకొలఁది కొంచెము గోచర మగు ననియుఁ గూడఁ జెప్పుచున్నారు. కావున నిట్టి యీసామాన్యులపక్షము నాశ్రయించియే యట్లు చెప్పఁబడెను. బ్రహ్మప్రతిబింబవిషయము కూడ నిట్టిదియే. అదియు సామాన్యుల యభిప్రాయము నాశ్రయించి చెప్పఁబడునదియే. విచారించిన బ్రహ్మాభిన్నపదార్థమే యుండదని యనేకపర్యాయములు నిరూపించియున్నాము. కావున సర్వవ్యాపకమగు నాకాశము తనయందున్న జలములలో నెట్లు ప్రతిబింబించెనో యట్లే పరమేశ్వరుండును తనయందే యున్నప్రకృతియందు ప్రతిబింబించియున్నాఁడు. మఱియొకవిశేషము. ఆయాకాశము మేఘములయందలిజలములయందును, వానిచే కలిగిన ఘటస్థితజలములయందును ప్రతిబింబించినట్లు, ఆ యీశ్వరుండును శుద్ధసత్వరూపిణి యగు మాయయందును తత్పరిణామభేద మగు నవిద్యయందును ప్రతిఫలించియున్నాఁడు. (మాయ తన శుద్ధసూక్ష్మస్వరూపమును [సత్వగుణ మొక్కటియే స్వరూపముగ కలిగి యుండుటను] విడిచి రజస్తమస్సంసర్గచే స్థూలభావమును జెందుటయే కదా యవిద్యకు స్వరూపము. ఇది మాయాపరిణామ మనుటలో సంశయ మేమి?) మేఘజలము ఘటజలమునకుఁ గారణమైనట్లు మాయ యవిద్యకుఁ గారణము. ఘటజలము మేఘజలమునకుఁ గార్య మైనట్లు అవిద్య మాయకుఁ గార్యము. ఈకారణమువలనఁగూడ మాయ కారణోపాధి (కారణభూత మగునుపాధి). అవిద్య కార్యోపాధి.—

అవ. ఈవిధముగ జీవేశ్వరతత్వములను బోధించి జీవోపాధిని సవిమర్శముగ విమర్శింపుచున్నాఁడు. ఈవిమర్శవలన జవునియందు భ్రాంతిచే నారోపింపఁబడుచున్న యుపాధిధర్మము లన్నియు తేటపడు ననియు, దానిచే ముముక్షువులు ఆధర్మముల భ్రాంతికల్పితములుగ నెఱిఁగి పరిహరించి జీవుని ప్రత్యేకముగ విభాగించి యెఱుంగఁ గలుగుదు రనియు నభిప్రాయము.

శ్లో. సా కారణశరీరం స్యాత్ ప్రాజ్ఞ స్తత్రాఽభిమానవాన్. 17

వ్యా. సాఽవిద్యా కారణశరీరం స్థూలసూక్ష్మశరీరాదికారణభూతం ప్రకృత్యవస్థావిశేషత్వా త్కారణముపచారాద్భిర్యతే తత్త్వజ్ఞానాద్వినశ్యతి చేతి శరీరం స్యాత్తత్ర కారణశరీరేఽభిమానవాన్ తాదాత్మ్యాధ్యాసేనాఽహ మిత్యభిమానవాన్ జీవః ప్రాజ్ఞః ప్రజ్ఞా అవినాశిస్వరూపా ఽనుభవరూపా యస్య స ప్రజ్ఞః—ప్రజ్ఞ ఏవ ప్రాజ్ఞః ఏతన్నామకః. స్యాదిత్యర్థః.

టీ. సా = ఆయవిద్య, కారణశరీరం = జీవునకుఁగారణశరీరము ప్రపంచమునకుఁ గారణంబును ఆవరణ మగుటచే శరీరమువంటిదియుఁగావున దానికిఁ గారణశరీరమను పేరు కలిగెను. ప్రకృతి యంతయు నొక్కటియే కావున నవిద్యయు జగత్కారణమే. [ద్వైతవివేకమనునాల్గవప్రకరణమున జీవేశ్వరసృష్టులు ప్రత్యేకముగఁగూడ వివరింపఁబడి యున్నవి]. స్యాత్ = అగును. తత్ర = దానియందు, అభిమానవాన్ = ఆత్మాభిమానము కలజీవుఁడు, ప్రాజ్ఞః = ప్రాజ్ఞుఁ డనంబడును. (అదియే జీవత్వమునకు నారంభము. కావున జ్ఞానశక్తి సంపూర్ణమై యెన్నటికిని నశింపకపోవుటచే నీపేరు కలిగినది).

తా. పైన జీవోపాధిగా వర్ణింపఁబడిన యవిద్య యాతనికిఁ గారణశరీర మగును. ప్రపంచమునకుఁ గారణమై శరీరమువలె నాతని నావరించునదియైయుండుటచే దాని (అవిద్యను) నిట్లు వ్యవహరించుచున్నాము. మాయావిద్యలు రెండును ప్రకృతియే. కావున రెండింటికిని జగత్కారణత్వము కలదని తెలిసికొనవలయును. అవిద్య మాయాపరిణామభూతయని చెప్పఁబడియున్నను జగత్కారణ మగుటకు విరోధము లేదు. పరిణామమని చెప్పుట కూడ స్థూలసూక్ష్మావస్థల నాశ్రయించియే యని వివరించియే యున్నాము. ఈవిధముగఁ దనకుఁ గారణశరీరమగునవిద్యను ఆత్మగా నభిమానించుచు దానిధర్మములఁ దనవిగ భ్రాంతి నొందుచు నున్నప్పుడు జీవుఁడు ప్రాజ్ఞుఁడనఁబడును. ఇది (అవిద్యావరణము). ఆతని స్వరూపభ్రంశమునకు ప్రథమసోపాన మగుటచే నట్లు వ్యవహరింపఁబడుచున్నాఁడు. ప్రాజ్ఞుఁడనగాఁ బండితుఁడు. యథార్థస్వరూపము జ్ఞానమే. కావున నిట్లు వ్యవహారము గలిగెను. మఱియు

"నేను సంసారిని, దుఃఖిని" అనుసంకల్పములకంటె "నేను సృష్టికర్తను, సర్వవిభాగముల నేర్పఱచితిని" అనుసంకల్పములు శ్రేష్ఠములుకదా! కారణాభిమానికి నిట్టిసంకల్పములే కలుగవలసి యుండుటచేతఁ గూడ నీతనిని ప్రాజ్ఞశబ్దముతో వ్యవహరింపవచ్చును. ఈతఁడు తక్కినవారల కంటె (సంసారులకంటె) బుద్ధిమంతుఁడేకదా!

అవ. ఇట్లు కారణశరీరోపాధిని వివరించి సూక్ష్మశరీరమును వివరించుచున్నాఁడు:—

శ్లో. తమఃప్రధానప్రకృతే స్తద్భోగా యేశ్వరాజ్ఞయా,
వియత్పవనతేజోఽంబుభువో భూతాని జజ్ఞిరే. 18
సత్వాంశైః పంచభి స్తేషాం క్రమా ద్ధీంద్రియపంచకమ్,
శ్రోత్రత్వగక్షిరసనఘ్రాణాఖ్య ముపజాయతే. 19
తై రంతఃకరణం సర్వై ర్వృత్తిభేదేన త ద్ద్విధా,
మనో విమర్శరూపం స్యా ద్బుద్ధిః స్యా న్నిశ్చయాత్మికా. 20
రజోంశైః పంచభి స్తేషాం క్రమా త్కర్మేంద్రియాణి తు,
వాక్పాణిపాద పాయూపస్థాభిధానాని జజ్ఞిరే. 21
తై స్సర్వై స్సహితైః ప్రాణో వృత్తిభేదా త్స పంచధా,
ప్రాణోఽపాన స్సమాన శ్చోదానవ్యానౌ చ తే పునః. 22
బుద్ధికర్మేంద్రియప్రాణపంచకై ర్మనసా ధియా,
శరీరం సప్తదశభిః సూక్ష్మం త ల్లింగ ముచ్యతే. 23
ప్రాజ్ఞ స్త త్రాభిమానేన తైజసత్వం ప్రపద్యతే,
హిరణ్యగర్భతా మీశ స్తయో ర్వ్యష్టిసమష్టితా. 24

వ్యా. క్రమప్రాప్తం సూక్ష్మశరీరం తదుపాధికం జీవం వ్యుత్పాదయితుం తత్కారణాకాశాదిసృష్టిమాహ—తమఃప్రధానేతి. తద్భోగాయ తేషాం ప్రాజ్ఞానాం భోగాయ సుఖదుఃఖసాక్షాత్కారసిద్ధయే తమఃప్రధానప్రకృతేస్తమోగుణ ప్రధానాయాః ప్రకృతేః పూర్వోక్తాయా ఉపాదానకారణభూతాయాః సకాశాదీశ్వరాజ్ఞయా ఈశనాదిశక్తియుక్తస్య జగదధిష్ఠాతురాజ్ఞయా ఈక్షాపూర్వకసర్జనేచ్ఛారూపయా నిమిత్తకారణభూతయా వియదాదిపృథివ్యంతాని పంచభూతాని జజ్ఞిరే ప్రాదుర్భూతా న్యుత్పన్నానీత్యర్థః.

భూతసృష్టి మభిధాయ భౌతికసృష్టి మభిదధాన ఆదౌ జ్ఞానేంద్రియసృష్టి మాహ—సత్త్వాంశైరితి. తేషాం వియదాదీనాం పంచభిః సత్త్వాంశైః సత్త్వగుణభాగై రుపాదానభూతైః శ్రోత్రత్వగక్షీరసనఘ్రాణాఖ్యం ధీంద్రియపంచకం ధీంద్రియాణి. తేషాం పంచకం క్రమాదుపజాయతే. ఏకైకభూతసత్త్వాంశా దేకైకమింద్రియం జాయత ఇత్యర్థః. 19.

సత్త్వాంశానాం ప్రత్యేకమసాధారణకార్యాణ్యభిధాయ సర్వేషాం సాధారణం కార్యమాహ—తైరితి. తైః సహ సత్త్వాంశైః సర్వైః సంభూయ వర్తమానై రంతఃకరణం మనోబుద్ధ్యుపాదానభూతం ద్రవ్యముపజాయత ఇత్యనుషంగః. తస్యావాంతరభేదం సనిమిత్తమాహ—వృత్తీతి. తదంతఃకరణం వృత్తిభేదేన పరిణామభేదేన ద్విధా ద్విప్రకారం భవతి. వృత్తిభేదమేవ దర్శయతి—మన ఇతి. విమర్శరూపం విమర్శః సంశయాత్మికా వృత్తిః సా స్వరూపం యస్య తత్తథా తన్మనః స్యాత్. నిశ్చయాత్మికా నిశ్చయోఽధ్యవసాయస్స ఆత్మా స్వరూపం యస్యాస్సా నిశ్చయాత్మికా సా వృత్తి ర్బుద్ధిః స్యాత్. 20.

క్రమప్రాప్తానాం రజోంశానాం ప్రత్యేకమసాధారణకార్యాణ్యాహ—రజోంశైరితి. తేషాం వియదాదీనామేవ పంచభీ రజోంశై రజోభాగైస్తూపాదానభూతై ర్వాక్పాణిపాదపాయూపస్థాభిధానాని ఏతన్నామకాని కర్మేంద్రియాణి క్రియాజనకాని ఇంద్రియాణి జజ్ఞిరే. 21.

రజోంశానామేవం సాధారణం కార్యమాహ—తై స్సర్వైరితి. సహితైః సంభూయ కారణతాం గతైః ప్రాణో జాయత ఇతి శేషః. తస్యావాంతరభేద మాహ—వృత్తిభేదాదితి. స ప్రాణో వృత్తిభేదాత్ప్రాణనాదివ్యాపారభేదాత్ పంచ ప్రకారో భవతి. వృత్తిభేదానేవ దర్శయతి—ప్రాణ ఇతి. తే పునస్తే తు భేదాః ప్రాణాదిశబ్దవాచ్యా ఇత్యర్థః. 22.

యదర్థమాకాశాదిప్రాణాంతానాం సృష్టిరుక్తా తదిదానీం దర్శయతి:—బుద్ధీతి. బుద్ధయో జ్ఞానాని కర్మాణి వ్యాపారా స్తజ్జనకానీంద్రియాణి బుద్ధీంద్రియాణి కర్మేంద్రియాణి చేత్యర్థః. బుద్ధికర్మేంద్రియాణి చ ప్రాణాశ్చ బుద్ధికర్మేంద్రియప్రాణాః తేషాం పంచకాని తైర్మనసా విమర్శాత్మకేన ధియా నిశ్చయరూపయా బుద్ధ్యా చ సహ సప్తదశభిః సప్తదశసంఖ్యాకైః సూక్ష్మశరీరం భవతి తస్యైవ సంజ్ఞాంతరమాహ—"తల్లింగ" మితి ఉచ్యతే వేదాంతేష్విత్యర్థః. 23.

ఏవం సూక్ష్మశరీర మభిధాయ తదభిమానిత్వప్రయుక్తం ప్రాజ్ఞేశ్వరయోరవస్థాంతరం దర్శయతి—ప్రాజ్ఞ ఇతి. ప్రాజ్ఞో మలినసత్త్వప్రధానాఽవిద్యోపాధికో జీవః

తత్ర తేజశ్శబ్దవాచ్యాంతఃకరణోపలక్షితలింగశరీరేఽభిమానేన తాదాత్మ్యాభిమానేన తైజసత్వం తైజసనామకత్వం ప్రపద్యతే ప్రాప్నోతి ఈశః విశుద్ధసత్వప్రధానమాయోపాధికః పరమేశ్వరస్తత్ర శరీరేఽహమిత్యభిమానేన హిరణ్యగర్భతాం హిరణ్యగర్భసంజ్ఞకత్వం ప్రపద్యత ఇత్యనుషంగః తైజసహిరణ్యగర్భయోర్లింగ శరీరాభిమానే సమానే సతి తయోః పరస్పరం భేదః కింనిబంధన ఇత్యత్ర ఆహ—తయోరితి. తయోః తైజస హిరణ్యగర్భయో ర్వ్యష్టిత్వం సమష్టిత్వం భవతి. అతఏవ భేద ఇత్యర్థః. 24.

టీ. తద్భోగాయ - తత్ = ఆజీవునకు, భోగాయ = కర్మఫలభోగము కలుగుటకొఱకు (జీవునకు కర్మఫలము పూర్వకల్పమునుండి వచ్చె నని గ్రహించునది). ఈశ్వరాజ్ఞయా-ఈశ్వర=మాయయందు ప్రతిబింబించియున్నబ్రహ్మముయొక్క, ఆజ్ఞయా = ఆజ్ఞచే, తమఃప్రధానప్రకృతేః-తమఃప్రధాన=తమోగుణమే ముఖ్యముగఁగల, ప్రకృతేః=మూలప్రకృతినుండి(తమోగుణము మిగుల నధికముగనున్నగుణసంయోగమునుండి), వియత్ ...భువః-వియత్=ఆకాశము, పవన=వాయువు, తేజః=అగ్ని, అంబు=జలము, భువః=భూమి, అను, భూతాని=భూతములు (పంచభూతములు. ఇవి సూక్ష్మభూతములు). జజ్ఞిరే=జనించెను (త్రాటియందు సర్పము జనించునట్లు భ్రాంతివలన జనించె ననుట. జీవుఁడు పూర్వకర్మసంస్కారమువలన పరమేశ్వరుని పంచభూతరూపునిగ సంభావించె ననుట)18. తేషాం = ఆసూక్ష్మభూతములయొక్క, పంచభిః=అయిదైన, సత్వాంశైః = సత్వగుణభాగములచే (ఈభూతములు త్రిగుణసంయోగమువలన జనించినవి. కావున నందు సత్వరజోభాగములు కూడఁ గొంత యుండవలయు నని గ్రహింపవలయును). క్రమాత్ = వరుసగ, శ్రోత్ర ...ఆఖ్యం-శ్రోత్ర=చెవి, త్వక్=చర్మము, అక్షి=కన్ను, రసన = నాలుక, ఘ్రాణ = నాసిక, ఆఖ్యం = అను పేర్లుగల, ధీంద్రియపంచకమ్ = జ్ఞానేంద్రియము లైదును(శబ్దస్పర్శాదులను గ్రహించును కావున వీనికీపేర్లు కలిగెను). ఉపజాయతే=పుట్టుచున్న (ది) వి, (భూతసత్వాంశములలో నాకాశాదిసత్వాంశముల వలన శ్రోత్రాదులు కలిగె ననుట. ఇదియు పరమేశ్వరు నాయారూపములతో భావించుటయే యని తెలిసికొనవలయును. సృష్టియంతయు నిట్లు భావనామాత్రమే యనిగ్రహించునది).19. తైః=ఆసత్వాంశములు, సర్వైః=మొత్తముగకూడి(సత్వభాగ మంతయుఁ గలసి యనుట). అంతఃకరణం=అంతఃకరణము(లోపలనుండి యింద్రియములమూలమున సర్వవిషయముల గ్రహించుపదార్థము) [ఉపజాయతే]. తత్ = ఆయంతఃకరణము, వృత్తిభేదేన=కార్యభేదములచే, ద్విధా = రెండువిధము లగుచున్నది. (భూతములయందలి సత్వభాగములలో కొంత సముదాయముగాను, కొంత ప్రత్యేకముగాను గ్రహించినచో సముదాయ మంతఃకరణమనియు ప్రత్యేకభాగములింద్రియము లనియుఁ జెప్పఁబడునని

గ్రహింపవలయును. ఇంతయే కాని అంతఃకరణ మింద్రియసముదాయరూపము కాదు.) విమర్శరూపం = విచారముచేయుటయే స్వరూపముగాఁ గల అంతఃకరణము (ఏవిషయముసైన విమర్శించుసమయమున ననుట). మనః=మనస్సు, స్యాత్ = అగును. నిశ్చయాత్మికా=నిశ్చయించునంతఃకరణము (ఇచ్చట ప్రధాన మగుబుద్ధిశబ్దమునుబట్టి స్త్రీలింగము ప్రయోగింపఁబడెను.) బుద్ధిః=బుద్ధి [స్యాత్] [తేషాం] [పంచభిః], 20. రజోంశైః తు= రజోగుణభాగములచేతనైతే (ప్రత్యేకముగ గ్రహింపఁబడినభాగములచేత), వాక్ ... అభిధానాని-వాక్ = వాక్కు, పాణి = హస్తములు, పాద = పాదములు, పాయు = గుదము, ఉపస్థ, అభిధానాని = అను పేర్లుగల, కర్మేంద్రియాణి = కర్మేంద్రియములు (ఇవి పనిచేయునవి కావున నీపేరు వీనికిఁ గలిగెను), [జజ్ఞిరే] 21. తైః = ఆరజోగుణభాగములు, సర్వైః = అన్నియు, సహితైః = కూడినచో (మొత్తముగ గ్రహింపఁబడినరజోగుణభాగములు), ప్రాణః = శరీరధారణహేతువగు వాయువు [ఉపజాయతే] (ఇచ్చటఁగూడ మునుపటివలెనే ప్రాణము నింద్రియసముదాయరూపముగ గ్రహింపఁగూడదు). సః = ఆవాయువు, వృత్తిభేదాత్ = కార్యభేదములవలన, పంచధా = అయిదువిధములుగ నుండును. తే పునః = ఆవాయువులు మరల, ప్రాణః = ప్రాణవాయువు, అపానః = అపానవాయువు, సమానః చ = సమానవాయువు, ఉదానవ్యానౌ చ = ఉదానవ్యానవాయువులు అగుచున్నవి. (ఇందు ప్రాణవాయువు హృదయమున నుండి ముక్కురంధ్రములగుండ వెలి నుచ్చ్వసించుచునుండును. అపానవాయువు గుదస్థానమున నుండి మలమూత్రముల వెడలించుచుండును. సమానవాయువు నాభియందుండి యాహారమును పచనముచేయుసమయమున జఠరాగ్నికి తోడుపడుచుండును. ఉదానవాయువు కంఠమునందుండి యాహారమును లోనికి గొనుచుండును. వ్యానవాయువు సర్వశరీరమున వ్యాపించి రక్తమును ప్రసరింపఁజేయుచు నాడులలోనుండును సర్వత్ర యుండును.) 22. బుద్ధి...కర్మ... = బుద్ధి = జ్ఞానసాధనము లగును, కర్మ=కర్మసాధనములును, అగు, ఇంద్రియ=జ్ఞానకర్మేంద్రియములయొక్కయు, ప్రాణ=ప్రాణవాయువులయొక్కయు, పంచకైః=అయిదింటితోఁగూడినసముదాయముల చేతను (జ్ఞానేంద్రియములైదు, కర్మేంద్రియములైదు,ప్రాణవాయువులైదుఁ గలసి పదునేనింటితోడను), మనసా = మనస్సుతోడను, ధియా=బుద్ధితోడను గూడ, సప్తదశభిః= పదునేడుతత్త్వములతో, సూక్ష్మం శరీరం = సూక్ష్మశరీరము (సూక్ష్మభూతములవలన నేర్పడినదై కన్నులకు గానరానిది యగుటచే నిది సూక్ష్మమనఁబడును). [ఉపజాయతే] తత్ = ఆసూక్ష్మశరీరమే, లింగం=లింగశరీరమనియు, కల్పితే=చెప్పఁబడుచున్నది (సృష్టియంతయు భావనామాత్రమే యని మఱియొకచోట చెప్పఁబడుచున్నాను). 23. తత్ర = ఆసూక్ష్మ

శరీరమునందు, అభిమానేన=ఆత్మాభిమానముచేత (ఇదియే నేను. ఆకలి దప్పి మొదలగునవి నాకే గలవు. సర్వేంద్రియకార్యముల నేనే చేయుచున్నాను అనునభిమానమువలన), ప్రాజ్ఞః=ఇదివరకు కారణశరీరోపాధిచేఁ బ్రాజ్ఞుఁడని వ్యవహరింపఁబడుచున్నజీవుఁడు, తైజసత్వం = తైజసుఁడను పేరును (ఈసూక్ష్మశరీరము తేజోరూప మగుటచే నిందలిజీవునకీపేరు కలిగెను.) ప్రపద్యతే=పొందుచున్నాఁడు. ఈశః = ఈశ్వరుఁడు (మాయయందున్నప్రతిబింబము), తత్ర-అభిమానేన (ఆయీశ్వరుఁడే మాయాసహితుఁడై ప్రపంచరూపముగఁ బరిణమించుచున్నాఁడుగావున నాతనికిఁగూడ సూక్ష్మశరీరమునందు ప్రవేశము కలదు. ఆత్మాభిమానము సర్వసాధారణ మని యిదివఱకే వివరించియున్నాను). హిరణ్యగర్భతాం=హిరణ్యగర్భుఁ డను పేరును (ఈతఁడే చతుర్ముఖుఁడు. ఈతఁడే జీవసృష్టికి మొట్టమొదటివాఁడు), ప్రపద్యతే. తయోః = ఆజీవేశ్వరులకు, వ్యష్టిసమష్టితా= క్రమముగ వ్యష్టి యనియు, సమష్టియనియు వ్యవహారము కలదు. (ఇదియే వారికి భేదకారణము. పూర్వకల్పమున ననుభవించియున్న యనుభవము నాశ్రయించి తత్సంస్కారమువలన జీవులచే నీకల్పమున పరమేశ్వరుఁడే నానావిధములుగఁ జూడఁబడుచున్నాఁడనుటయే సృష్టికి తాత్పర్యము). 24.

తా. మాయాబింబ మగునీశ్వరుఁడు మాయాసహితుఁడై ప్రపంచరూపమునఁ బరిణమించుచున్నాఁడని సూచించియున్నాము ఇది కేవల జీవేశ్వరవిభాగజ్ఞానార్థమై చెప్పఁబడెను కాని ప్రకృతియందు మాయ యనువిభాగము ప్రత్యేకముగను, అవిద్య యనువిభాగము ప్రత్యేకముగను చీల్పఁబడియుండలేదు. కావున "ప్రకృతియందలి ప్రతిబింబము దానితోఁ గూడి ప్రపంచరూపముగఁ బరిణమించుచున్న దనుటయే దానికభిప్రాయము. వాస్తవస్థితిలోఁ బ్రకృతికే పరిణామము కాని ప్రతిబింబమునకు లేదు కావున నీసిద్ధాంతమువలన లోపమేమియు రాదు. ఈశ్వరునిశుద్ధత్వమునకును జీవునియశుద్ధత్వమునకును భంగము రాదు. బ్రహ్మప్రతిబింబముయొక్క సహాయముచేఁ బ్రకృతి ఏయేరూపములతోఁ బరిణామమును జెందుచుండునో ఆయారూపములనందెల్ల వీరలు (ఈజీవేశ్వరులు) తమస్వభావములతోనే (శుద్ధ్యశుద్ధులతోనే) ప్రవేశింపవచ్చును. వాని నెల్లఁ దమయాత్మలుగ నభిమానింపవచ్చును. ప్రకృతి యెట్లెట్లు పరిణమించినను దానియందుండు శుద్ధసత్వమలినసత్వాదులకు నాశము కలుగదు కదా!

వి. ఈ యీశ్వరుఁడు శుద్ధుఁడగుటచే నీతనిసంకల్పములు నియతముగ సిద్ధించుచుండును. యోగిశక్తిసామాన్యులవిషయమే యట్లుండ నింక ప్రథమప్రతిబింబ మగుపరమేశ్వరునిగూర్చి యేమి చెప్పవలయును? ఉపాధివశమున నాతనికి సర్వజ్ఞత్వాదులు కలిగిన తెఱంగు మున్నె వివరించితిని. సంకల్పముకూడ నట్లే కలుగవచ్చును కదా! ఇదియే యీశ్వరాజ్ఞ. మాయాప్రతిబింబమునకు నుపాధిసంసర్గవలన కలిగిన స్రష్టృత్వాభిమానమే యీశ్వరాజ్ఞ. బ్రహ్మము ప్రకృతికి సృష్టియందు సహాయ మాచరించుటయే యీశ్వరాజ్ఞ యని పరస్పరస్థితిలో నుపచరింపఁబడుచున్నది. ఈశ్వరుఁడు సర్వనియామకుఁడు కదా!

ఇట్లాపరమేశ్వరునిచే నియమింపఁబడి ప్రకృతి సర్వస్థూలసూక్ష్మప్రపంచమును నిర్మించును. పూర్వకల్పమునందు నేయేది యెట్లెట్లుండెనో అట్లట్లే నిర్మించును. ప్రపంచ మనాది యని సవిమర్శముగ వివరించి యున్నాము కదా. ఇదియే సృష్టి. దీనికిఁ గారణము పూర్వకల్పాంతమున పరిపాకదశను నుపక్రమించి ఫలోన్ముఖములు కాకుండు నట్టి జీవకర్మలే. జీవులు సంసారబద్ధులై బహువిధకర్మల నాచరింపుచు ననేకజన్మముల యందు కాలానుసారముగ వానిఫలముల ననుభవించుచు నున్నారు. ప్రతికర్మకును ఫలము లిచ్చుసామర్థ్యము గలుగునప్పటికి కొంతకాలము పట్టుచుండును. ఏలయనిన:— (కర్మలు శుభరూపము లైనట్టి కాని యశుభరూపము లైనట్టి కాని సంకల్పముల మనసునందు నెలకొల్పును. శుభకర్మల (ధర్మముల) నాచరించువానికి శుభసంకల్పములును అశుభకర్మల (అధర్మముల) నాచరించువానికి నశుభసంకల్పములును కలుగు ననుట సర్వప్రత్యక్షసిద్ధ మగువిషయమే. ఈసంకల్పములు మనసున నాటియుండుటచే నాతఁడు రెండవజన్మమునందు వీని కనుగుణముగనే కర్మాచరణము గావించును. ఈజన్మమున పుణ్యకర్మలఁ జేసి పుణ్యసంకల్పములు దృఢములయ్యెనేని రెండవజన్మమునందును ఆసంకల్పముల నాశ్రయించి పుణ్యకర్మములనే యాచరించును. అప్పుడు స్థిరపడినసంకల్పముల నాశ్రయించి యెవ్వరిజన్మమునందును అప్పటిసంకల్పముల నాశ్రయించి తర్వాతిజన్మములందును ఇట్లు పరంపరగా పుణ్యకర్మములనే యాచరించుచుండును. పాపకర్మములగతి కూడ నిట్టిదియే. మఱియు సంకల్పములు దృఢము లగు కొలఁది తద్విషయమునఁ బురుషప్రయత్నము కూడ నధికమైనచో మఱింత యభివృద్ధికిఁ గారణ మగును. శాస్త్రాభ్యాసనియమము లిందుకొఱకే యేర్పడినవి. శాస్త్రాదులఁ బఠించి కార్యాకార్యముల నెఱిఁగి బలవంతముగనైన నకార్యములఁ బరిత్యజించెనేని మిగుల నభివృద్ధి దొఱకును. పరంపరగ వచ్చుచున్న పుణ్యసంకల్పములకు నీ పురుషప్రయత్నము తోడుపడునుగదా. ఇట్లే శ్రద్ధారహితులై పాపకర్మ